సాహితి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

30-10-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 268 పేజీలు: 12 వెల: 6.50

ఓట్ల కోసం డాన్స్‌కైనా మోడీ రెడీ: రాహుల్

ట్రంప్‌కు దక్షిణ కొరియా అత్యున్నత పురస్కారం


బుధవారం తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను ఏరియల్ సర్వే చేస్తున్న సిఎం చంద్రబాబు

విద్యుత్ సరఫరా యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ 3లో

# ముంచేసిన మొంథా


భారీవర్షాలకు నీట మునిగిన ఒంగోలు పట్టణం

## నరసాపురం వద్ద తీరందాటిన తుఫాన్

పెనుముప్పు నుంచి బయటపడిన కోనసీమ

ధ్వంసమైన ఉప్పాడ బీచ్‌రోడ్డు

# ఇది పెను విపత్తు

● ముందస్తు చర్యలతో వేలకోట్ల నష్టాన్ని నివారించగలిగాం ● ముంపు ప్రాంతాలను ఏరియల్ సర్వేద్వారా పరిశీలించిన సిఎం చంద్రబాబు ● నష్టం అంచనాలు త్వరగా సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం ● బాధితులకు తక్షణ సాయం అందించాలని సూచన ● మొత్తం 249 మండలాలు, 1434 గ్రామాలు, 48 మునిసిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాన్ ప్రభావం


భారీ వర్షాలకు నెల్లూరులో ఇంటిపై కూలిన చెట్టు

**విజయవాడ,అక్టోబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** మొంథా తుపాను పెనువిపత్తు అని, రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గతంలో తుఫాన్‌ల సమయంలో పనిచేసిన అనుభవం నాకుందని తెలిపారు. ఈ మొంథా తుపానుపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని అందువల్ల ముందు జాగ్రత్తలు తీసుకుని ఎటువంటి ప్రాణనష్టం లేకుండా చూశామని అన్నారు. ఆస్తి నష్టం కూడా చాలావరకు తగ్గేలా చర్యలు తీసుకున్నామన్నారు. పలుజిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీవర్షం నమోదైందని అన్నారు. ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామని అలానే కౌలురైతులకు పరిహారం అందిస్తామని వెల్లడించారు. తుపాను సమయంలో అధికారులు బాగా పనిచేశారని సిఎం చంద్రబాబు కొనియాడారు. జిల్లా కలెక్టర్లు,అధికారులు,మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశంలో మాట్లాడుతూ ముందస్తు చర్యలతో తుఫాను ప్రభావం నుంచి రూ.వేల కోట్ల నష్టాన్ని నివారించగలిగామని తెలిపారు. గత నాలుగైదు రోజుల నుంచి >>2

## భారీగా పంటనష్టం

కోనసీమలో నేలకొరిగిన వరి, అరటి పంటలు

పలు గ్రామాల్లో తెగిన రోడ్లు, కూలిన వంతెనలు, పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు

**విజయవాడ, అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని వణికించిన మొంథా తీవ్ర తుపాను ఎట్టకేలకు తీరం దాటింది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత నరసాపురం వద్ద తీరం దాటినట్లు భారత వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ మధ్యాహ్నానికి ఇది భూభాగంపైనే బలహీనపడనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో బుధవారం కూడా కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని గంటకు వంద కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులుహెచ్చరించారు. ఇది ఉత్తర వాయ >>2


నీటమునిగిన వరిచేలు

## క్షేత్ర స్థాయి పరిశీలన జరిపిన సిఎం చంద్రబాబు


బుధవారం కోనసీమలో పంట నష్టాన్ని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 29 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొంథా తుపాన్ గత మూడు రోజులు నుండి గడగడలాడించింది. ఎట్టకేలకు మంగళవారం రాత్రి కోనసీమ జిల్లాలోని అంతర్వేదిపాలెం వద్ద తీరాన్ని తాకి, నర్సాపురం వద్ద తీరాన్ని దాటింది. ఈ సమయంలో గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదిలి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య నరసాపురం సమీపంలో తీవ్ర తుపాన్‌గా కొనసాగుతుంది. తుపాన్ కారణంగా కాకినాడ, కోనసీమ జిల్లాలో రికార్డుస్థాయిలో వర్షపాతం నమోదయింది. గాలులతీవ్రత ఇంకాకొనసాగుతుంది. గంటకు 85 నుంచి 95 కిలోమీటర్ల >>2

# రహదార్లకు తీరని నష్టం


బుధవారం తుఫాను ప్రాంతాలను పరిశీలిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నాం

నేటినుంచి మళ్లీ 100% ఆర్టీసి సర్వీసులు

బియ్యం, నిత్యావసరాలకు ఎలాంటి లోటు లేదు: మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి. అక్టోబరు 29. ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుఫాన్ ముందుగా ఊహించినంత తీవ్రత కనబరచకపోయినా, విద్యుత్ సరఫరా మరియు రహదారి రవాణా వ్యవస్థలకు ఇబ్బందులు కలిగించిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఉద్యాన, మార్కెటింగ్, డైరి, రీడెవలప్‌మెంట్ మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆ మేరకు ఆయన కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.తుఫాన్ ఈదురుగాలుల ప్రభావంతో జిల్లావ్యాప్తంగాసుమారు 300 విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని, వాటి పునరుద్ధరణ పనుల్లో 80 శాతం పూర్తి అయ్యిందని, మిగిలిన 20 శాతం పనులు రాబోయే రెండు గంటల్లో పూర్తి చేసి ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. ఎంఆడి పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు రేయింబవళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 54 సబ్‌స్టేషన్లు తుఫాన్ ప్రభావానికి లోనయ్యాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి ప్రాధాన్యతగా ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేయాలి అని సూచించారని, ఆ దిశగా వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

రామచంద్రపురం, రాజమహేంద్రవరం, ముమ్మిడివరం వంటి ప్రాంతాల నుండి మానవ వనరులను తరలించి విద్యుత్‌పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్లమేర రహదారులపై కూలిన వృక్షాలను తొలగించి రాకపోకలను పూర్తిగా పునరుద్ధరించామని, నేటి నుండి ఆర్టీసీ బస్సులు నూటికి నూరు శాతం రాకపోకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం పునరావాస కేంద్రాలలో భోజన వసతి పొందిన వారందరికీ బుధవారం సాయంత్రం వరకు ఆశ్రయం కల్పించి, రాత్రి భోజనం అనంతరం స్వగృహాలకు పంపించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.3,000 ఆర్థిక సహాయాన్ని వెంటనే అందజేయాలని అధికారులు ఆదేశించారని వెల్లడిం >>2




## యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

-డి.సిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుఫాను ప్రభావంతో విరిగిపడిన చెట్లు, విద్యుత్ స్థంభాలను వెంటనే తొలగించాలని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్‌లతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. మొంథా ప్రభావంపై క్షేత్రస్థాయి నుంచిసమాచారం తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన పునరుద్దరణ చర్యలు చేపట్టాలన్నారు. తుఫాను బలహీనపడినా భారీ వర్షాలు ఉన్నందున ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టాక పారిశుద్ధ కార్యక్రమాలపై దృష్టిపెట్టాలని ఆదేశించారు. ఈదురు గాలులు,భారీ వర్షాల మూలంగా కలిగిన నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, నెల్లూరు జిల్లాలో పెన్నానది, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని, ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.పునారావాస కేంద్రాల్లో ఉన్న ఆశ్రితులందరికి సహాయక చర్యలు అందాలన్నారు. పరిస్థితులు చక్కబడిన తరువాతనే వారిని ఇంటికి పంపించాలన్నారు.తుఫాన్ ప్రభావంతో నెలకొరిగిన చెట్లు తొలిగించాలన్నారు. నేలకు ఒరిగిన విద్యుత్తు స్తంభాలను,తెగిన తీగలను సరిదిద్దాలన్నారు. ఈ కారణాలతో ఆగిన విద్యుత్తు సరఫరాను పునరుద్దరించాలన్నారు. గ్రామాల్లో వరద నీటిని తొలిగించి,దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రతిపదికన మరమ్మత్తులు చేయాలన్నారు. గ్రామాల్లో తుఫాన్ బాధితులకు నిత్యావసర వస్తువులు,ఇతర సహాయక చర్యలు అందించాలన్నారు.

# విహెచ్‌ఎల అర్హత ప్రక్రియ మార్చడం సబబు కాదు..



స్పష్టం చేసిన హైకోర్టు

**విజయవాడ.అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ఉద్యాన సహాయకుల (విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్) నియామక ప్రక్రియ ప్రారంభమైన తర్వాత అర్హతలను మార్చడం సరికాదని హైకోర్టు స్పష్టం చేసింది. ఆట మొదలయ్యాక క్రీడా నిబంధనలను మార్చేందుకు వీల్లేదని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని గుర్తు చేసింది. గ్రామ సచివాలయాల పరిధిలో వీహెచ్‌ఎ ఉద్యోగాల 'అర్హత' విషయంలో కొత్త నిబంధనలను తీసుకువచ్చింది. దీన్ని పూర్వ తేదీ నుంచి (రెట్రాస్పెక్టివ్) అమలు చేసేందుకు చట్ట విరుద్ధమంది. రాత పరీక్షలో అర్హత సాధించిన పిటిషనర్లను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే, తాజా మెరిట్ లిస్ట్ ప్రచురించి, ఫలితాల ప్రకటనకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.ప్పటికే ఎంపికైన వారి కంటే కోర్టును ఆశ్రయించిన పిటిషనర్లు ఎక్కువ మెరిట్ సాధించి ఉంటే గనక భవిష్యత్తు పదోన్నతుల్లో వారికి ఎటువంటి నష్టం జరగకుండా నోషనల్ సీనియారిటీ కల్పించాలి. ఈ ప్రక్రియను 3 నెలల్లో పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ఈ మేరకు కీలక తీర్పును వెలువరించారు.

**పోస్టుల నియామకానికి ప్రకటన జారీ:** 2019లో గ్రామ సచివాలయాల వ్యవస్థను ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఆ సంవత్సరం జులైలో కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా 4 వేల వీహెచ్‌ఎ పోస్టుల నియామకానికి ప్రకటన జారీ చేసింది. బీఎస్సీ (హార్టికల్చర్)/(హానర్స్), హార్టికల్చర్/బీటెక్, హార్టికల్చర్ డిప్లొమా చేసిన వారు, తదితర అభ్యర్థులు అర్హులుగా పేర్కొంది. 4,000 పోస్టుల్లో 2,217మాత్రమే భర్తీఅయ్యాయి. హార్టికల్చర్‌శాఖలో పని చేస్తున్న మల్టీపర్పస్ ఎక్స్‌టెన్షన్ అధికారి (ఎంపిఇఒ), మైక్రో ఇరిగేషన్ >>2


బుధవారం నియోజకవర్గాల పునర్విభజనపై మంత్రి మండలి ఉప సంఘం సమావేశ దృశ్యం

## జిల్లాల పునర్విభజనపై వారంలో మళ్లీ చర్చలు

ప్రజా అభ్యంతరాలకు అనుగుణంగానే నిర్ణయం: మంత్రులు

**విజయవాడ,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లాల పునర్విభజనపై రెండోరోజు సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం వారం రోజుల్లో మరోసారి చర్చించి సిఎం చేసిన ప్రతిపాదనలపై తుది నిర్ణయానికి రావాలని నిర్ణయించారు. మంత్రివర్గ ఉపసంఘ సభ్యులు అనగాని సత్యప్రసాదు, పి.నారాయణ, ఎన్.మనోహర్, సత్యకుమార్‌యాదవ్, నిమ్మల రామానాయుడు బుధవారం సమావేశమయ్యారు. మంగళవారం నాటి సమావేశంలో సిఎం చేసిన పలు సూచనలపై సుదీర్ఘంగా చర్చించారు. చింతూరు, రంపచోడవరం డివిజన్లలను తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని, ప్రస్తుతం పోలవరం నియోజకవర్గం పరిధిలోకి వెళ్లిన పునరావాసులతోపాటు ప్రజల నుండి అభిప్రాయ సేకరణ అనంతరం వారిని ఏ జిల్లాలో ఉంచాలనే అంశంపై తుది నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. జిల్లాల పునర్విభజనపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం నివేదికను మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సమర్పించింది, వాటిల్లో మార్కాపురం, మదనపల్లె కొత్త నియోజకవర్గాలతోపాటు పలు డివిజన్లకు సంబంధించి వారి భౌగోళిక స్వరూపం నేపథ్యంలో కొన్నిటిని జిల్లాలు మార్చాలని ప్రతిపాదించారు. అయితే అల్లూరి సీతారామరాజు గిరిజన జిల్లాలో రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లను తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని నిర్ణయించారు. దీనిపై సిఎం పలు సూచనలు చేశారు. ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలకు పోలవరం నియోజకవర్గం పరిధిలో పునరావాసం కల్పించామని, వారి అభిప్రాయం తీసుకుని అవసరమైతే వారిని కూడా తూర్పుగోదావరిలో కలిపే అంశాన్ని పరిశీలించాలని నిర్ణయించారు. పోలవరం ప్రాజెక్టు రెండు జిల్లాల పరిధిలో ఉన్న నేపథ్యంలో ఈ >>2

పిపిపి విధానంపై ఉత్తర్వులు ఇవ్వలేం: హైకోర్టు 2లో


బుధవారం అమరావతిలో జస్టిస్ సుభేందు చేత ప్రమాణం చేయిస్తున్న సిజె ధీరజ్‌సింగ్ ఠాకూర్

## హైకోర్టు జడ్జిగా జస్టిస్ సుభేందు ప్రమాణం

**విజయవాడ,అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు సామంత బాధ్యతలు స్వీకరించారు. ఆ మేరకు బుధవారం నేలపాడులోని రాష్ట్ర హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ సుభేందుతో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయించారు. కలకత్తా హైకోర్టు నుండి జస్టిస్ సుభేందు ఎపి హైకోర్టుకు న్యాయమూర్తిగా బదిలీపై వచ్చారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వకేట్‌జనరల్ దమ్మాలపాటి >>2

30-10pg2exHMNWJQE 2_30-10pg2exHMNWJQE.qxd 30/Oct/25 12:47 AM Page 1





భారీ వర్షాలకు ఒంగోలులో నీట మునిగిన కార్లు


బుధవారం రోడ్లపై పడిన చెట్లను తొలగిస్తున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు


భారీ వర్షాలకు దెబ్బతిన్న ఉప్పాడ రోడ్డు

# ఇది పెను విపత్తు

>> మొంథా తుఫాన్ విషయంలో సమర్థవంతంగా వ్యవహరించి నష్టనివారణ చర్యలు చేపట్టామన్నారు.సిఎం నుంచి సచివాలయ సిబ్బంది వరకు జిల్లా అడ్మినిస్ట్రేషన్‌తో సహా అంతా కలిసి టీంగా పనిచేశామన్నారు.కష్టకాలంలో భాధితుల కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు.మరో రెండు రోజులు ఇదే విధంగా పనిచేస్తే...బాధిత ప్రజలకు మరింత ఊరట ఇవ్వగలం.తుఫాను వెలిసింది.కాబట్టి వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొల్పేలా అధికారులు పని చేయాలి. మంత్రులు,అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలి. ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలి. వారికేమైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలి. మొంథా తుఫాను వల్ల వివిధ విభాగాల్లో కలిగిన నష్టాన్ని అంచనా వేయాలి. కేంద్రానికి నివేదిక అందివ్వాలి. తుఫాన్ భాధితులకు నిత్యావసర సరుకులు వెంటనే అందించాలి. నిర్వాసితులను ఆదేకోవాలి అన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల నష్టాన్ని చాలా వరకు నివారించగలిగాం. సచివాలయాలపై మైక్ అనౌన్స్‌మెంట్ సిస్టంను ఏర్పాటు చేసి కింది స్థాయి వరకూ ప్రభుత్వం ఇచ్చే సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాం. ఇదొక నూతన విధానం తీసుకొచ్చాం. తుఫాన్‌ను ఎవరూ నివారించలేరు. కానీ ముందు జాగ్రత్తలతో నష్టాలను నివారించగలుగుతాం. కలెక్టర్లు, అధికారులు కంట్రోల్ రూంలో కూర్చుని రియల్ టైం సమాచారం తెప్పించుకుని జాగ్రత్తలు తీసుకున్నారు. ఎన్డీఆర్ఎఫ్, పోలీస్, ఫైర్ సిబ్బంది బాగా పనిచేశారు. చెట్లు కూలినా, విద్యుత్ వైర్లు తెగిపడినా యుద్ధప్రాతిపదికన తొలగించారు. అన్ని మున్సిపాలిటీలో డ్రెయిన్లు క్లీన్ చేయడం వల్ల కాలనీలను ముంపు బారిన పడకుండా చేశామన్నారు. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను కూడా పునరుద్ధరించేందుకు 10 వేల మందిని అందుబాటులో పెట్టుకున్నామన్నారు. నేడు మధ్యాహ్నానికి సాధారణ పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తుఫాన్ కారణంగా ఇద్దరు చనిపోయారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అందుబాటులో ఉంటే ప్రభుత్వంపై నమ్మకం కల్గుతుంది. మన చర్యలతో ప్రభుత్వంపై భరోసా పెరుగుతుందన్నారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు నిత్యావసర సరుకులు అందించాలని చంద్రబాబు ఆదేశించారు. కలెక్టర్లు,అధికారులు,మంత్రులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. తుఫాను నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సినచర్యలపై అధికారులు, మంత్రులకు సూచనలు చేశారు. ఎన్డీఆర్ఎఫ్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది బాగా పనిచేశారు. చెట్లు కూలినా,విద్యుత్ తీగలు తెగి పడినా యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. మున్సిపాలిటీల్లో డ్రెయిన్‌ల శుభ్రం వల్ల ముంపుబారిన పడకుండా చేశాం. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు 10 వేల మందిని అందుబాటులో ఉంచాం. ఇవాళ మధ్యాహ్నానికి సాధారణ స్థితి ఏర్పడుతుంది. తుఫాను కారణంగా ఇద్దరు చనిపోయారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అందుబాటులో ఉంటే ప్రభుత్వంపై నమ్మకం కల్గుతుంది. మన చర్యలతో ప్రభుత్వంపై ప్రజలకు భరోసా పెరిగింది'అని చంద్రబాబు తెలిపారు.ఈ నేపథ్యంలో మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన ముగించుకుని రాష్ట్ర సచివాలయానికి సిఎం చంద్రబాబు నాయుడు చేరుకున్నారు. తిరిగి తుఫాన్ వల్ల వచ్చిన నష్టంపైనా, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపైనా ఆర్టీజీఎస్ నుంచి అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షనిర్వహించారు. విద్యుత్ సరఫరా, రహదారుల పునరుద్ధరణ తక్షణం జరగాలని స్పష్టం చేసారు.ఎక్కడా వర్షం నీరు నిలిచిపోకుండా డ్రైనేజీలను పటిష్ట పరచాలని, పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలని సిఎం ఆదేశించారు.

తుఫాన్ తీరం దాటడంతో రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో 1,209 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి.1.16 లక్షల మందికి ఆశ్రయం కల్పించామన్నారు.రాష్ట్రంలో మొత్తం 249మండలాలు, 1,434 గ్రామాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాన్ ప్రభావం ఉన్నట్లు గుర్తించారు. తుఫాన్ నష్టంపై తాజా వివరాలను సీఎంకు అధికారులు వివరించారు.రాష్ట్రంలోని 304 మండలాల్లోని 1,825 గ్రామాల్లో 87 వేలహెక్టార్లలో పంటకు నష్టం జరిగిందన్నారు. 59 వేలకుపైగా హెక్టార్లలో నీటమునిగిన వరిపంట, పత్తి, మొక్కజొన్న, మినుము పంటలకు నష్టం కలిగిందన్నారు. భారీవర్షాలతో నష్టపోయిన 78,796 మంది రైతులు.రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన 42 పశువులు...రాష్ట్రంలో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లు, 14 బ్రిడ్జిలు, కల్వర్టులుదెబ్బతిన్న 2,294 కి.మీ. పొడవున ఆర్ అండ్ బీ రహదారులు.. రూ.1,424 కోట్ల నష్టం రూరల్ వాటర్ సప్లయ్‌కు సంబంధించి రూ.36 కోట్లు వరకు, ఇరిగేషన్ పనుల్లో రూ.16.45 కోట్ల మేర నష్టం కలిగిందన్నారు. సురక్షిత ప్రాంతాలకు 3,175 మంది గర్భిణీల తరలింపు.. 2,130 మెడికల్ క్యాంపుల నిర్వహణ297 రహదారులపై వరద నీరు పొంగి ప్రవహిస్తుండగా, వాటిని దారి మళ్లించేలా చర్యలురాష్ట్రంలో మొత్తం 380 చెట్లు రహదారులపై విరిగిపడగా, అన్నింటినీ తొలిగించామని ప్రభుత్వ యంత్రాంగం వివరించింది.

# నరసాపురం వద్ద తీరందాటిన తుఫాన్

>> వేగంతో గాలులు వీసాయి. వాతావరణ శాఖ అధికారులు ముందుగా ప్రకటించిన విధంగా అందరూ భావించినట్లు కాకినాడ- మచిలీపట్నం మధ్య తీరం దాటింది. తీరాన్ని తాకిన సమయంలో పెద్ద ఎత్తున ఈదురు గాలులు వీసాయి. అల్లకల్లోలంగా మారిన సముద్రం నుండి పెద్ద ఎత్తున అలలు ఎగసిపడ్డాయి. అంతర్వేది వద్ద సముద్రం ముందుకు రావడంతో ప్రజలు ఆందోళనలో ఉన్నారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకూలడంతో మంగళవారం ఉదయం నుండి బుధవారం వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అనేక ప్రాంతాలు అంధకారమయంగా మారాయి.మొంథా తుపాన్ కారణంగా నష్ట వాటిల్లినప్పటికీ కోనసీమ ప్రాంతం పెను ముప్పు నుండి బయటపడింది. అందరూ కోనసీమ వద్ద తుఫాను తీరం దాటుతోందని, హెచ్చరికల నేపథ్యంలో 1996 నవంబర్ 6న హరికేన్ సృష్టించిన నష్టాన్ని జ్ఞాపకం చేసుకుంటూ కోనసీమ వాసులు వణికిపోయారు. అయితే తీరాన్ని తాకే సమయానికి సైక్లోన్ విచ్చిన్నమై క్రమేపీ బలహీనపడుతూ అంతర్వేదిపాలెం వద్ద తీరాన్ని తాకడంతో భారీ నష్టం తప్పింది. మొంథా తుపాను కోనసీమ వద్ద తీరాన్ని తాకినప్పటికీ చిన్నపాటి నష్టంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. తుపాను ప్రభావంతో సముద్రంలో అలలు ఎగసిపడుతున్నాయి. భారీ వర్షాలు కారణంగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉప్పాడ బీచ్ రోడ్ తుపాన్ తాకిడికి ధ్వంసం అయింది. సముద్రం నుండి రాకాసి అలలు ఎగసిపడుతూ బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి.

**ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తత**

మొంథా తుపాన్ పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. తుపాన్ ప్రభావం ఉండే ప్రాంతాల నుండి జనాలను పునరావాస కేంద్రాలకు తరలించి ప్రాణ నష్టాన్ని నివారించడంలో అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేసింది. ఎప్పటికప్పుడు సిఎం సమీక్షలు చేసి అవసరమైన ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఎక్కడ ప్రాణ నష్టం జరక్కుండా అధికారులు జాగ్రత్త వహించారు.

**క్షేత్రస్థాయి పరిశీలన చేసిన సిఎం చంద్రబాబు నాయుడు**

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓడలరేవుకు హెలికాప్టర్‌లో వచ్చారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. కౌలు రైతులను ఆదుకుంటామన్నారు. నష్ట పరిహారాన్ని త్వరలో అందజేస్తామన్నారు. ప్రతి రైతుకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఓడలరేవు హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎంపి హరీష్ మాథూర్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మెట్ల రమణబాబు, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు.

# భారీగా పంటనష్టం

>> వ్యంగా తెలంగాణ మీదుగా ప్రయాణించి ఈ మధ్యాహ్నానికి చత్తీస్‌గఢ్ వద్ద మరింత బలహీన పడుతుందని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాతీరాల్లో సముద్రఅలలు 3మీటర్ల ఎత్తుకుపైగా ఎగసిపడే ప్రమాదముందని మత్స్యకారులు గురువారం వరకు వేటకు వెళ్లొద్దని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం సూచించింది. ఈ మధ్యాహ్నాం వరకు తీరం వెంబడి గరిష్ఠంగా గంటకు 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, మధ్యాహ్నానికి 80 కిలోమీటర్లకు, సాయంత్రానికి 65 కిలోమీటర్లకు తగ్గుతాయని అంచనా వేస్తోంది. మొంథా తీరం దాటినప్పటికీ గాలుల ప్రభావం కొనసాగుతోంది. గంటకు 85నుంచి 95, గరిష్టంగా 105 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. విశాఖ, మచిలీపట్నంలోని డాప్లర్ వెదర్ రాడార్లు, ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ల ద్వారా అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

మొంథా ప్రభావంతో ఎపిలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తుఫాన్ ధాటికి ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలు అల్లకల్లోలంగా మారాయి. భారీ వర్షాలు కురవటంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. భారీ ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో అనేక చోట్ల అంధకారం నెలకొంది.

తుఫాన్‌ప్రభావంతో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. నదులు, చెరువులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో అడవిరావులపాడు, తోటరావుల పాడు, చందాపురం వద్ద నల్లవాగు క్యాజ్‌వేలపై పొంగి ప్రవహించాయి. భీమవారిపాలెం, సూర్యలంక రోడ్, మూలపాలెం, కర్లపాలెం, పార్లీ, పిట్లవాని పాలెం, కొండబోట్లవారిపాలెంలో అనేకచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. చెట్లు కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో బాపట్ల అంతా అంధకారమైంది.

బాపట్ల జిల్లా యద్దనపూడిదేగరమూడి వద్ద పర్చూరు వాగు వంతెనపై నీటి ప్రవాహం పొంగిపొర్లుతుంది.చీరాల, వేటపాలెం, చినగంజాం, పర్చూరు, కారంచేడు మండలాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పర్చూరు మండలం ఉప్పుటూరు, వేటపాలెం మండలం కొత్తపేటలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కృష్ణా జిల్లాలో తుపాను తీవ్ర ప్రభావం చూపుతోంది. గుడివాడలోని ప్రధాన మార్గాల్లో చెట్లు పడిపోయాయి. నాగాయలంక, కోడూరు, మచిలీపట్నం, కృత్తివెన్ను, గన్నవరం తదితర మండలాల్లో చెట్లు నేల కూలాయి. విద్యుత్తు తీగలు తెగిపడటంతో సరఫరా నిలిచింది. మచిలీపట్నంలోని మంగినపూడి తీరంలో సముద్రం ముందుకు చొచ్చుకొచ్చింది. నిజాంపట్నం నుంచి రేపల్లె మార్గంలో పడిన చెట్లను బృందాలు తొలగించాయి. మచిలీపట్నం మంగినపూడి రహదారిపై పడిన వృక్షాన్ని సిబ్బంది తొలగించారు. అనకాపల్లి, మచిలీపట్నంలో పడిన చెట్లను సహాయ బృందాలు తొలగించారు. నాగాయలంక, హంసలదీవి, చినగొల్లపాలెం, పెదపట్నం తదితర తీర గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ముంపు, తీర గ్రామాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు.

మొంథా ప్రభావంతో నేడు భారీనుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ఇవాళ శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ప్రకాశం, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో భారీ వర్షాలు కురవవచ్చని మిగిలిన ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 35వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు అంచనా వేశారు. కోనసీమలో వరి, అరటి పంటల రైతులకు భారీగా పంటనష్టంవాటిల్లింది. రాజోలు, పి.గన్నవరం, రావులపాలెం, చాకలిపాలెం, కనకాయలంక గ్రాయమాల్లో ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. విజయనగరం జిల్లా జామి మండలంలో పంట చేతికి వచ్చే సమయంలో వరిపంట నేలకొరగడంతో తీవ్రంగా నష్టపోయామని రైతన్నలు వాపోతున్నారు. ప్రకాశం జిల్లాలో వేరుశనగ, పొగాకు, మిర్చి పంటలు సైతం దెబ్బతిన్నాయి. సముద్ర తీర ప్రాంతాల్లో విస్తృత పర్యటించారు.

## జస్టిస్ సుభేందు ప్రమాణం

>> శ్రీనివాస్,అడిషనల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ,హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం, ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్. ద్వారకానాథ్‌రెడ్డి, అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివప్రతాప్,డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పొన్నారావు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీ నారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారథి,పలువురు ఇతర రిజిస్ట్రార్లు, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,హైకోర్టు ఉద్యోగులు, ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఎపి జ్యుడీషియల్ అకాడమీ ప్రతినిథులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

30-10-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
అష్టమి ఉ.10.03
శ్రవణ సా.6.28
వర్జ్యం : రా.10.31-12.05
దు.ఉ.9.56-10.42, 2) మ.2.34-3.20
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో పలుకూడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృషభం:** చేపట్టిన కార్యక్రమాలలో స్వల్ప ఆటంకాలు కలిగినా ఎట్టకేలకు పూర్తి చేస్తారు.

**మిథునం:**పొదుపు పథకాలు అవలంభిస్తారు. ఓర్పు, నేర్పు, నైపుణ్యం అవసరమవుతాయి.

**కర్కాటకం :** మీ తొందరపాటుతనం వల్ల కాంట్రాక్టులు చేజారిపోయే పరిస్థితి ఏర్పడుతుంది.

**సింహం:**ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి.

**కన్య :** దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**తుల :**బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

**వృశ్చికం:** దైవ సంబంధ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** ఒకానొక బాధ్యతను పూర్తి చేసి బరువు దించుకుంటారు.

**మకరం:** అప్పు చేయడం, అప్పు ఇవ్వడం రెండు చేయకండి. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కుంభం:**కార్యాలయంలో పనిభారం పెరిగినప్పటికి సమర్థతతో నిర్వహిస్తారు.

**మీనం :** ఆర్థికంగా లాభ పడకపోయినా మీ శ్రమను అధికారులు గుర్తిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రహదార్లకు తీరని నష్టం

>> చారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 10,150 మందికి ఆశ్రయం కల్పించామని, వీరిలో ప్రతి కుటుంబానికి రూ.3,000 చొప్పున, ఒంటరి వ్యక్తులకు రూ.1,000 చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. మత్స్యకారులు, చేనేత కార్మికులు తుఫాన్ ప్రభావంతో ఐదు రోజులుగా ఉపాధి కోల్పోయినందున వారికి 50 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. బియ్యం పంపిణీని రేషన్ డీలర్ల ద్వారా నేటి నుండే ప్రారంభించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి నిశాంతిని ఆదేశించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల వరి పంట తుఫాన్ ప్రభావంతో నష్టపోయిందని, అలాగే ఉద్యాన పంటలైన అరటి తదితర పంటలు కూడా నష్టానికి గురైనట్లు తెలిపారు. ఈ నష్టాలను అంచనా వేసేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. పంటల నష్టాలను తగ్గించేందుకు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల సహకారంతో చర్యలు తీసుకుంటామని, ఆర్థిక సహాయం పారదర్శకంగా అందజేయాలని సూచించారు. బియ్యం, ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసుకోవాలని ఆదేశించారు.

మొంథా తుఫాను తీవ్ర వాయుగుండంగా బలహీనపడింది. ఆంధ్రా, తెలంగాణ, చత్తీస్‌గఢ్ భూభాగంపై ఇది కొనసాగుతోంది. దీని ప్రభావంతో తీరం వెంట 55 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. 'మొంథా' క్రమంగా బలహీనపడుతోందని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ మేరకు ఆసంస్థ ఎండి ప్రఖర్‌జైన్ ఓ ప్రకటన విడుదలచేశారు. తుఫాను ప్రభావంతో నేడు ఎపిలో విస్తారంగా వర్షాలుకురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం,పార్వతీపురం మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, ఏలూరు, కృష్ణా,ఎన్టీఆర్,గుంటూరు,బాపట్ల,పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే వీలుంది. కాకినాడ,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ,తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు,నంద్యాల,అనంతపురం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది' అని అధికారులు తెలిపారు. కోస్తాంధ్రలో ఈదురుగాలులు వీస్తాయని...ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.


అల్లూరి జిల్లా బొర్రా-చిమిడిపల్లి రైల్వేస్టేషన్ మధ్య ట్రాక్‌పై పడిన బండరాళ్లు


తుఫాన్ ధాటికి లంబసింగి ఘాట్‌రోడ్‌లో విరిగిపడిన చెట్టు


భారీ వర్షాలకు నెల్లూరు జిల్లా సోమశిల రామాలయంలో విరిగిపడిన ధ్వజస్తంభం

# వెలుగొండ సొరంగంలో చేరిన వరద నీరు

### ప్రాజెక్టు రెండో సొరంగంలో చిక్కుకుపోయిన 200 మంది కార్మికులు

### కార్మికులను సురక్షితంగా కొల్లం వాగు వద్దకు తరలింపు

### అందరూ క్షేమంగా ఉన్నారని తెలిపిన అధికారులు

**పెద్దదోర్నాల, అక్టోబరు 29, ప్రభాతవార్త:** వెలిగొండ ప్రాజెక్టు సొరంగంలో పెను ప్రమాదం తప్పింది. మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలతో నిర్మాణంలో ఉన్న రెండో సొరంగంలోకి అకస్మాత్తుగా వరద నీరు చేరడంతో అక్కడ పని చేస్తున్న 200 మంది కార్మికులు లోపల చిక్కుకుపోయారు. నీటి ప్రవాహం వేగంగా పెరగడంతో వెంటనే సమాచారం అందుకున్న అధికారులు రక్షణ చర్యలు చేపట్టి సురక్షితంగా వెలుపలకి తీసుకొచ్చారు. ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం కొత్తూరు సమీపంలో వెలుగొండ ప్రాజెక్టు రెండో సొరంగంలో లైనింగ్ పనులు జరుగుతున్నాయి. బుధవారం కార్మికులు పనిలో నిమగ్నమై ఉండగా ఒక్క సారిగా సొరంగంలోకి భారీగా వరద నీరు చేరింది. దీంతో లోపల ఉన్న 200 మంది కార్మోకులు బయటకు వచ్చే మార్గం లేక సొరంగంలో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ప్రాజెక్టు అధికారులు తక్షణమే సహాయక చర్యలు చేపట్టారు. సొరంగం లోపల ఉన్న వారిని గట్టిగా ధైర్యపరుస్తూ నియంత్రిత మార్గంద్వారా సొరంగంలో చిక్కుకున్న కార్మికులందరిని కృష్ణానది సమీపంలోని కొల్లంవాగువద్దకు సురక్షితంగాచేర్చారు.వారంతా క్షేమంగా ఉన్నారని, వెలిగొండ ప్రాజెక్టు ఇఇ కృష్ణారెడ్డి తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా వారిని కట్టుదిట్టంగా అక్కడ నుండి ప్రత్యేక బోట్ల ద్వారా శ్రీశైలానికి తరలించారు.

# అర్హత ప్రక్రియ మార్చడం సబబు కాదు..

>> అసిస్టెంట్ అధికారి (ఎంఐఏవో) అభ్యర్థన మేరకు అర్హతలో సవరణలు తీసుకు వచ్చింది. బీఎస్సీ (బీజెడ్‌సీ) లేదా బీఎస్సీ, ఎంఎస్సీలో హార్టికల్చర్‌ను ఒక సబ్జెక్ట్ చదివిన వారు, 10+2తో ఒక సంవత్సరం హార్టికల్చర్ డిప్లొమో, బీఎస్సీ (అగ్రి) చేసినవారు, తదితరులను రాత పరీక్షకు అనుమతించింది.2020 జూన్‌లో రాత పరీక్షకు 5 రోజుల ముందు ఏపీ హార్టికల్చర్ సబార్డినేట్ సర్వీసు నిబంధనలను ప్రభుత్వం సవరించింది. తద్వారా గతంలో ఇచ్చిన అర్హతల సడలింపును రద్దు చేశారు. దీని వల్ల ప్రభావితులైన అభ్యర్థులు హైకోర్టులో వ్యాజ్యాలు వేశారు. పిటిషనర్ల తరఫున న్యాయవాదులు జివి శివాజీ, వై. మల్లికార్జునరెడ్డి, ఆర్. హరీష్‌కుమార్ వాదించగా, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ తరఫున ప్రభుత్వ న్యాయవాది కల్యాణ్ చక్రవర్తి వాదనలు వినిపించారు. ఇరువైపు వాదనలూ విన్న న్యాయమూర్తి, చట్టపరమైన నిబంధనలు లేనప్పుడు ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వుల ద్వారా పోస్టుల భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టవచ్చని స్పష్టత నిచ్చారు. 'ప్రస్తుత వ్యాజ్యాల విషయంలో 2020 జనవరి 10న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. అర్హతల్లో సవరణ చేస్తూ 2020 జూన్‌లో తెచ్చిన నిబంధనలను అంతకు ముందు ఇచ్చిన నోటిఫికేషన్‌కు వర్తింపచేయడం సమంచితం కాదు' అని తీర్పులో పేర్కొన్నారు.

# వారంలో మళ్లీ చర్చలు

>> నిర్ణయం ద్వారా ఒక జిల్లాకు పరిమితం చేయాలనే ఆలోచన కూడా ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజల అభిప్రాయం తీసుకోవాలని సూచించారు. వీటిపై బుధవారం మరోసారి సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం ఇదే అంశంపై చర్చించింది. సిఎం చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని చింతూరు, రంపచోడవరం రెవెన్యూ డివిజన్లను తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనికోసం అభిప్రాయ సేకరణ తీసుకుని పూర్తి నివేదికను సమర్పించాలని అభిప్రాయపడింది. గుంటూరు జిల్లాలోని చుండూరను బాపట్లఓ విజయవాడలో కలిసిపోయిన గన్నవరం, పెనుమలూరు నియోజకవర్గాలను కృష్ణాజిల్లాలో కలపడంపట్ల ఈ సమావేశంలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి, అలాగే గిరిజన జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు వందల కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తోందని అభిప్రాయ పడ్డారు. అలాగే బాపట్ల జిల్లాలో ఉన్న అద్దంకి, నెల్లూరు జిల్లాలో ఉన్న కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపాలని మంత్రులు ప్రతిపాదించారు. బుధవారం సమావేశంలోనూ ఇదే అంశాన్ని పునరుద్ఘాటించారు. గూడూరు రెవెన్యూ డివిజన్‌ను నెల్లూరులో కలపాలని ప్రతిపాదించారు. గతంలో ఒక నియోజకవర్గంలోని మండలం పరిధిలో ఉన్న గ్రామం మరొక నియోజకవర్గంలోకి వెళ్లిందని, దీనివల్ల అభివృద్ధికి ఇబ్బందులు ఏర్పడ్డాయని భవిష్యత్‌లో అలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని నిర్ణయించినట్లు రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మంత్రివర్గ ఉపసంఘం అనంతరం బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన విభజన వల్ల తలెత్తిన ఇబ్బందులపై చర్చించి సరిదిద్దాలని నిర్ణయించామని తెలిపారు. విభజన హామీలకు అనుగుణంగా జిల్లాల పునర్విభజనపై మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదికపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారని, వాటిపై చర్చించామని తెలిపారు. వచ్చేవారంలో మరోసారి సమావేశం అయిన తరువాత పూర్తిగా నివేదిక ఇస్తామని మంత్రి తెలిపారు.

## పిపిపి విధానంపై ఉత్తర్వులు ఇవ్వలేం: హైకోర్టు

**విజయవాడ,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** పిపిపి విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మించాలనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని.. అది చట్టవిరుద్ధం అయితే తప్ప కోర్టులు జోక్యం చేసుకోలేవని హై కోర్టు స్పష్టం చేసింది. టెండర్ ప్రక్రియను అడ్డుకుంటూ ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు క్లారిటీ ఇచ్చింది. థర్డ్ పార్టీకి హక్కులు కల్పించకుండా అడ్డుకోవాలని పిటిషనర్ అభ్యర్థనను న్యాయస్థానం తిరస్కరించింది.కౌంటర్ దాఖలు చేసేందుకు ఏపీ ప్రభుత్వానికి మరికొంత సమయం ఇచ్చింది. హైకోర్టు. తదుపరి విచారణని నాలుగు వారాలకు న్యాయస్థానం వాయిదా వేసింది. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంచేస్తూ ఇచ్చిన జీవో నెంబర్ 590ని సవాల్ చేస్తూ తాడేపల్లికి చెందిన సామాజిక కార్యకర్త డాక్టర్ కొర్రా వసుంధర హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. హైకోర్టులో వేసిన పిల్‌పై ఇవాళ విచారణ జరిగింది. ఈ వ్యాజ్యంపై పిటిషన్ తరఫున హైకోర్టులో సీనియర్ న్యాయవాది శ్రీరాం, మరో న్యాయవాది అశోక్ రాం వాదనలు వినిపించారు. టెండర్లు ఖరారు చేయకుండా స్టే ఇవ్వాలని న్యాయవాదులు అభ్యర్థించారు. న్యాయవాదుల అభ్యర్థనని తిరస్కరించింది హైకోర్టు.

30-10Pg3exHMNWJQEKT 3 GO_30-10Pg3exHMNWJQEKT.qxd 30/Oct/25 12:16 AM Page 1



# అమరావతి రైతులకు ప్లాట్‌ల కేటాయింపు రిజిస్ట్రేషన్లపై అసత్య ప్రచారం చేస్తున్నారు

- తుదిదశకు చేరిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్ ల కేటాయింపు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ
- రాబోయే నాలుగు నెలల్లో ప్లాట్ ల కేటాయింపు మొత్తం పూర్తి చేస్తాం
- సచివాలయంలో మీడియాతో మంత్రి నారాయణ

**విజయవాడ,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని రైతులకు ప్లాట్ ల కేటాయింపు,రిజిస్ట్రేషన్ల పై కొంతమంది సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ అన్నారు.. .రైతులను ,ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ గందరగోళానికి గురిచేస్తున్నారని ఆరోపించారు...రాబోయే నాలుగు నెలల్లో రైతులకు కేటాయించాల్సిన ప్లాట్ లతో పాటు రిజిస్ట్రేషన్లను కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేసారు మంత్రి.. సచివాలయంలో మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.అమరావతి విషయంలో పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నామని అన్నారు. అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ,2014 19 మధ్య కాలంలో,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లాట్ ల కేటాయింపు,రిజిస్ట్రేషన్ల ప్రక్రియ గురించి లెక్కలతో సహా మీడియా ముందు వివరించారు మంత్రి నారాయణ. అమరావతి కోసం భూసమీకరణ కింద మొత్తం 30,635 మంది రైతుల నుంచి 34,911.23 ఎకరాలను సీఆర్డీఏ ద్వారా తీసుకోవాలని నిర్ణయించామన్నారు.. వీటిలో ఇప్పటివరకూ 29,644 మంది రైతులకు సంబంధించిన 34,192.19 ఎకరాలకు ప్లాట్ ల కేటాయింపు పూర్తయిందన్నారు...గత టీడీపీ ప్రభుత్వంలోనే 26,197 మంది రైతులకు సంబంధించిన 31,003.38 ఎకరాలకు ప్లాట్ల కేటాయింపు పూర్తి కాగా...కూటమి ప్రభుత్వం వచ్చిన ఇప్పటివరకూ 2727 మంది రైతులకు సంబంధించిన 3188.81 ఎకరాలకు ప్లాట్ల కేటాయింపు పూర్తయిందన్నారు...ఇంకా 991 మంది రైతులకు సంబంధించిన 719.04 ఎకరాలకు ప్లాట్ల కేటాయింపు చేయాల్సి ఉందన్నారు..వీటిలో ఉండవల్లిలో లేఅవుట్ ఫైనల్ కాకపోవడం,లంక భూములు,కోర్టు కేసులు,పీఓటీ కేసులు,12 సెంట్ల లోపు ఉన్న భూములు ఉన్నాయన్నారు. ఇక రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ కూడా వేగంగా జరుగుతుందని మంత్రి తెలిపారు...మొత్తం 29,233 మంది రైతులకు 69,421 ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా....ఇప్పటివరకూ 26,732 మంది రైతులకు 60,980 ప్లాట్ లు రిజిస్ట్రేషన్ పూర్తయిందని మంత్రి నారాయణ తెలిపారు..ఇంకా 2501 మంది రైతులకు 8441 ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు...వీటిలో కోర్టు కేసులున్నవి 70 మంది రైతులకు చెందిన 312 ప్లాట్లు,ల్యాండ్ ఎక్విజిషన్ పెండింగ్ ప్రాంతంలో 254 మంది రైతులకు చెందిన 1170 ప్లాట్లు,వివాదాల్లో 450 మందికి చెందిన 1889 ప్లాట్లు,పీఓటీ కుసుల్లో 78 మంది రైతులకు చెందిన 208 మంది ప్లాట్లు,దేవదాయ శాఖ వివాదంలో 32 మంది రైతులకు చెందిన 69 ప్లాట్లు,లంక అసైన్డ్ భూములు 170 మంది రైతులకు చెందిన 337 ప్లాట్లు,ఎన్ ఆర్ ఐలు 210 మందికి చెందిన 444 ప్లాట్లు ఉన్నాయి...ఆయా పెండింగ్ ప్లాట్ల కు సంబంధించిన రిజిస్ట్రేషన్ ల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు.

# విద్యుత్ సరఫరా వ్యవస్థ యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ

## ఇపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్

**విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్తు సరఫరా వ్యవస్థను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. బుధవారం కోనసీమ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పృథ్వీతేజ్ ఇమ్మడి విద్యుత్ పునరుద్ధరణ చర్యల పురోగతిని వివరించారు. అన్ని సెక్షన్ కార్యాలయాలకు జనరేటర్లు, పోల్ డ్రిల్లింగ్ యంత్రాలు, పవర్ సాలు, స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు వంటి అవసరమైన సామగ్రి, సిబ్బందిని ముందస్తుగా అందుబాటులో ఉంచడం వలన పునరుద్ధరణ పనులు వేగంగా సాగుతున్నాయని ఆయన తెలిపారు.విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను ఏపీఈపిడిసిఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి స్వయంగా పరిశీలిస్తూ, తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలన్నిటిలో పర్యటించి త్వరితగతిన విద్యుత్ పునరుద్ధరణ పూర్తిచేసేందుకు సిబ్బందికి అవసరమైన సూచనలు చేస్తున్నారు. అమలాపురం డివిజన్ పరిధిలోని ఉప్పలగుప్తం, ఐనవోలు, అమలాపురం సబ్‌స్టేషన్లను సందర్శించి, జరుగుతున్న పునరుద్ధరణ పనులను సమీక్షి ంచారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలపై కోనసీమ జిల్లా కలెక్టరేట్ లో వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎండీ పాల్గొని పునరుద్ధరణ చర్యల స్థితిని తెలియచేసారు.మొంథా తుఫాన్ ప్రభావానికి సంస్థ పరిధిలోని 11 సర్కిళ్లలో 10 కోట్ల 47లక్షల నష్టం సంభవించిందని సీఎండీ పృథ్వీతేజ్ తెలిపారు.7,973 మంది విద్యుత్ సిబ్బంది 523 బృందాలుగా నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఇందులో ప్రధానంగా ఎక్కువ నష్టం జరిగిన కోనసీమ, కాకినాడ, పశ్చిమ గోదావరి సర్కిళ్లలో ఇప్పటివరకు గుర్తించిన సమాచారం మేరకు 13 టౌన్లకు 13, 67 మండలాలకు 67, 1,234 గ్రామాలకు 1,059, 13,56,415 సర్వీసు కనెక్షన్లకు 13,02,948, 33కెవి సబ్ స్టేషన్లు 255 కు 255, 33కెవి ఫీడర్లు 192 కి 192, 11కెవి ఫీడర్లు 1,147 కి 1,125, 33కెవి లైన్లు 5.43 కిలోమీటర్లకు 4.43, 11కెవి లైన్లు 76.1 కిలోమీటర్లకు 43.7, ఎల్ టి లైన్లు 45.6 కిలోమీటర్లు 29.8, 33కెవి స్తంభాలు 47 కి 46, 11కెవి స్తంభాలు 1,128 కి 806, ఎల్ టి స్తంభాలు 1,226 కి 703, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు 25,719 కి 9,367, వ్యవసాయ సర్వీసు కనెక్షన్లు 17,700 కు 16,822 సర్వీసులను పునరుద్ధరించినట్లు వెల్లడించారు. రేపటికి విద్యుత్ పునరుద్ధరణ పనులు పూర్తి చేసే దిశగా అన్ని బృందాలు సమష్టిగా కృషి చేస్తున్నాయని తెలిపారు.వర్షాల ప్రభావంతో తెగిపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, పాడైపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విద్యుత్తు అంతరాయాలకు సంబందించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెం. 1912కు, కంట్రోలు రూమ్ ఫోన్ నెంబర్లు కార్పోరేట్ ఆఫీసు 8331018762, కాకినాడ 9490610856, పెద్దాపురం 9493178728, జగ్గంపేట 9490610097, అమలాపురం 9490610101, రామచంద్రపురం 9493178821, నరసాపురం 7382050943, నరసాపురం 9490610151, భీమవరం 9490610143, సంభందిత సెక్షన్ కార్యాలయాలకు తెలియచేసి పరిష్కారం పొందవచ్చని సీఎండీ పృథ్వీతేజ్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

# ఫలించిన మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ల న్యాయపోరాటం

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జీవోఆర్టీ నంబరు 1207 కింద నియమితులైన 1200 మంది మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ల సుమారు 14 ఏళ్ళ న్యాయపోరాటం ఫలించింది, వారి నియా మకాలను కొనసాగించాలంటూ సుప్రీంకోర్టులో ఆదేశాలు జారీ చేసిందిజ జులై 20న జారీ చేసిన నోటిఫికేషన్ ఆధారంగా నియమితులైన వీరంతా ఆ తర్వాత కోర్టులు జారీ చేసిన ఉత్తర్వుల కారణంగా ఉద్యోగాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో దాదాపు 11 ఏళ్ళ ఉద్యోగ అనుభవం సాధించిన వీరిని రాష్ట్రప్రభుత్వం మానవతా దృక్పథంతో 2013లో మళ్ళీ కొత్తగా ఉద్యోగాల్లోకి తీసుకుంది. దీనిపై దాఖలైన పిటీషన్‌లపై విచారణ జరిపిన జస్టిస్ అరవిందకుమార్ జస్టిస్ ఎన్‌వి అంజారియాలతో కూడిన ధర్మాసనం ఆ నియామకాలను ఖరారు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఉమ్మడి రాష్ట్రంలో 2,324 మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ కోసం 2002 జులై 20న అప్పటి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ నియామకాలను సవాల్ చేస్తూ దాఖలైన కేసులను విచారించిన హైకోర్టు వాటన్నింటినీ కొట్టేస్తూ 2003 సెప్టెంబరు 11న ఉత్తర్వులు జారీ చేసింది. మళ్ళీ మెరిట్‌లిస్ట్ తయారుచేసి కొత్తగా నియామకాలు చేపట్టాలని ఆదేశించింది. ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ భాధితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులపై స్టేటస్‌కో సుప్రీంకోర్టు విధించింది తర్వాత 2011 వరకు కేసుపై విచారణ కొనసాగించింది. దాంతో 2002 నోటిఫికేషన్ ప్రకారం నియమితులైన వారు 2011 వరకు కొనసాగారు. అయితే వీరి నియామకాలను కొట్టేస్తూ 2003లో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సమర్థిస్తూ సుప్రీంకోర్టు 2011 ఆగస్టు 9న తీర్పు వెలువరించింది. దీంతో ఈ 1200 మంది ఉద్యోగాలు కోల్పోయారు.సుదీర్ఘకాలం ఉద్యోగాల్లో పనిచేసిన అనుభవంతో పాటు ఉద్యోగార్హత వయస్సు మీరిన నేపథ్యంలో మానవతా దృక్పథంతో తమను ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరుతూ వారు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం 2013 ఆగస్టు 19న జీవోఆర్టీ నంబరు 1207 ప్రకారం మానవతా దృక్పథంతో వీరందరినీ కొత్తగా ఉద్యోగాల్లోకి తీసుకొంది. అయితే 2002 నోటిఫికేషన్ ప్రకారం నిర్వహించిన పరీక్షల్లో వీరికంటే ఎక్కువ అర్హత మార్కులు సంపాదించిన అభ్యర్థులు ఈ నియామకాలను సవాల్ చేస్తూ ఏపీ పరిపాలన ట్రిబ్యునల్ ఉమ్మడి హైకోర్టును ఆశ్రయించారు. దాంతో హైకోర్టు వీరికంటే ఎక్కువ మెరిట్ ఉన్నవారిని తీసుకొని,తక్కువ మెరిట్ ఉన్నవారిని తొలగించాలని ఆదేశించింది.దాన్ని సవాల్ చేస్తూ జీవో ఆర్టీ నంబరు 1207 కింద నియమితులైన అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ జీవో కింద జరిపిన నియామకాలను ఆమోదించాలని సుప్రీంకోర్టుకు విన్నవిస్తూ అఫిడవిట్ దాఖలు చేసింది. అలాగే 2002 నోటిఫికేషన్ ప్రకారం పరీక్ష రాసినవారు మెరిట్ ప్రాతిపదికన మళ్ళీ ఉద్యోగాలు క్లెయిమ్ చేసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వాలని విన్నవించింది. ఈ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ అరవిందకుమార్, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేస నియామకాలకు రక్షణ కల్పించింది.

## రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న హసీం బేగ్



**విజయవాడ, అక్టోబరు 29 ,ప్రభాతవార్త** రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన డాక్టర్ హసీం బేగ్ బుధవారం భాధ్యతలను స్వీకరించారు. విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ సాహెబ్,వీసీ మరియు ఎండి యాకూబ్ భాషా, ఏపీ సచివాలయం డిప్యూటీ సెక్రటరీ సుధాకర్, స్టేట్ మైనార్టీ అధికారులు,బోర్డు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం 156వ బోర్డు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలపై ఎజెండాలో చర్చించి ఆమోదం తెలిపినట్లు డాక్టర్ హసీం బేగ్ పేర్కొన్నారు.

## సత్యసాయి జయంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహించడంలో తప్పేమిటి: హైకోర్టు

**విజయవాడ,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహించాలని కూటమి సర్కారు ఇప్పటికే నిర్ణయించింది. ఈ ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహించడంపై ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన భారత హేతువాద సంఘం అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య.. ఏపీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) దాఖలు చేశారు. ప్రభుత్వ నిధులను ఇలా మతపరమైన కార్యక్రమాలకు మళ్లించడానికి వీలు లేదంటూ ఆ పిటిషన్‌లో వెంకట సుబ్బయ్య స్పష్టం చేశారు. ఈ పిల్‌పై బుధవారం ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. సత్యసాయి జయంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తే తప్పేముందని పిటిషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. సత్యసాయి ట్రస్ట్ ద్వారా మూడు జిల్లాలకు తాగు నీరు అందించారంటూ పిటిషనర్‌కు హైకోర్టు గుర్తు చేసింది. అంతే కాదు.. ఆసుపత్రులు, విద్యాసంస్థలు సైతం స్థాపించి ప్రజలకు సేవ చేస్తున్నారని పిటిష నర్‌కు ఈ సందర్భంగా హైకోర్ట్ వివరించింది.ఇలాంటి విశిష్ట వ్యక్తులను గౌరవించడంలో తప్పే మందంటూ పిటిషనర్‌ను హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. ఈ పిల్ ఉపహరించుకోవాలని పిటిష నర్‌ను హైకోర్టు ఆదేశించింది. లేకుంటే ఖర్చులు విధిస్తామని పిటిషనర్‌ను హెచ్చరించింది. ఈ నేప థ్యంలో తన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని పిటిషనర్ వెంకట సుబ్బయ్య వెంటనే ఉపసంహరించుకున్నారు.

### బెంగుళూరు ప్యాలెస్‌లో సేదతీరుతూ జగన్ ఫేక్ ప్రచారాలు : మంత్రి నారా లోకేష్

**విజయవాడ,అక్టోబర్29,ప్రభాతవార్తప్రతినిధి:** విపత్తుల సమయంలో మానవత్వం ఉన్న ఎవరైనా ప్రజలకు సాయం చేస్తారని వైకాపా అధ్యక్షుడు జగన్ మాత్రం ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తూ విష రాజకీయాలు చేస్తున్నారని మంత్రి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

బెంగుళూరు ప్యాలెస్‌లో సేదతీరుతూ దొంగ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు వ్యాప్తి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు లోకేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'కాకినాడ జిల్లా కొత్తపల్లి జిల్లా పరిషత్ హైస్కూలు లోని పునరావాస కేంద్రంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. అక్కడ ఉన్న వారికి ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకున్నాం. వదంతులు నమ్మొద్దు.ఇది ప్రజల ప్రభుత్వం.



# వైఎస్సార్సీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి సిబిఐ కోర్టులో ఊరట

**విజయవాడ,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి సీబీఐ కోర్టులో ఊరట లభించింది. లండన్ పర్యటనపై సీబీఐ దాఖలు చేసిన పిటిషన్ ను కోర్టు డిస్మిస్ చేసింది. తన పెద్ద కుమార్తెను చూసేందుకు ఇటీవల వైఎస్ జగన్ లండన్ వెళ్లారు. అయితే బెయిల్ షరతులను ఉల్లంఘించారని, అలాగే తన సొంత ఫోన్ నంబర్‌ను వెల్లడించలేదని సీబీఐ పిటిషన్ చేసింది. లండన్ పర్యటనలో ఉన్న సమయంలో మూడు సార్లు జగన్‌కి కాల్ చేసినా నెంబర్ పని చేయలేదని పిటిషన్‌లో తెలిపారు. ఉద్దేశ పూర్వకంగానే పని చేయని నెంబర్ ఇచ్చారని సీబీఐ వాదనలు వినిపించింది. అయితే ఈ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. జగన్ తన కుమార్తెను కలిసేందుకు లండన్ వెళ్లారు. 10 రోజుల పాటు లండన్ టూర్ వెళ్లేందుకు సీబీఐ కోర్టు నుంచి అనుమతి కూడా తీసుకున్నారు. ఎప్పటిలాగే బెయిల్ షరతుల్లో భాగంగా తాను అందుబాటులో ఉండే మొబైల్ ఫోన్‌నంబర్‌ను కూడా సీబీఐకి ఇచ్చారు. గతంలో ఇచ్చిన మొబైల్ నంబర్, ఈసారి ఇచ్చిన నంబర్‌కూ మధ్య వ్యత్యాసం ఉండటంతో సీబీఐ దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసింది.

# ఇసుక అక్రమ మైనింగ్ కేసు

## సుప్రీంకోర్టులో మరోసారి విచారణ వాయిదా

**విజయవాడ,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ హయాంలో జరిగిన ఇసుక అక్రమ మైనింగ్‌కు సంబంధించిన కేసు విచారణను సుప్రీంకోర్టు మరోసారి వాయిదా వేసింది. ఇసుక అక్రమ తవ్వకాలకు సంబంధించి జేపీ వెంచర్స్‌కు వ్యతిరేకంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పుచ్చింది. ఈ మేరకు సదరు సంస్థపై దాదాపు రూ.18 కోట్ల జరిమానాను విధించింది. దీంతో గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పును సవాలు చేస్తూ 2023 మే 15న జేపీ వెంచర్స్ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. అయితే, మరోసారి ఆ పిటిషన్‌పై ఇవాళ జస్టిస్ సంజయ్ కరోల్,జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే,ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూద్రా వాదనలు వినిపించారు. అయితే,ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం కేసులో తదుపరి విచారణను వచ్చే నెల 19కి వాయిదా వేసింది. కాగా,సెప్టెంబరు 3న జరిగిన విచారణలో భాగంగా జేపీ వెంచర్స్‌పై గ్రీన్ ట్రిబ్యునల్ విధించిన ఎన్జీటీ రూ.18 కోట్ల జరిమానా నగదును 2 వారాల్లో డిపాజిట్ చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఎన్జీటీ జరిమానాపై గతంలో విధించిన స్టేను సుప్రీంకోర్టు ఎత్తివేసింది. నాగేంద్రకుమార్ దాఖలు చేసిన అఫిడవిట్‌ను న్యాయస్థానం పరిగణలోకి తీసుకుంది. అక్రమ ఇసుక తవ్వకాలపై కొంతకాలంగా నాగేంద్రకుమార్ న్యాయ పోరాటం చేస్తున్నారు.

## సీనియర్ సైంటిఫిక్ అధికారిపై విచారణకు ప్రభుత్వం ఆదేశం

**విజయవాడ,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఔషధ నియంత్రణ విభాగం రాష్ట్ర లేబొరేటరీలో సీనియర్ సైంటిఫిక్ అధికారిగా పనిచేస్తున్న కె.యాదగిరిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణ అధికారులుగా డ్రగ్ కంట్రోల్ ప్రధాన కార్యాలయ జెడీని, మరో సీనియర్ సైంటిఫిక్ అధికారిని నియమించింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిం చారన్న ఆరోపణలను యాదగిరి ఎదుర్కొం టున్నారు. 2021 అక్టోబరు 20న ఒంగోలుకు చెందిన కె.శ్రీనివాస్,ఇతర ఫార్మాసిస్టుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు ప్రభుత్వం శాఖా పరమైన విచారణకు ఆదేశించింది. పదోన్నతికి విచారణ అడ్డంకిగా మారుతోందని యాదగిరి న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో నిర్దేశిత సమయంలో విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## తుఫాను బాధితులకు రోజుకు 10వేల ఆహార పొట్లాలు

**విజయవాడ,అక్టోబరు 29, ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా,ఎన్టీఆర్,గుంటూరు,బాపట్ల,పల్నాడు జిల్లాలకు ఆత్మకూరు 'అక్షయపాత్ర' నుంచి రోజుకు 10 వేల ఆహారపొట్లాలు అందిస్తున్నట్లు హరేకృష్ణ మూవ్‌మెంట సెంట్రల్ రీజియన్ ఉపాధ్యక్షుడు విలాసదాస తెలిపారు.

గుంటూరు జిల్లా మంగళగిరి అక్షయపాత్రలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రభుత్వాధికారులు,హరేకృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్,అన్న క్యాంటీన్ నెట్‌వార్క్ ద్వారా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఆహార పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు.

# తిరుమల సమాచారం

## నేడు మలయప్పకు పుష్పయాగం - ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,అక్టోబర్ 29ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో (నేడు) గురువారం పుష్ప యాగమహోత్సవం ఆగమోక్తంగా నిర్వహిస్తున్నారు. ఇందుకు బుధవారం సాయంత్రం అంకురార్పణ శాస్త్రోక్తంగా చేపట్టారు. నేటి ఉదయం ఆలయంలో ఉదయం రెండవ అర్చన, రెండవ గంట,



నైవేద్యం అనంతరం ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి సంపంగి ప్రాకారంలోని కల్యాణమండపానికి వేంచేపు చేస్తారు, అక్కడ విశేష స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1గంట నుండి చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, కనకాంబరాలు, జాజి,రోజా,తామర, మల్లి, వృక్షి, బిల్వపత్రం, తులసి, పన్నీరు ఆరురకాల ఆకులతో 12రకాల పుష్పాలతో ఉత్సవమూర్తులకు పుష్పాలు, పత్రాలతో పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం ఉత్సవమూర్తులు ఆలయమాడవీదుల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఆలయంలో నేడు ఆర్జితసేవలు తిరుప్పావడ,కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం రద్దయ్యాయి. వేకువజామున తోమాల,అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

## శాస్త్రోక్తంగా కాలభైరవ హోమం

**తిరుమల,అక్టోబర్ 29ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని ప్రముఖ శైవాలయం తిరుపతి కపిలేశ్వర ఆలయంలో కార్తీకమాస పూజల్లో భాగంగా బుధవారం కాభైరవహోమం జరిపించారు. యాగశాలలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పూజ, అష్ట



భైవరహోమం, మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాశాంతి అభిషేకం, కలశాభిషేకం, నివేదన, హారతి నిర్వహించారు. నేటి నుండి నవంబర్ 7వతేదీ వరకు చండీహోమం జరుగుతుంది. గృహస్థ భక్తులు 500 రూపాయలు చెల్లించి హోమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు. కార్తీకమాసాన నెలరోజులపాటు హోమాలను ఏకాంతంగా జరిపించడం సంప్రదాయం.

## ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఆలయాలు

### - ఆధ్యాత్మికత పెంపొందించేలా టిటిడి కార్యాచరణ

**తిరుమల,అక్టోబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో, ఎస్సీఎస్టీకాలనీల్లో మతమార్పిడులను అరికట్టేందుకు, ఆధ్యాత్మికభావం పెంపొందించేందుకు ఆలయాలు నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగా ఐదువేల ఆలయాలు నిర్మించాలని లక్ష్యంగా నిర్ధేశించుకుంది.



ప్రజల్లో ఆధ్యాత్మికచింతన పెంపొందేలా,,భక్తిభావం కలిగించేలా ఆలయాలు అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇదే విషయంగా టిటిడికి సూచనలు చేయడంతో ఎస్సీ,ఎస్టీ ఆలయాల్లో భగవంతుని ఆలయాలను నిర్మించాలని టిటిడి ధర్మకర్తలమండలి తీర్మానించింది. శ్రీవాణి నిధులతో బాటు దాతల సహకారంతో ఈ ఆలయాల నిర్మాణం చేపట్టనుంది. ఇప్పటికే శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా కూడా నిధులు రెండువేలకోట్లరూపాయలవరకు ఆదాయం చేరింది. ఈ నిధులతో దేశవ్యాప్తంగా టిటిడి ఆలయాలు నిర్మిస్తోంది. చాలావరకు కొన్ని ప్రాంతాల్లో ఆలయాలను నిర్మించి ధూపదీపనైవేద్యాలకు నిధులు కేటాయిస్తోంది. ఇప్పుడు ఎస్సీఎస్టీ కాలనీల్లో ఆలయాలు నిర్మించి హిందూ సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తంచేయడమేగాక మతమార్పిడిలను పూర్తిగా అరికట్టాలనే సదుద్ధేశ్యంతో ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుడుతోంది. దేశవ్యాప్తంగా ఆలయాలు ఇప్పటికే నిర్మించింది. అన్ని రాష్ట్రాల రాజధానుల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణానికి టిటిడి చర్యలు చేపట్టింది.

## అలిపిరి టోల్‌రోడ్డు గుంతలమయం

### కుండపోత వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు

**తిరుమల,అక్టోబర్ 29ప్రభాత వార్తప్రతి నిధి:** మొంథా తుఫాన్ ప్రభావంతో నాలుగురోజులు కురిసిన భారీ వర్షాలకు తిరుమలకు వచ్చే ప్రధాన ప్రవేశద్వారం అలిపిరి టోల్‌గేట్ వద్ద రోడ్డు గుంతలమయమైంది. రోడ్డుపై కంకర తేలి వాహనదారులు ఇబ్బందులు



పడుతున్నారు. గుంతల్లో వాహనాలు దిగుతుండటంతో మరమ్మతులకు గురవుతున్నాయి. అలిపిరి టోల్‌గేట్‌లో 12 వరుసలు ఉన్నాయి. ఈ వరుసల్లో 9,10,11 వరుసల రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. యాత్రికుల వాహనాలు వెళ్ళే ఈ మార్గంలో రోడ్లు గుంతలమయంగా మారడంతో వాటిని వెంటనే మరమ్మతులు చేయాలని భక్తులు కోరుతున్నారు.

## శేషాచలంలో 'హెమిఫిల్లోడాక్టిలస్ ఎస్పీ.ఎన్ఐవి' అరుదైన బల్లి

**తిరుమల,అక్టోబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంఅడవులు వైవిధ్యంగా ఎన్నో రకాల జంతువులు, వృక్షజాతులు, ఔషధమొక్కలకు నిలయంగా ఉంది. ఇప్పుడు జీవావరణం పరిధిలో శాస్త్రవేత్తలు "హెమిఫిల్లోడాక్టిలస్ ఎస్పీ.ఎన్ఐవి" అరుదైన బల్లి జాతిని గుర్తించారు. జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జడ్ఎస్ఐ)కోల్‌కత్త శాస్త్రవేత్తల బృందం తిరుమలకొండపై పాపవినాశనం



మార్గంలోని పార్వేటమండపం సమీపంలోని దట్టమైన శ్రీగంధం వనంలో ఈ బల్లిని కనుగొన్నారు. ఈ కొత్తబల్లిజాతి పలుచగా తొండను పోలి ఉందని పేర్కొన్నారు. చందనపు చెట్టు బెరడుక్రింద నివసిస్తున్న సమయంలో దీన్ని గుర్తించారు. జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ ధృతి బెనర్జీ ఈ జాతికి చెందిన మరో మల్లి హెచ్ అరకు యెన్సిస్ ఆంధ్రప్రదేశ్‌లో ఉందని తెలిపారు. ద్వీపకల్పంలో వీటి దగ్గరి జాతులతో పోల్చినపుడు జన్యువైవిధ్యం కలిగిఉంటాయని వివరించారు.

### రెండోఘాట్‌లో ద్విచక్రవాహనాలు ఢీ!

**తిరుమల,అక్టోబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** అసలే బలమైన వర్షాలు కురిసి రోడ్డు పటిష్టత లేకపోయినసమయంలో తిరుపతి నుండి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో బుధవారం ఉదయం ద్విచక్రవాహనాలు అదుపుతప్పి ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో నలుగురు ద్విచక్రవాహనదారులు గాయపడ్డారు. తిరుపతికి చెందిన చంద్రమౌళి, చంద్ర ఇద్దరూ తిరుమలలో వ్యాపారాలు చేసుకుని జీవనంసాగిస్తున్నారు. బుధవారం ఉదయం తిరుమలకు వస్తుండగా వినాయకుని గుడి దాటిన తరువాత ఘాట్‌లో మలుపువద్ద అదుపుతప్పి తొలుత చంద్రమౌళి పడ్డాడు. ఆ వెనుకనే వచ్చిన చంద్ర ద్విచక్రవాహానాన్ని ఢీ కొని క్రిందపడ్డాడు. వెనుక వచ్చిన వాహనదారులు పరిస్థితిని గమనించి వెంటనే అంబులెన్స్‌లో తిరుపతి రుయాకు తరలించారు.

వార్త

మనం స్వీకరించే ఆనందం కన్నా మరొకరికి ఆనందం పంచడం వల్ల మనకు మరింత ఆనందం లభిస్తుంది.

-ఎ.బెర్గ్

# మరో అగ్ని పరీక్ష!

ప్రత్యేక ఓటర్ల ముమ్మర సవరణ అంశంల అపప్రథ మూటగట్టుకున్న ఎన్నికల సంఘంఅన్ని ఆటంకాలు, అనుమానాలను, అవమానాలను తట్టుకొని తాము నడిచే దారే అన్ని రాష్ట్రాలకు శ్రీరామరక్షగా నిరూపించుకోబోతోంది. దీనిపై విపక్షాలు సుప్రీంకోర్టు కెక్కడం, దానాదీనా అన్ని సలహాలు సూచనలను మార్గదర్శకాలను అనుసంధానం చేసుకుంటూ బీహార్‌లో 65 లక్షల మంది అన్య ఓటర్లను జాబితా నుంచి తొలగించడంలో ఎన్నికల సంఘం కృతకృత్యురాలైంది. నవంబరు 4 నుంచి దేశంలోని 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత రాష్ట్రాల్లో ఓటర్ల ముమ్మర జాబితా సవరణ (ఎస్ఐఆర్) చేయనున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ వెల్లడించారు. ఆయన నేతృత్వంలో ఇది అతికీలక నిర్ణయం తీసుకున్నారు. ఇలా జాబితా సర్వే వెనుక ప్రత్యేక అజెండా ఉంటుంది. కనుక అలాంటి సర్వేను తాము అంగీకరించబోమని,కాంగ్రెస్ తృణమూల్ కాంగ్రెస్ తమిళనాడులోని డిఎంకె పార్టీలు పూర్తిగా నిషేధించాయి. ఇప్పటికిప్పుడు అత్యవసరంగా ప్రత్యేక ముమ్మర సర్వే చేపట్టాల్సిన అవశ్యకత ఏముందని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రజల హక్కులను దోపిడీ చేసే ప్రయత్నమే ఇదని,ఇప్పటికే బీహార్‌లో విస్తృత జాబితా సవరణ కార్యక్రమాన్ని అసంబద్ధంగా చేసిందని వాపోయింది.తుది జాబితా కూర్పులో పారదర్శకత పాటించలేకపోయిందని విపక్షాలు ఎద్దేవా చేశాయి. ఎన్నికల కమిషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టే ముందు రాజకీయ పార్టీలను చర్చలకు పిలవాల్సి ఉందని అలా చేయకపోవడం వల్లనే అపోహలు తలెత్తాయని సుప్రీంకోర్టు కూడా గట్టిగాచెప్పిచూసింది. అనంతరం సజావుగానే జరిగిందని చెప్పాలి. విమర్శల దాడినుంచి బయటపడిన ఎన్నికల కమిషనర్'ఎస్ఐఆర్-2' కార్యక్రమాన్ని ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు పుదుచ్చేరి, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలే కాకుండా అండమాన్ నికోబార్ దీవులలో కూడా ఓటర్ల ముమ్మర సవరణ చేపట్టనున్నారు. ఈసారి గతంలో ఉన్నటువంటి గత అనుభవాలతో ముందుకెళ్లేందుకు ఇ.సి సిద్ధమైంది. మునుపటి మాటేమో కాని సుప్రీంకోర్టు మందలింపులు విన్నాకఎన్నికల కమిషన్ మరింత జాగ్రత్తగా వ్యవహరించినట్లు నిరూపితమైంది. అయినా ఎందుకో విపక్షాలకు శంక వదల్లేదు. ప్రధానంగా బిజెపియేతర పార్టీల పాలనలో ఉన్నతమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని అంగీకరించే పరిస్థితిలో లేవు. రెండో విడత సజావుగా జరిపేందుకు ఎన్నికల కమిషన్ ప్రతి ఇంటికీ తనిఖీకి బూత్ లెవెల్ అధికారులను ప్రత్యేకంగా ఏర్పాటుచేసింది. కనీసం మూడుసార్లు ఈ పరిశీలన ఉంటుంది కనుక సందేహించాల్సిన అవసరం ఉండదు. నవంబరు, డిసెంబరులలో నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేసేందుకు యంత్రాంగాన్ని సన్నద్ధం చేశారు. తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్, అసోంలలో వచ్చే యేడాది శాసన సభ ఎన్నికల జరగుతున్నాయి. ఇదే సమయంలో అసోంలో విడిగా జాబితాల ముమ్మర సవరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఇసి ప్రకటించడాన్ని చూసే మరోకొత్త అనుమానం రాకతప్పదు. ఎందుకంటే దక్షిణాది రాష్ట్రాలు పశ్చిమ బెంగాల్‌లో కేంద్రంలోని ఎన్డీయేయేతర పార్టీల పాలనలో ఉన్నాయి. ఆది నుంచి కేంద్రప్రభుత్వం ఏకార్యక్రమాన్ని చేపట్టినా సహకరించని రాష్ట్రాలుగాపేరుబడ్డాయి. అదే విధంగా కేంద్రం కూడా ఆయా రాష్ట్రాలమాట వినేందుకు సిద్ధంగా లేదనే ఆరోపణలున్నాయి. ప్రధానంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ హిందీని తమ విద్యా విధానంలో చూపిస్తున్నారనే ఆరోపణతో కేంద్రం చర్యలను వ్యతిరేకిస్తున్నారు. ఇక అసోం విషయంలోపౌరసత్వం వంటి సమస్యలు ఉన్నాయి.అయినప్పటికీ ఆ విషయాన్ని ఇ.సి తమ తలకెత్తుకోవడం లేదు. పౌరసత్వం చట్టంలో విడిగాఉండే నిబంధనమాత్రమే అసోం రాష్ట్రానికి వర్తింపు చేయనున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ వివరించారు. కనుక ఈ అంశంలో పెద్ద అపోహలు తలెత్తారు. అసోం ఎన్డీఏ పాలనలో ఉన్నా అక్కడున్న పౌరసత్వ సమస్యలు వేరు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఇంతవరకు 8సార్లు ఎస్ఐఆర్ చేపట్టగా ప్రస్తుతం9సవరణ జరుగుతోంది.ఇంతక్రితం బీహార్ జాబితా విషయంలో తప్పులు,లోపాలులేని జాబితాను రూపొందించగలిగామన్న సంతృప్తిని కమిషన్ వ్యక్తంచేసింది. అర్హుడైన ఏ ఒక్క ఓటరునూ వదులుకోమనీ, అనర్హులైన వారిని వదిలిపెట్టబోమని ఎన్నికల కమిషన్ నిర్ధారిత లక్ష్యంతో ముందుకు కదలడం ఇకపై ఎలాంటి బేషజాలకు పోకుండా వ్యహరించడం వలనఎన్నికల కమిషన్‌కు అభినందనలు పొందే అవకాశం ఉంది. ఎస్ఐఆర్ నిర్ణయం ప్రజాస్వామ్యానికి వ్యతిరేక కుట్రగా తమిలనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అభివర్ణించారు. ఎన్నో మార్పులు చేర్పులతో చేప్టిన జాబితా సవరణను కూడా ఆయన అంగీకరించినట్లు లేదు. కేవలం పరస్పర అనుమానాల కారణంగానే విపక్షాలు, ఎన్నికల కమిషన్ ఏకాభిప్రాయానికి రావడం లేదని సుప్రీంకోర్టు ఏనాడో అభిప్రాయపడింది. ఇంతపెద్ద కార్యక్రమాన్ని నిర్వహించదలచినప్పుడు విపక్షాలను విశ్వాసంలోఎకి తీసుకోవాల్సిన ఆవశ్యకత,బాధ్యతను ఎన్నికల కమిషన్ గుర్తించాలి.రాజ్యాంగ బద్ధమైన బాటలో తమవిధులు తాము నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమిషనర్ ఆత్మ విశాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. లోపభూయిష్ట విధానాలుంటే సరైన సమయంలో సరైన విధానంలో ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లడంలో విపక్షాలు చొరవతీసుకోవాలే తప్ప అయినదానికీ, కాని దానికీ ఒంటికాలి మీదలేవటం సరైనపద్ధతికాదని తెలుసుకోవాలి.



ఎక్కువ గమనించడం, ఎక్కువ బాధలను అనుభవించడం, ఎక్కువ అధ్యయనం చేయడం ఇవి అభ్యాసనకు మూడు ముఖ్య స్తంభాలు.

ఎమర్సన్



ఇతరుల్ని కష్టపెడుతూ నువ్వు కష్టపడకపోవచ్చు. కానీ సంతోష పెట్టేటప్పుడు మాత్రం నువ్వు తప్పక సంతోషంగా ఉంటావు.

సిసిరో

## ప్రజావాక్కు



### డిఏ బకాయిల ఉత్తర్వులను సవరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు 2024 జనవరి 1 నుంచి ఇవ్వాల్సిన డిఏను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జి.వో.ఎంఎస్.నెం.60జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వుల్లో పెరిగిన 3.64శాతం కొత్త డిఏను అక్టోబర్ 2025 జీతంతో కలిపి చెల్లిస్తారు. జనవరి 2024 నుంచి సెప్టెంబర్ 2025 వరకు ఇవ్వాల్సిన డిఏ బకాయిలను సదరు ఉద్యోగిపదవీ విరమణ సమయంలో చెల్లిస్తారు. ఈ కొత్త డిఏతో కలిపి ఉద్యోగుల మొత్తం డిఏ 37.31శాతం అవుతుంది. మొత్తం నాలుగు డిఏ బకాయిలు ఉండగా ప్రభుత్వం ఒక్క డిఏ మాత్రమే ఇచ్చింది. ఆ ఒక్క డిఏ బకాయిలు జనవరి 24 నుంచి సెప్టెంబర్ 25 వరకు చెల్లించాల్సినవి పదవీవిరమణ అనంతరం చెల్లిస్తామని చెప్పడందారుణం.చనిపోయినఉద్యోగికిఅయితే వారసులకు ఇస్తామని ఉత్తర్వుల్లో పేర్కొనడం మరీ దారుణం.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### యువతకు రాజకీయ అవకాశాలు

ఎంఎల్ఏ ఎన్నికల్లో పోటీ చేయడానికి కనీస వయసు పరిమితిని 25నుండి 21సంవత్సరాలకు తగ్గించే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదన ఎంతో సరికొత్త ఆలోచన. ఇది యువతను రాజకీయాల్లోకి ఆహ్వానించే దిశగా తీసుకున్న ప్రగతిశీలమైన అడుగు. నేటి యువత సమాజంపై అవగాహన కలిగిన వారు, సాంకేతికంగా నైపుణ్యం ఉన్న వారు. వారికి ప్రజాప్రాతినిధ్యం లభిస్తే, ప్రభుత్వ వ్యవస్థలో కొత్త ఉత్సాహం, సృజనాత్మకత, పారదర్శకతను తీసుకురాగలరు.ఈప్రతిపాదన అమలులోకి వస్తే, భారత దేశ రాజకీయ వ్యవస్థలో యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయి. ఇప్పటికే అనేక దేశాల్లో యువతను శాసనసభల్లోకి ప్రవేశపెట్టే విధానాలు ఉన్నాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### రక్షణ మార్గాలను ఏర్పాటు చేయాలి

తిరుపతి తిరుమల ఘాట్ రోడ్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పైనుండి పెద్ద బండ రాళ్ళు కిందికి పడినవి.ఈఘాట్ రోడ్‌లో రోజూ బస్సులు లక్షల ప్రయాణీకుల్నితీసుకువెళ్తాయి. ఏడాది పాటు ట్రాఫిక్ ఉంటుంది. దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న నిపుణుల అభిప్రాయం ప్రకారం చర్యలు చేపట్టాలి.

- బొల్లోజు మేఘానథం, విశాఖపట్నం

### ట్రంప్‌కు వ్యతిరేకంగా నిరసనలు

అమెరికాలో నున్న 50రాష్ట్రాలలో అక్కడిప్రజలు లక్షల సంఖ్యలో వీధులలోకి వచ్చి అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శిస్తూ తమ నిరసనను తెలియజేయడం బహుశ అమెరికాచరిత్రలో ఇంతకు ముందెప్పుడు జరిగి ఉండదేమో.దాదాపు ఏడినిమిది యుద్ధాలను నివారించి శాంతిని నెలకొల్పానని తనకు తానే ప్రశంసలు చేసుకుంటున్న ఆ పెద్దమనిషి తన దేశంలో తనకు వ్యతిరేకంగా జరుగుతున్న అలజడులను నివారించక లేకపోవడం ఆశ్చర్యకరం. ఇజ్రాయెల్ గాజా, ఉక్రెయిన్ రష్యాల మధ్య యుద్ధాలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. రష్యా నుండి భారత్‌కు వచ్చే చమురు దిగుమతులనుఆపేశానన్నాడు. దీనిని భారత్ ధృవీకరించలేదు. ఇదొక అబద్ధం. అమెరికన్ కాంగ్రెసులో ఆయనపై అభిశంసన తీర్మానం పెట్టవచ్చును కదా. తగినంత సంఖ్యాబలం కన్సర్వేటివ్ పార్టీకి ఉన్నదేమో. చరిత్రలో నిలచిపోయేది చరిత్రకారులే కాదు, చరిత్ర హీనులు కూడా ఉంటారు.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### సాదాబైనామా వర్తింప చెయ్యాలి

2015లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 42 గ్రామాలను కార్పొరేషన్‌లో విలీనంచేయడం జరిగింది.2020 అక్టోబర్, నవంబర్ నెలలో భూమి పాస్ బుక్ కానీ రైతులు, సదబైనామా ద్వారా కొనుగోలు చేసిన వారికీ, పాస్‌బుక్‌ల కోసం అప్లై చేసుకోమని అప్పటి ప్రభుత్వం చెపితే,మీ సేవలో కొన్నివేలమంది రైతులు, కొన్ని వేలఎకరాల భూమి పాస్‌బుక్‌లకోసం అప్లై చేసుకున్నారు. భూ భారతి వెబ్సైటులో అట్టి వివరాలు కూడా, ల్యాండ్ స్టేటస్‌లో నమోదు అయి ఉన్నవి.ఇప్పుడు కోర్టు స్టే ఎత్తి వేసిన పిదపెమో 42 గ్రామాల రైతులకు వర్తించదు, అని రెవిన్యూ అధికారులు చెప్పుతున్నారు. విలీనం ఐనా 42 గ్రామాలలోని, రైతుల వ్యవసాయ భూములకు కూడా సాధాబైనామా వర్తింపా చేయాలి.

-బీరం రాములు, వరంగల్

### నిప్పులేనిదే పొగ రాదు

నేపాల్,బంగ్లా, శ్రీలంకలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన ప్రజలు ప్రధాని రాజీనామా దాకా తీసుకొచ్చారు. నిప్పు లేనిదే పొగ రాదు అన్నట్టు ప్రభుత్వం అనుసరించిన అవినీతి విధానాలు ఒకవైపు వలసీకరణ ఒకవైపు విద్యార్థుల ఉద్యమం ఒకవైపు ఈజెన్‌జీ ఉద్యమాన్ని ఫలవంతం చేసాయి.

- భారత అవినాష్, జనగామ

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రమాదపు అంచున ప్రభుత్వ విద్య!

**తనిఖీ కమిటీల ఏర్పాటుకై ఆసక్తి గల పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు, డైట్‌అధ్యాపకుల సేవలను వినియోగించుకుంటే పాఠశాలల్లో బోధనకుంటు పడదు. అందువల్ల కొంతమంది మనోభావాలు కూడా దెబ్బ తినవచ్చు. తనిఖీ చేసే ఉపాధ్యాయుల బోధనవారి సొంత బడులలో దెబ్బతింటుంది. అక్కడి విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. బోధన క్రమం తప్పుతుంది. పర్యవేక్షణకు తని ఖీలకుతగిన ప్రత్యేక సిబ్బందిని నియమించుకోవడం శ్రేయస్కరం. ప్రభుత్వపాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉచితరవాణా సౌకర్యం కల్పించాలి. గతంలో మాదిరిగా అల్పాహార పథకం మళ్లీ ప్రవేశపెట్టాలి. వారికి, వారి తల్లిదండ్రులకు ప్రభుత్వపరంగా అనేకరకాలైన ప్రోత్సాహకాలు కల్పిం చాలి. సాధ్యమైతే ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ఉద్యోగాలలో కూడా రిజర్వేషన్ కల్పించవచ్చు. విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి. ఉపా ధ్యాయులను పూర్తిగా బోధనకు పరిమితం చేయాలి.**

శ్రీశ్రీ కుమార్

ఒకప్పుడు బడి అంటే ప్రభుత్వ బడి, చదువు అంటే ప్రభుత్వ బడులలో చెప్పేదే చదువు. గత నాలుగు దశాబ్దాలలో ప్రభుత్వ రంగానికి సమాంతరంగా ప్రైవేట్, కార్పొరేట్ రంగాలలో పాఠశాలలు వెలిశాయి. అంతకు ముందు ప్రైవేటు పాఠశాలలను సేవా భావంతో నెలకొల్పితే తర్వాత రోజుల్లో స్థాపించడం వ్యాపారాత్మకమైనది. నేడు అది లాభసాటి వ్యాపారాల్లో ఒకటిగా వెలుగొందుతున్నది. దినదిన ప్రవర్ధమానమై ప్రభుత్వం ఇచ్చే ఉచిత చదువును కబళించింది. సంఖ్యాపరంగా చూస్తే ప్రభుత్వ బడుల సంఖ్యలో (24997) ప్రైవేట్ పాఠశాలలు సగానికి కూడా తక్కువ (11407) కానీ అడ్మిషన్ల పరంగా ప్రైవేటులో 60 శాతం విద్యార్థులు చదువుకొంటుండగా, ప్రభుత్వ బడులలో కేవలం 31 శాతం మంది చదువు నేర్చుకోవడం ప్రమాదకర సంకేతాలను ఇస్తున్నది. గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్‌లో మిగిలిన శాతం విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పరిస్థితి నానాటికి తీసికట్టు నాగంబొట్టు లాగుంది. ప్రభుత్వ పాఠశాలల ఉనికికి, మనుగడకు వాటి భవిష్యత్తుకు ప్రమాద ఘంటికలు మోగిస్తున్న పరిస్థితి నెలకొన్నది. అసలు జీరో అడ్మిషన్లున్న 1897 పాఠశాలలను గుర్తిందారు. పదిమందికన్నా తక్కువ విద్యార్థులను పాఠశాలలు 4325 ఉన్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. 250 నుండి 1000 లోపు విద్యార్థులు అడ్మిషన్ పొందిన పాఠశాలలు 2261 ఉండటం, వెయ్యికిపైగా విద్యార్థులున్న బడులు 26 ఉండడం ప్రభుత్వ విద్యకు ఆశా కిరణాలుగా ఉన్నాయి. ఒక రకంగా చెప్పే ఇవి ప్రభుత్వ విద్యకు ప్రాణం పోస్తున్నాయి అనవచ్చు. దాదాపు మూడున్నర లక్షలకు పైగా ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు పనిచేస్తుండగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సమర్పించే న్యాస్ (నేషనల్ అచీవ్‌మెంట్స్ సర్వే) నివేదిక ప్రకారం 2021 లో 36వ స్థానంలో ఉండగా 2024లో అది 26వ స్థానానికి చేరింది. అంటే కొంత పురోగతి సాధించింది. అది విద్యార్థుల అభ్యసన స్థాయికి సంబంధించినవి. అంటే ఇంకా విద్యార్థుల్లో చదవడం రాయడం మామూలు లెక్కలు సాధించే స్థాయికి చేరలేకపోతున్నారు. చాలా దురదృష్టం ఏమంటే విద్యాశాఖ మంత్రులు కానీ సంబంధిత అధికారులు కానీ రాష్ట్రస్థాయిలో ఈ విషయమై సమీక్ష జరిపిన దాఖలాలు లేవు. చాలా తరచుగా డీఎస్సీలు, మెగా డీఎస్సీలు నిర్వహించి ఉపాధ్యాయుల నియామకాలు చేస్తున్నామని ప్రభుత్వం గర్వంగా ప్రకటిస్తున్నా క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు కాదు కదా కనీస స్థాయిలో కూడా లేకపోవడం దారుణం. ఇంకా 20 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. ప్రతి సంవత్సరం వేల మంది టీచర్ల పదవీ విరమణ జరుగుతుండగా వారి స్థానాల్లో తిరిగి నియామకాలు జరగడం లేదు. దీంతో విద్యార్థులకు ఎంతో అన్యాయం జరుగుతున్నది. అదే ప్రైవేటు వ్యవస్థలో లేదా కార్పొరేట్ పాఠశాలల్లో ఎవరైనా రాజీనామా చేసినా మరి ఏ ఇతర కారణాలకైనా పాఠశాలకు హాజరు కాకపోతే వారి స్థానంలో కొత్తగా టీచర్లను తక్షణమే నియమించుకుంటారు. తద్వారా విద్యార్థులు ఆ సబ్జెక్టులో వెనుకపడకుండా యాజమాన్యాలు జాగ్రత్త వహిస్తాయి.ప్రభుత్వాలు ఈవిషయమై తమ క్యాలెండర్ లేదా తమప్రణాళిక, రాబోయే ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని నియామకాలు చేస్తాయి. అయ్యవార్ల కోసం అమావాస్య ఆగదు. జరగవలసిన నష్టం అధికారులు అరికట్టలేరు. ఉచితంగా పుస్తకాలు అందజేసినా,యూనిఫామ్స్ ఇచ్చినా, మధ్యాహ్న భోజనం కల్పించినా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరగడంలేదు. అభ్యసన స్థాయిలు కూడా రోజు రోజుకు తీసికట్టుగానే ఉంటున్నాయి. వీటిలో చదివే విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు.



వారికి మరింత చేయూతనివ్వవలసిన బాధ్యత అందరి మీదఉంది. మొదట్లో సర్వశిక్ష అభియాన్, ఆ తర్వాత రాజీవ్ విద్యా మిషన్ ద్వారా చాలా బడులకు భవనాలు సమకూరినాయి. కానీ మరుగుదొడ్లు, మంచినీరు, విద్యుత్ సరఫరా నేడు అత్యవసరమైనాయి. ప్రభుత్వాలు ఎప్పుడు విద్య గురించి మాట్లాడినా ఒకాయన కంప్యూటర్ లిటరసీ, మరొకాయన డిజిటల్ ఎడ్యుకేషన్, ఇంకొకరు స్మార్ట్ బోర్డులు స్మార్ట్ తరగతి గదులు అంటూ ఊదరగొడుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాలేని పాఠశాలలు ఎన్నో ఉన్నాయి. వీటి గురించి ఎవరూ పట్టించుకోరు. డిజిటల్ విద్య గురించి పెద్ద పెద్ద కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకుంటున్నారు. మౌలిక వసతుల గురించి ఎట్టి ఎంఓయూలు ఉండవు. అంటే ఇవన్నీ కేవలంప్రచార ఆర్భాటాలు మాత్రమే అనేది స్పష్టం. ఇక మూడవ తరగతినుండి ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా కృత్రిమ మేధ నేర్పుతామంటున్నారు. ఎందుకు దానిపై ఇంత మోజు? కేవలం సాంకేతికత మీదనే ఆధారపడతారా? భవిష్యత్తులో సాంకేతికత అవసరబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి విద్యాశాఖ సిద్ధంగా ఉందా అనేది చర్చించుకోవాలి, సమీక్షించుకోవాలి. అందుకు తగిన వనరులను ఏర్పాటు చేసుకోవాలి. అదే నిజమైతే ఉపాధ్యాయ నియామకాలు ఎందుకుజరుపుతున్నట్లు? సిలబస్ పూర్తి చేయాల్సిన సమయంలో ఉపాధ్యాయులకు శిక్షణల శిక్ష ఎందుకు? మంచి విద్యార్హతలు కలిగివున్న ఉపాధ్యాయులు పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితి రోజురోజుకు విషమించడంపై తగిన సమీక్ష జరిగిదిద్దుబాటు చర్యలకు ఉపక్రమించాలి. రోబోలు తరగతి గదిని నియంత్రించలేవు. కంప్యూటర్లు పాఠం బోధించలేవు. అవి కేవలం బోధనోపకరణాలు మాత్రమేనని గుర్తించనంతకాలం మన విద్యా విధానం మెరుగుపడదు. సాంకేతికతను విచక్షణతో ఉపయోగించుకోవాలి. అంతేకానీ దానికి బానిస కాకూడదు. దానిపైనే పూర్తిగా ఆధారపడితే ఉపయోగం శూన్యం. సాంకేతిక పరిజ్ఞానం కేవలం సమాచార సేకరణకు సమీక్షలకు పనికి వస్తుంది కానీ తరగతి గదిలో ఉపాధ్యాయుడి బోధనను ప్రభావితం చేయలేదు. సాంకేతిక పరికరాల కొనుగోళ్ల మీద చేసే ఖర్చుపాఠశాలల్లో ప్రయోగశాలలు, గ్రంథాలయాలపై చేస్తే విద్యార్థులకు మరింత ప్రయోజనంచేకూరుతుంది. ఇక అనేక జిల్లాల్లో విద్యాశాఖ అధికారులు లేరు. మండల శాఖ అధికారి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. డైట్ కళాశాలలో అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవన్నీ పదోన్నతి ద్వారా నింపితే ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో ఉత్సాహంగా పనిచేసే అవకాశం ఉంది. పాఠశాలల పైన ఆజమాయిషి లోపించింది. తనిఖీలు జరగడం లేదు. వృత్యంతర శిక్షణలు మొక్కుబడిగా సాగుతున్నాయి. నూతన విద్యా విదానంలో చేరుతున్నామో లేదో స్పష్టం చేయకపోగా మనకు ఒక విలక్షణమైన విద్యా విధానాన్ని రూపొందించబోతున్నట్లు ప్రకటించి ఉపాధ్యాయ లోకాన్ని ప్రభుత్వం మరింత గందరగోళంలో పడవేయడం జరిగింది. బోధన ప్రభావవంతంగా జరగడంలేదని, అరకొరగా సాగుతున్నదని అధికారుల అభిప్రాయం. అందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఆశ్చర్యం కలిగిస్తాయి. 20 వేల పోస్టులు ఖాళీగా ఉండగా, ఉన్న వారిలో చాలామందిని తనిఖీల పేరుతో కమిటీల ఏర్పాటు చేసి వారిని బోధనకు దూరం చేస్తున్నారు. 168 కమిటీలు రాష్ట్రంలోని 16,474ప్రాథమిక పాఠశాలలో తనిఖీలుచేయాలట.అదేవిధంగా 300ప్రాథమిక ఉన్నత పాఠశాలల తనిఖీకి 35కమిటీలు, 4672 సెకండరీ పాఠశాలలకు 96 కమిటీలు తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ అయినాయి. ఈ కమిటీలలో ముగ్గురు లేదా నలుగురు ఉపాధ్యాయ సభ్యులుంటారు. ఈ కమిటీల ఏర్పాటులో జూనియర్లు కొన్నిచోట్ల సీనియర్ల బోధనను పరిశీలించడం, సలహాలు సూచనలు ఇచ్చి నివేదిక సమర్పించడం ఏమాత్రంఆమోదయోగ్యంకాదు. అసంబద్ధంగా ఉంటుంది. తనిఖీ కమిటీల ఏర్పాటుకై ఆసక్తి గల పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు, డైట్‌అధ్యాపకుల సేవలను వినియోగించుకుంటే పాఠశాలల్లో బోధనకుంటు పడదు. అందువల్ల కొంతమంది మనోభావాలు కూడా దెబ్బ తినవచ్చు. తనిఖీ చేసే ఉపాధ్యాయుల బోధనవారి సొంత బడులలో దెబ్బతింటుంది. అక్కడి విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది.బోధన క్రమం తప్పుతుంది. పర్యవేక్షణకు తనిఖీలకుతగిన ప్రత్యేక సిబ్బందిని నియమించుకోవడం శ్రేయస్కరం. ప్రభుత్వపాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉచితరవాణా సౌకర్యంకల్పించాలి.గతంలో మాదిరిగా అల్పాహార పథకం మళ్లీ ప్రవేశపెట్టాలి. వారికి,వారి తల్లిదండ్రులకు ప్రభుత్వపరంగా అనేకరకాలైన ప్రోత్సాహకాలు కల్పించాలి. సాధ్యమైతే ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ఉద్యోగాలలో కూడా రిజర్వేషన్ కల్పించవచ్చు. విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి. ఉపాధ్యాయులను పూర్తిగా బోధనకు పరిమితం చేయాలి. ●

# అప్పులతోనే అభివృద్ధి.. ఆనందమెలా?

ప్రసాద రావు

ఒకప్పుడు అప్పు అంటే భయం. నేడు ప్రియంగా మారింది అంటే అతిశయోక్తికాదు. దేశ జి.డి.పి 2023 24లో 173.82 లక్షల కోట్లు కాగా, దాదాపు దీంట్లో సగ సమానమైన మొత్తం అప్పులు రూపంలోవివిధ బ్యాంకులు, వాణిజ్య సంస్థలు, ఫైనాన్స్ సంస్థలు నుంచి మనదేశ ప్రజలు వ్యక్తిగతంగా అప్పులు తీసుకున్నట్లు కేంద్ర గణాంక శాఖ నివేదిక పేర్కొంది. ఈ అప్పుల్లో మన తెలుగు రాష్ట్రాలు మొదటి రెండు స్థానాల్లో నిలువుగా,ఒక అడుగు ముందుకేసి ఆంధ్రప్రదేశ్ 43.7 శాతంతో మొదటి వరుసలో నిలబడింది. రెండో స్థానంలో 37.2 శాతంతో తెలంగాణా ఉంది. పూర్వం అనగా ఒక రెండు దశాబ్దాల క్రితం వరకూ, డబ్బులు ఉంటేనే ఏవస్తువు అయినా కొనడం, ఇల్లు కట్టుకోవడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగేది. అయితే ఇటీవల కాలంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకున్న ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు వచ్చే ఆదాయం కన్నా ఎక్కువ ఖర్చు చేయడానికి అలవాటు పడ్డారు. దీనికి తోడు, బ్యాంకులు, ఇతర ఫైనాన్స్ సంస్థలు అప్పులు ఇవ్వడానికి ముందుకు వచ్చాయి. ఇక ప్రైవేటు బ్యాంకులు, సంస్థలు నియమనిబంధనలు సరళీకృతం చేసి మరీ ఇంటి వద్దకే అప్పులు ఇచ్చే సదావకాశం కల్పించాయి. ఆన్లైన్ సిస్టం ద్వారా, వ్యక్తిగత గ్యారంటీ ద్వారా ఋణాలు ఇవ్వడం ద్వారా అప్పులేని వ్యక్తి లేడు అన్నట్లు అయిపోయింది. గృహాలు, కార్లు, స్థలాలు, పొలాలు, గ్రహోపకరణాలు, గోల్డ్ వంటివి కొనడానికి సుముఖంగా ఉంటే చాలు.ఋణాలు సులభంగా అందిస్తున్నారు. కొంతమంది వాస్తవంగా ఈ ఋణాలు ద్వారా అభివృద్ధి చెందుతుంటే, మరెందరో ఋణగ్రస్థులుగా మారిపోతున్నారు. ఆదాయానికి మించి అప్పులు చేయడంతో చాలా మంది ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారు. ఇక పెళ్ళిల్లు, బర్తడే వేడుకలు, ఇంట్లో జరిగే అనేక వేడుకలు, విందులు వినోదాలు కోసం అప్పులు చేయడంతో చాలా కుటుంబాల్లో చీకటి అలుముకుంటున్న పరిస్థితి. 'క్రెడిట్ కార్డు' అందుబాటులోకి రావడంతో ఎక్కువ మంది అనవసరమైన ఖర్చులు చేయడం జరుగుతుంది. ఇక జీవితం అంతా అప్పులు, వడ్డీలు కట్టడం సరిపోతుంది. ఆన్లైన్ షాపింగ్, అమెజాన్, ఫ్లిప్ కార్ట్, మీసో, జొమోటో, స్విగ్గీ, బ్లింకిట్ ఇలా వివిధ రకాల సంస్థలు ఆన్లైన్ ద్వారా వస్తువులు, సరుకులు ఇంటి వద్దకే అందిస్తుంటే, చాలా మంది సుఖజీవులుగా మారి అనవసరమైన ఖర్చులు చేయడం జరుగుతుంది. అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. తద్వారా ఆర్థికంగా, ఆరోగ్య పరంగా నశిస్తున్న పరిస్థితి. " వినిమయతత్వం ( కన్జురిజం) నిత్యజీవితంలో భాగం అయింది. దీంతో ఎంత సంపాదించినా, సరిపోని పరిస్థితి నెలకొంది. విలాసాలు, వినోదాలు, పార్టీలు, గెట్ టుగెదర్, వీకెండ్ పార్టీలు, రకరకాల టూరిజం పర్యటనలు చేస్తూ అనవసరమైన ఖర్చులతో అప్పుల ఊబిలో చిక్కుకుంటున్న పరిస్థితి. మరోవైపు పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్, డి మార్ట్, రిలయన్స్, విజేత, మోర్, విశాల్, డిపార్ట్మెంట్ స్టోర్స్, వస్త్ర వ్యాపార సంస్థలు, లూలు మాల్స్, రెడిమేడ్ వస్త్రాలు,అలంకరణలు, లగ్జరీ బైక్,కార్లు, పెర్ఫ్యూమ్ అందుబాటులోకి రావడంతో అవసరానికి మించి కొనడం,అన్నిటికీ మించి ' సెల్‌ఫోన్లు, టీ.వీలు, ఫ్రిజ్, ఏ.సిలు' ఇలా అనేక వస్తువులపై ఆకర్షణ ఏర్పడి, ఆదాయంతో సంబంధం లేకుండా ఖర్చు చేసికొనడంతో దాదాపు అన్ని కుటుంబాలు అప్పులు ఊబిలో కూరుకు పోతున్నారు. ఉత్తరాది రాష్ట్రాల కంటే దక్షిణాది రాష్ట్రాల ప్రజలు అప్పుల్లో మునిగి తేలుతున్న వైనం పట్టణ ప్రజలు కంటే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువ అప్పుల్లో ఉన్నట్లు సర్వేతెలిపింది. 'జెన్‌జెడ్‌యువత, ప్రజలు' అప్పుల్లో ఎక్కువగా ఉంటున్నారు. వివిధ రకాల లగ్జరీ అలవాట్లు కలిగి ఉండటం వల్ల అప్పులు కుప్పలుగా చేయడం జరుగుతుంది. మరి కొందరు'స్టాక్ మార్కెట్'లో పెట్టుబడులు పెట్టేందుకు అప్పులు చేసిమరీ పెట్టుబడి పెడుతున్న పరిస్థితి.. ఆన్లైన్ గేమ్స్, విలాసవంతమైన ఇళ్ల నిర్మాణాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారం, విలాసవంతమైన జీవితం కోసం ఆదాయానికి మించి ఖర్చు చేయడం, అప్పులు చేయడంతో జీవితాన్ని నరకప్రాయం చేసుకోవడం జరుగుతుంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో అప్పు తక్కువ ఉన్న ప్రజలు ఎక్కువగా ఉండుట గమనించదగిన విషయం. ●

# ప్రజాస్వామ్య ప్రగతికి ప్రశ్నలే పట్టుకొమ్మలు

మేకిరి దామోదర్

సత్యం, అసత్యం మధ్య తేడా మసకబారిన యుగంలో మన ఆలోచన స్వేచ్ఛే అత్యంత విలువైనదిగా మారింది. అబద్ధాలకు శబ్దం ఎక్కువ, కానీ సత్యానికి శక్తి అపారమని తెలుసుకునే బుద్ధి అవసరం. ప్రజాస్వామ్యం కేవలం ఓటు వేయడమే కాదు, ప్రశ్నించే హక్కును వినియోగించడం కూడా. మన ఆలోచనా స్వాతంత్ర్యం క్షీణిస్తే, ప్రజాస్వామ్యం శ్వాస ఆగిపోతుంది. ప్రస్తుత కాలంలో మనం సత్యానంతర సమాజంలో జీవిస్తున్నాం. రాజకీయ, సాంస్కృతిక, చారిత్రక వక్రీకరణలు దైనందిన జీవితంలో మమేకమైపోతున్నాయి. నకిలీ వార్తలు, అబద్ధాలు, పాక్షిక వాస్తవాలు ఇప్పుడు సమాచారం కంటే వేగంగా వ్యాపిస్తున్నాయి. ఒకప్పుడు దౌర్జన్యాలు దైవలీలల పేరుతో జరిగేవి; ఇప్పుడు అవే 'ఇదే మీకు మంచిది" అంటూ సాంకేతిక ముసుగులో సోషల్ మీడియా ద్వారా ప్రజల మనసుల్లోకి చొరబడుతున్నాయి. ప్రశ్నించని సమాజం మౌనంలో మునిగిపోతుంది. ఆ మౌనం మన ఆలోచనా శక్తిని మంటించిన మంటల్లా దహిస్తుంది. సగటు మనిషి స్వతంత్రంగా ఆలోచించే, వాస్తవాలను విచారించే సామర్థ్యాన్ని కోల్పోతున్నాడు. హేతుబద్ధతకు బదులు భావోద్వేగాలు, శాస్త్రీయ దృష్టికి బదులు ఆరాధనాత్మక దృష్టి చోటు దక్కుతోంది. ఫలితంగా, విలువల వ్యవస్థ పతనమవుతోంది. నీతి, నిజాయితీ, మర్యాదలు అన్నవి ఇప్పుడు ప్రదర్శనాత్మక పదాలుగా మారాయి. సత్యానికి విలువ లేని దేశంలో సత్యవంతుడు సులభంగా దోషిగా మారుతాడు. ఇలాంటి స్థితినే పాశ్చాత్య సమాజంలో 'పోస్ట్ ట్రూత్" అని పిలుస్తారు. ఇక్కడ వాస్తవాల కంటే వ్యక్తిగత నమ్మకాలు, భావోద్వేగాలే ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేస్తాయి. నకిలీ వార్తల ప్రభావం వల్ల ప్రజలు తమకు నచ్చినది నిజమని నమ్ముతున్నారు. వాస్తవాలను నిర్లక్ష్యం చేయడం అలవాటైపోతోంది. ఫలితంగా సమాజంలో తప్పుడు సమాచారమే 'ప్రజాజ్ఞానం'గా మారుతోంది. సోషల్ మీడియా వేదికలపై అబద్ధాలకు లైకులు ఎక్కువ, సత్యానికి నిశ్శబ్దం ఎక్కువ. ఆ పరిస్థితి ప్రజాస్వామ్యాన్ని సున్నితంగా, కానీ ఘోరంగా దెబ్బ తీస్తోంది. ప్రశ్నే ప్రగతికి పునాది. ఏ వైజ్ఞానిక ఆవిష్కరణైనా, సామాజిక సంస్కరణైనా, ఆధ్యాత్మిక అన్వేషణైనా ఒక ప్రశ్నతోనే మొదలవుతుంది. కానీ ఆధునిక సమాజంలో విమర్శనాత్మక ఆలోచన శక్తి తగ్గిపోతోంది. విశ్లేషణకు బదులు నమ్మకాలు, విచారణకు బదులు మూస భావాలు, ఆలోచనకు బదులు వ్యక్తి ఆరాధన పెరుగుతోంది.



విమర్శను విరోధంగా చూడటం, భిన్నాభిప్రాయాలను ద్రోహంగా పరిగణించడం - ఇవి ప్రమాదకరమైన ధోరణులు. ప్రభుత్వాల నుండి మీడియా వరకు అన్నీ భావోద్వేగాల ఆధారంగా నడుస్తున్నట్లున్నాయి. సమాచార హక్కు కోసం పోరాడిన ఉద్యమకారులపై దాడులు, వారి హత్యలు - ఇవన్నీ ప్రజాస్వామ్యపు ఆత్మను గాయపరుస్తున్న దృశ్యాలు. సోషల్ మీడియా, యూట్యూబ్, ఫేక్‌న్యూస్ ఛానెల్స్ వల్ల ప్రజల్లో ఆలోచనకంటే ప్రతిస్పందన వేగం పెరిగింది. ఆలోచన తగ్గి,ఆక్రోశం పెరిగింది. భిన్న అభిప్రాయాలపై అసహనం రోజురోజుకూ పెరుగుతోంది. 'నేను అనుకున్నదే సత్యం' అనే భావం మన సామాజిక సంభాషణలను విషపూరితం చేస్తోంది. రాజకీయాల్లో వ్యక్తి పూజ పరాకాష్టకు చేరింది.నాయకుడు తప్పుడు నిర్ణయం తీసుకున్నా, ఆయన అభిమానులు దానిని సమర్థించడమే కాదు, దానిని సత్యంగా నిలబెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. విధానాలపై విమర్శలు చేయడం ప్రమాదకరమని భావించే వాతావరణం నెలకొంది. ఈధోరణి ప్రజాస్వామ్య ఆత్మను మెల్లగా హరింపచేస్తోంది. విద్యా వ్యవస్థ కూడా విచారణాత్మక దృష్టిని పెంపొందించడంలో విఫలమవుతోంది.ఎలా ఆలోచించాలి? అన్న ప్రశ్నను ప్రాధాన్యంగా బోధించాల్సిన చోట, కేవలం మార్కులు సాధించే విద్యకే ప్రాధాన్యం ఇచ్చింది. ఐన్‌స్టీన్ చెప్పినట్లుగా విద్య అంటే విషయాలు తెలుసుకోవడం కాదు, ఆలోచించడం నేర్చుకోవడం. అందుకే పాఠశాలల నుంచే 'క్రిటికల్ థింకింగ్" అనే అంశాన్ని బోధించాలి.పిల్లలు ప్రశ్నించడానికి, విశ్లేషించడానికి, వాస్తవాలను పరిశీలించడానికి ప్రోత్సహించాలి. మూఢనమ్మకాల నిరోధక చట్టాలు, సోషల్ మీడియా నియంత్రణ చట్టాలు వంటి సంస్కరణలు కూడా అవసరం. సమాజంలో ఆలోచనాత్మక దిశను బలోపేతం చేయడం అత్యవసరం. సత్యం కోసం నిలబడే ధైర్యం ప్రజాస్వామ్యానికి ఇప్పుడు అనువార్యం. 2+2=5" అని బలవంతం చేసే ఉపాధ్యాయుడి ముందు నిలబడి 'అది నాలుగు" అని రాసే విద్యార్థి ధైర్యం అదే విమర్శనాత్మక ఆలోచన జీవచిహ్నం.నియంతృత్వం తుపాకీతో భయపెట్టినా, సత్యం కోసం లేచిన ఆ విద్యార్థి మనసు ప్రతి మనిషిలో ఉండాలి. ఆ ధైర్యం సత్యానికి, ప్రజాస్వామ్యానికి ఆధారం. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించని మనిషి ఓ నిష్క్రియ పౌరుడుమాత్రమే. ఆలోచించని విద్యార్థి భవిష్యత్తుకే ప్రమాదం. విమర్శించని మేధావి జాతి దురదృష్టం. ప్రజాస్వామ్యం అంటే కేవలం పాలకులను ఎంచుకోవడం కాదు, వారి పనిని ప్రశ్నించడం, విశ్లేషించడం, తప్పు అయితే సరిదిద్దమని చెప్పడం కూడా పౌరుని బాధ్యత. సత్యాన్ని తెలుసుకోవడమే కాదు, దాన్ని నిలబెట్టే ధైర్యం చూపడమే ప్రజాస్వామ్యానికి అసలైన గౌరవం. మన సమాజం ప్రగతిపథంలో కొనసాగాలంటే విమర్శనాత్మక ఆలోచన సజీవంగా ఉండాలి. ఎందుకంటే ప్రజాస్వామ్యానికి, ప్రగతికి ప్రశ్నలే పట్టుకొమ్మలు, ఆలోచనే దారి చూపులు, సత్యమే శాశ్వతం. ●

Main tab page 111_Main tab page 111.qxd 10/29/2025 11:31 PM Page 1



## అందుల పాఠశాలకు రిలయబుల్ ట్రస్ట్ చేయూత

**ఒంగోలు, ప్రభాతవార్త**




ఒంగోలు పట్టణం అంధులకు ప్రత్యేక ప్రతిభాపాటవాలు ఉంటాయని వారి పునరావాసానికి తమ వంతు చేయూతనందిస్తామని రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి తెలిపారు. ఒంగోలు పట్టణంలో నిర్వహిస్తున్న గుడ్ న్యూస్ అందుల పాఠశాల లోని చిన్నారులకు రూ.ఒక రెండు లక్షల విలువైన నిత్యావసర సరుకులను చిన్నారులకు ఆయన చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. రవి మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలని, అవసరం ఉన్నవారికి సహాయం అందించాలని రిలయబుల్ ట్రస్టును ప్రారంభించామని తెలిపారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి, మానసిక దివ్యాంగుల, కుష్టు బాధితుల వేదన తీర్చేందుకు, మహిళల స్వయం ఉపాధికి రిలయబుల్ ట్రస్టు సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఒంగోలు పట్టణంలో అందుల పాఠశాలను నిర్వహిస్తున్న మోహన్‌రావుని ఆయన అభినందించారు.

## కొత్తపట్నం నుండి ఒంగోలు రాకపోకల బంద్

**కొత్తపట్నం, అక్టోబర్ 29 ప్రభాతవార్త**



కొత్తపట్నం నుండి ఒంగోలు పోవడానికి అల్లూరు పంట పొలాల్లో నీరు ఎక్కువై తారు రోడ్డు పైకి ఉధృతంగా ప్రవహిస్తుండగా అలాగే చింతల దాటిన తర్వాత టిక్కో ఇళ్ల వద్ద, నక్కల రాణమ్మ కాలనీ నుండి సుమారు కొప్పోలు వరకు రోడ్డుపై ఉధృతంగా నీరు ప్రవస్తున్న కారణంగా కొత్తపట్నం మండల స్పెషల్ ఆఫీసర్ టీ నారాయణ, తాసిల్దార్ కే శాంతి రాకపోకలను ఆపినట్లు తెలియజేశారు. అలాగే జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ట్రాక్టర్ సహాయం తోటి పరిస్థితిని పరిశీలించారు. అలాగే మండలంలో మోటుమాల నుండి ఒంగోలు పోవు మార్గమధ్యంలో రోడ్డుకు గండి పడటంతో రాకపోకలు నిలిచిపోయి, ఆర్ అండ్ బి అధికారులు దీనిపై సత్వరమే పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు. కొత్తపట్నం పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న ఎస్సీల మాగాని పొలాలు పూర్తిగా మొత్తం నీటముగాయి. మండలంలో మండలంలో నీట మునిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి సోమిరెడ్డి జెసి దృష్టికి తీసుకువెళ్లటం జరిగింది.

## మొంథా తుఫాన్‌తో కొండపి దిగ్భంధం

**- సహాయక సిబ్బంది ఏర్పాటు - నేటి ఉధృతి వాగుల వద్ద కాపలా ఏర్పాటు**

**కొండపి, ప్రభాతవార్త**



మొంథా తుఫాన్ ప్రభావంతో కొండపి మండలానికి వాహన రాకపోకలు నిలిచిపోయాయి.కొండపి మండలంలో ఉన్న మూషి అట్లేరు పలు వ్యవసాయ కాలువల ద్వారా వర్షపు నీటి ఉధృతి పెరగడంతో దాదాపు వాహన రాకపోకలు నిలిచిపోయాయి.తుఫాను ప్రభావంతో దాదాపు 30 గంటల పాటు ఏకధాటిగా వర్షం కురవడంతో మండలంలో మొత్తం తడిసి ముద్దయింది. గ్రామాల్లో పంట పొలాల్లో భారీగా వర్షపు నీరు చేరి కాలవలు పంట కాలువలు పొంగి పోరిలాయ్ దీని కారణంగా మండలానికి వచ్చే రహదారులన్నీ దాదాపుగా మూత పడిపోయాయి. మద్దలూరు రోడ్ అనకర్లపూడి వద్ద, పొదిలి రోడ్లో ఉన్న చిన్నకాండ్లకుంట వద్ద అట్లేరు వద్ద, టంగుటూరు రోడ్‌లో పెరిదేపి వద్ద నీటి ఉధృతికి వాహన రాకపోకలతో నిలిచిపోయాయి. ఎమ్మార్వో శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బందిని సచివాలయ సిబ్బందిని ఏర్పాటు చేశారు. సీఐ సోమశేఖర్



ఎస్సై ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయా నీటి ఉధృతి ఉన్న వాగుల వద్ద పోలీసు వారిని కాపుల ఏర్పాటు చేశారు. పొగ నారు పొలాల్లో పనిచేస్తున్న రాజమండ్రి కూలీలను తాసిల్దార్ ఆధ్వర్యంలో చూడాలని పునరావాస కేంద్రాలకు తరలించారు రాజమండ్రి కూలీలు గత రెండు రోజులుగా మూషి ఏరు పొంగి పార్లటంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఎస్‌డిఆర్ఎఫ్ బృందాన్ని రప్పించి వారి ద్వారా దాదాపు 100మంది కూలీలను మైదాన ప్రాంతంలోని చేర్చి చోడవరం లోని పునరావాస కేంద్రానికి తరలించారు. రైతు సేవ కేంద్రం లో వారికి పునరావాసం ఏర్పాటు చేసి వారికి ఆహారంతో పాటు సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

## వరద బాధితుల టిడిపి నేత రాజు అన్నదానం


**సంతనూతలపాడు, అక్టోబర్ 29.ప్రభాతవార్త**



తుఫాను ను దృష్టిలో పెట్టుకొని సంతనూతలపాడు హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బుధవారం రాత్రి బాధితులకు దాత జిల్లా టిడిపి నాయకులు కుంచాల రాజు అందించిన అన్నదాన వేడుకలను మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. శ్రీహరి ప్రారంభించారు. బాధితులకు స్పెషలాఫీసర్ పి. శ్రీహరి, ఎంపీడీవో.డి.సురేష్ బాబు, తాహ సిల్దార్ ఎస్.ఎల్. నారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎన్. ప్రతాప్ కుమార్ లు ఈ సందర్భంగా భోజనాన్ని వడ్డించారు. వరద బాధితులకు స్వచ్ఛందంగా అన్నదానం వేడుకలను నిర్వహించిన దాత సంతనూతలపాడు మండలం పి. తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన జిల్లా టిడిపి నాయకులు కుంచాల రాజు సేవలపై స్పెషలాఫీసర్ శ్రీహరి, ఎంపీడీవో సురేష్ బాబు, తాహ సిల్దార్ నారాయణరెడ్డి, కార్యదర్శి ప్రతాప్ కుమార్ తదితరులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ స్ఫూర్తితో తాను సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు దాత జిల్లా టిడిపి నాయకులు కుంచాల రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ తేజ్, వీఆర్వోలు దాసరి శ్రీనివాసులు ఏం. మరియ కుమార్, ,మండల టిడిపి మహిళ విభ్యాగ అధ్యక్షురాలు ఎన్.మాధవి లత, టిడిపి మహిళా నేత కొత్తపల్లి పద్మ, టిడిపి తక్కెళ్ళపాడు నాయకులు దాసరి విజయ్, కొల్లి లక్ష్మీనారాయణ, సర్వేపల్లి శీను, దాసరి శివ, కొల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వైస్ ఎంపీపీ గంగయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి

**పెద్దారవీడు, ప్రభాతవార్త**



పెద్దారవీడు మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు, సానికవరం ఎంపీటీసీ పోటు కుమారి భర్త గంగయ్యను ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ బుధవారం పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గంగయ్య తీవ్ర గాయాలకు గుర య్యాడు. శస్త్ర చికిత్స చేయించుకున్న గంగయ్య స్వగ్రామమైన సానికవరంలో విశ్రాంతి తీసుకుం టున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సానికరంలోని గంగయ్య ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్యం కుదుట పడేంతవరకు విశ్రాంతి తీసుకోవాలని, ఎటువంటి నిర్లక్ష్యం చేయరాదని గంగయ్యకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం గ్రామ నాయకులతో కొద్దిసేపు ముచ్చటించారు.గ్రామ పరిస్థితులను చర్చించారు. ఒక్కొక్కరిని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్ల పంపిణీ

**చీమకుర్తి, అక్టోబరు 29, ప్రభాతవార్త**



తుఫాను ప్రభావిత ప్రాంతాలలోని పేదలకు శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు.చీమకుర్తి మండలం రామతీర్థం లోని రామతీర్థం క్యాంప్ కాలనీలో శివం పౌండేషన్ వారి ఆధ్వర్యంలో వందమంది పేద కుటుంబాలకు చీమకుర్తి తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య చేతుల మీదుగా దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వరద నీరు చేరిన పేదల గుడిసెలను పరిశీలించి, వారికి ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయం గురించి వరద బాధితులను అడిగి తెలుసుకున్నారు. శివం ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఫౌండర్ గొల్లపూడి శ్రీహరిని తహసిల్దార్ అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఎల్ పురం గ్రామ తెలుగు టిడిపి అధ్యక్షులు పమిడి శ్రీనివాసరావు, వై శేఖర్, ఎన్ రామారావు, ఎం శ్రీనివాసరావు,నాగరాజు, హరి, తిరుమల, సలీం సుధీర్,కాసియా,మహిళలు,వృద్ధులు పాల్గొన్నారు.

## పలతోటి జగదీష్‌కు మంత్రి గొట్టిపాటి నివాళి

**కొరిశపాడు, అక్టోబర్ 29, ప్రభాతవార్త**



మండలంలోని పి. గుడిపాడు గ్రామానికి చెందిన పల తోటి జగదీష్ హార్ట్ ఎటాక్‌తో బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ పి. గుడిపాడు గ్రామానికి వెళ్లి, మరణించిన జగదీష్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## పేర్నమిట్ట చెరువు నీటిని పరిశీలించిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు

**సంతనూతలపాడు, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం పేర్ణమిట్ట చెరువు అలుగు భారీ మరోపక్క గట్టు తెగి ముమ్మరంగా ఒంగోలు కర్నూల్‌కి రహదారికి చేరు కొనడంతో బుధవారం నాడు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు రెడ్డిపాలెం సమీపంలో గల ఆయా వర్షపు నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. డివైడర్ ను జెసిబి ద్వారా బ్రేక్ చేయించి నీటిని కింద వైపుకు మళ్లింప చేయించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీస్ సిబ్బంది బందోబస్తు చేపట్టాలని ఎస్పీ హర్షవర్ధన్ రోజు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు, ఒంగోల్ తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, ఎస్బి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, తాలూకా సబ్ ఇన్స్పెక్టర్ ఫిరోజ్, పోలీస్ సిబ్బంది పాల్గొని నీటి ప్రవాహం చర్యలు చేపట్టారు.

# జిల్లాపై మొంథా తుఫాన్ తీవ్ర ప్రభావం

- జిల్లా వ్యాప్తంగా రాకపోకలు బంద్
- నీటి మునిగిన పంటలు..
- ఒంగోలు నగరం నీటిమయం
- పర్యటించిన మంత్రి, కలెక్టర్

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలు నగరంపై మొంథా తుఫాన్ తీవ్ర ప్రభావం చూపింది. బీకర గాలులకు పెద్ద సంఖ్యలో చెట్లు పడిపోయాయి. రోజంతా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. జలాశయాలు, నిండుకుండలా మారాయి. దీని ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండగా జనజీవనం స్తంభించిపోయింది. పలు ప్రాంతాల్లో చెట్లు నేలకు వరిగాయి. దూరప్రాంతాల్లో సముద్రం సుమారు 100 నుండి 150 మీటర్ల మేర ముందుకు వచ్చింది. కెరటాలు ఎగిసిపడడంతో అధికారులు స్థానికులను అప్రమత్తం చేశారు.గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జిల్లా యంత్రాంగం రౌండ్ ది క్లాక్ పని చేసి తుఫాన్ ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడంతో పాటు ప్రాణ ఆస్తి నష్టాన్ని నివారించడం జరిగిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో ఒంగోలు నగరంలోని జవహర్ నవోదయ విద్యాలయం తరగతి గదులు, వంట రూములు నీట మునగడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతుండటంతో బుధవారం ఉదయం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్‌కే రియాజ్, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరావు, అధికారులతో కలిసి విద్యాలయంను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో విద్యాలయం సిబ్బందితో మాట్లాడి పరిస్థితులను తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు తాగునీరు, భోజన వసతులు చేపట్టాలని అధికారులను ఆదేశించడమైంది. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అంతా కష్టపడటం వలన ప్రాణ ఆస్తి నష్టాన్ని నివారించడం జరిగిందన్నారు. తుఫాన్ సమయంలో ఇద్దరు ముగ్గురును రిస్కు చేసి కాపాడటం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని ట్యాంకులు నిండి ఉన్నాయని, ఎక్కడైనా ట్యాంకులు గండ్లు పడే పరిస్థితి ఉన్నప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. తుఫాన్‌కు ముందే మన జిల్లాలో భారీ వర్షాలు కురవడంతో తుఫాన్ నేపథ్యంలో కురిసిన వర్షాలు వలన వర్షాలు భూమిలో ఇంకే పరిస్థితి లేక ఎక్కడికక్కడే లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు స్టాగ్నేషన్ కావడం జరిగిందన్నారు. జిల్లాయంత్రాంగం నిలిచిపోయిన వర్షం నీటిని ఈ రోజు సాయంత్రానికి క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పంట నష్టం అంచనాల నివేదికను కూడా తయారు చేయడం జరుగుతుందన్నారు. ఇంతటి విపత్తులో ప్రాణ నష్టాన్ని నివారించినందుకు జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్నీ శాఖల సిబ్బంది సమన్వయంతో క్షేత్ర స్థాయిలో ఉండి తుఫాన్ ప్రభావ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. జిల్లాలోతుఫాన్ ప్రభావం వలన భారీ వర్షాలు కురిశాయన్నారు. పరిస్థితిని గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. నీట మునిగిన ప్రాంతాల్లో అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ వర్షం నీటిని క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో మిత్తం 70 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి సుమారు 4వేల మంది లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ తుఫాన్ నేపథ్యంలో ఒంగోలు నగరంలో చాలా కాలనీలు వర్షం నీటి మునగడం జరిగిందని, ఆ నీటిని త్వరగా క్లియర్ చేసేలా మున్సిపల్ అధికారులు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా త్వరితగతిన నీటిని తొలగించే ఏర్పాట్లు జరుగుతున్నావన్నారు. పారిశుధ్య కార్యక్రమంపై కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. అనంతరం మంత్రి ప్రభుత్వ గిరిజన కళాశాల బాలుర వసతి గృహంను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. మంత్రి వెంట మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అద్దంకిలో ఇరువురు వృద్దులు మృతి - పలువురు పరామర్శ

**అద్దంకి, ఆక్టోబరు 28, ప్రభాతవార్త**




అద్దంకి పట్టణంలోని 20వ వార్డు ఎన్‌టిఆర్ నగర్‌లో మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్ర చలిగాలుల నేపథ్యంలో మంగళవారం రాత్రి ఇరువురు వృద్ధులు చనిపోయారు. వీరిలో రేకూనార్ లక్ష్మి (66), మరో వృద్దుడు హనుమంతరావు మృతిచెందారు. వీరిని పలువురు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు.







# గుండ్లకమ్మ ప్రాజెక్టుకు వరద ఉధృతి

- గేట్లు ఎత్తివేత
- పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే




**అద్దంకి, అక్టోబరు 28, ప్రభాతవార్త**

గుంగ్లకమ్మ ప్రాజెక్టుకు వరద నీరు పోటెత్తింది. మొంథా తుఫాన్ ప్రభావంతో గుండ్లకమ్మ ప్రాజెక్టులో నీటి ఉధృతి పెరగడంతో అప్రమత్తమైన ప్రాజెక్టు అధికారులు, జిల్లా కలెక్టర్, దృష్టికి సమాచారాన్ని అందించారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు, సంతనూతల పాడు శాసన సభ్యులు విజయకుమార్‌తోపాటు ప్రాజెక్టు అధికారులు, జిల్లా ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, బుధవాం సాయంత్రం ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. అటు ఇరిగేషన్, ఇటు ప్రాజెక్టు అధికారులతో జిల్లా కలెక్టర్ రాజాబాబు సమీక్షించి, వరదనీటి పరిస్థితని అంచనా వేసుకొని, ప్రాజెక్టు గేట్లను ఎత్తి, నీటిని దిగువకు విడదల చేయాలని ఆదేశించారు. ఈ నేపద్యంలో ప్రాజెక్టులోని నీటిని దిగువకు విడదలచేసే విషయంలో నదికి ఇరువైపులా వున్న గ్రామాల ప్రజలను కూడ యంత్రాంగం అప్రమత్తం చేసింది. దాదాపు 80వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడదల అవుతున్నట్లు అంచనా వేశారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని అంచనా వేయాలని జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారులను అదేశించారు. ఉదయం నుండే ప్రాజెక్టు అధికారులు గుండ్లకమ్మ ప్రాజెక్టుకు ఎగువ నుండి తుఫాన్ ప్రభావంతో వస్తున్న వదరనీటిని అంచనావేస్తూ జిల్లా కలెక్టర్‌కు సమాచారాన్ని ఇచ్చారు. కలెక్టర్‌తోపాటు స్థానిక శాసనసభ్యులు, జెసి, డిఆర్ఒ, ఇరిగేషన్ అధికారులతోపాటు జిల్లా యంత్రాంగం అంతా స్థానిక నేతలు, ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు.

# తుఫాన్ ప్రభావంపై సమీక్షించిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి

**అద్దంకి, అక్టోబర్ 29, ప్రభాతవార్త**



మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం రాత్రి అద్దంకి మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తుఫాన్ కారణంగా జరిగిన నష్టం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, డ్రైనేజ్ , తాగునీటి సమస్యలపై అధికారుల నుండి, ఆయన సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గే వరకు మున్సిపల్, విద్యుత్, పబ్లిక్ హెల్త్, పంచాయతీరాజ్ శాఖలు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "ప్రజల భద్రత, సౌకర్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన సేవలను తక్షణమే పునరుద్ధరించాలి" అని అన్నారు.

# ఒంగోలు నగరంలో ఎమ్మెల్యే దామచర్ల సుడిగాలి పర్యటన

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలు నగరంలోని మెంథా తుఫాన్ వరద ప్రవాహ ప్రాంతాలల్లో జనార్ధన్ పర్యటించారు. ముందుగా జవహర్ నవోదయ స్కూల్ పూర్తిగా వరద నీరుతో నిండిపోవడంతో అక్కడ విద్యార్థులను సెలవలు మీద పంపి నీరు బయటకి పోయేలా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వారికి కావల్సిన అల్పాహారం స్వయంగా ఏర్పాటు చేయడం జరిగినది. సౌత్ బైపాస్ రోడ్డు లోని మురుగునీరు కాలవ ప్రగతి భవన్ నందు జేసీల సహాయంతో అడ్డంకులు తొలిగించేలా అధికారులకు ఆదేశించారు. పెళ్లూరు చెరువు నందు పర్యటించి యన్‌హెచ్-16 మీదకు వరద నీరు రాకుండా చర్యలు తీసుకోవాలి అన్ని నేషనల్ హైవే అధికారులకు సూచించారు. ఒంగోలు నగరంలోని పాపా కాలని, బలరాం కాలనీ నందు పోతు రాజు కాలవ భాదితులను శిబరం నందు పరామర్శించి వారికి అందరకీ ఆహ్నర అందేలా అధికారులను ఆదేశించారు. కేశరాజుగుంట, వెంకటేశ్వర కాలని, సుజాత నగర్, శ్రీరాం కాలని నందు వరద ప్రవాహాని పరిశీలించి భాదితులను పరామర్శించారు. సత్యనారాయణ పురం నందు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి భాదితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుజాత, కమీషనర్ వెంకటేశ్వరావు, ఏయంసి చైర్మన్ వెంకట్రావు, నగర అధ్యక్షులు బందారు మదన్, క్లస్టర్ ఇంచార్జిలు, నాయకులు, అధికారులు పాలొన్నారు.



## చదివింది పది.. వసూళ్లు 400 కోట్లు

**ఒంగోలు, ప్రభాతవార్త**

చదివించి పదో తరగతి కానీ ట్రేడింగ్ పేరుతో సొంతంగా కంపెనీలు పెట్టేసి డిపాజిటర్ల వద్ద వందల కోట్లతో మోసగించాడు. పెట్టుబడి పెట్టేవారిని ఏజెంట్లను నమ్మించేందుకు విదేశీ ట్రిప్పులు. ఐదు నక్షత్రాల హోటల్‌లో బస, భారీగా ఫంక్షన్లు చేశాడు. వెరసి రూ.400 కోట్లు డిపాజిట్లు వసూళ్లు చేశాడు. విలాస జీవితం గాడితప్పడంతో డప్పులు సర్దుబాటు చేయలేక చేతులెత్తేశాడు. విజయవాడ కేంద్రంగా నాలుగు నెలల కిందట తేలిన ఆద్వీక ట్రేడింగ్ మోసం దర్యాప్తు కొలిక్కి వచ్చింది. సోమవారం హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు ఏజెంట్ల నివాసాల్లో సోదాలు చేశాయి. సంస్థ యజమాని ఆదిత్య అతని సుజాత, మరో 8 మంది ఏజెంట్ల అరెస్టు వివరాలను ఒకటి రెండు రోజుల్లో వెల్లడించనున్నారు. ఏలూరు జిల్లాకు చెందిన ఆదిత్య హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. పదోతరగతి వరకు చదివాడు. విజయవాడ వచ్చి ఓ ప్రైవేటు భీమా సంస్థలో ఏజెంట్‌గా చేశాడు. అదే సంస్థలోని ఏజెంట్ అయిన పెనమలూరు యువతి సుజాతను పెళ్లాడాడు. భీమా వ్యాపారంలో అనుభవం వచ్చాక 2022లో ఆద్వీక ట్రేడింగ్ కంపెనీ పెట్టాడు. లక్ష పెట్టుబడి పెడితే నెలకు 6శాతం వడ్డీ ఇస్తానని నమ్మించాడు. వసూళ్లు చేసిన సొమ్మును ట్రేడింగ్‌లో పెట్టి లాభాల్లో వడ్డీ ఇస్తానని ఆశ పెట్టాడు. 62 మంది ఏజెంట్లను నియమించి ఆకర్షణీయ కమీషన్ ఆశపెట్టాడు. ఏలూరు, ఉమ్మడి కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాలో పెద్ద ఎత్తున ఏజెంట్లను పెట్టి 1500 మంది నుంచి రూ.400 కోట్లు వసూళ్లు చేశాడు. కొన్నేళ్లుగా ట్రేడింగ్ చేసి మిగిలిన సొమ్మును వడ్డీ ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు రొటేషన్ చేశాడు. ఏజెంట్లకు అధిక కమీషన్లు ఇచ్చేందుకు ఉపయోగించాడు. సోమవారం నాడు హైదరాబాద్, విజయవాడ, ప్రకాశం జిల్లా, గుంటూరు తదితర ప్రాంతాల్లో ఏకకాలంలో ప్రధాన ఏజెంట్ల ఇళ్లల్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. కొందరిని అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో వంద కోట్ల విలువైన 55 ఆస్తులను గుర్తించారు. వీటని అటాచ్ కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాశాడు. పలు బ్యాంకు ఖాతాల్లోని రూ.3కోట్లు సీజ్ చేసి బంగారు ఆబరణాలు స్వాధీనం చేసుకున్నారు. డిపాజిటర్లకు న్యాయం చేయడానికి ప్రత్యేక కోర్టు ఏర్పాటు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదించనున్నారు. త్వరలో దీనిపై ఉత్తర్వులు వెలువడే వీలుంది. వసూళ్లు చేసిన డిపాజిట్లలో 260 కోట్లు తిరిగి చెల్లించినట్లు ఈ కేసుపై ఏర్పాటైన సిట్ తేల్చింది. ఇంకా 1200 మందికి 140 కోట్లు చెల్లించాలి. ఎక్కువగా మొత్తం ఆడంబరాలకు ఖర్చు చేసినట్లు గుర్తించారు. అందర్ని నమ్మించేందుకు ఏడాదిన్నర పాటు విజయవాడలోని ఒక స్టార్ హోటల్‌లో ఖరీదైన సూట్‌లో బస చేసి నెలకు రూ.3లక్షలు అద్దె చెల్లించాడు. రూ.39కోట్లకు అసలు లెక్కలు లేవని వెల్లడైంది. 32 మంది ఏజెంట్లు రూ.49కోట్ల వరకు రావాల్సిన దాని కంటే ఎక్కువగా లబ్ది పొందారు.

## విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ చేరిన వర్షపు నీరు

**- షార్ట్ సర్క్యూట్ జరుగుతుందేమోనని ప్రజల ఆందోళన**



**యర్రగొండపాలెం, అక్టోబరు 29, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండ వెళ్లే ప్రధాన రహదారి రైస్ మిల్లు బీసీ కాలనీ, అపార్ట్‌మెంట్ ప్రక్కన ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ వర్షపునీరు చేరి ప్రమాదకరంగా మారింది.దీంతో ట్రాన్స్‌ఫార్మర్ నుండి షార్ట్‌సర్క్యూట్ జరుగుతుందేమోనని అపార్ట్‌మెంట్ ప్రజలు, కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. వర్షం కారణంగా రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజ్ నుండి వరదనీరు పొంగి పొర్లుతుండటంతో ఆ నీటిప్రవాహం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పరిసరాలలోకి చేరి ట్రాన్స్ ఫార్మర్ నుండి షార్ట్ సర్క్యూట్ జరిగే ప్రమాదం ఏర్పడింది అని కాలనీ ప్రజలు తెలుపుతున్నారు. దిమ్మె పైన బిగించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ భూమి నుంచి తక్కువ ఎత్తులో ఉండటంతో తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షానికి ట్రాన్స్‌ఫార్మర్ మునిగి పోయే పరిస్థితి దాపురించిందని అక్కడి అపార్ట్ మెంటు వాసులు చెందిన ప్రజలు వాపోతున్నారు. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఇక్కడి నీటిప్రవాహానికి మునిగే పరిస్థితి ఉందని, దీంతో షార్ట్ సర్క్యూట్ జరిగే ప్రమాదం పొంచి ఉందని ఆరోపిస్తున్నారు. దాంతో పాటు పొంగి పొర్లుతున్న డ్రైనేజీ నీళ్లను పంచాయితీ సిబ్బంది స్పందించి బయటకు పంపే ఏర్పాట్లు చేయాలని అపార్ట్‌మెంటువాసులు చెందిన ప్రజలు కోరుతున్నారు. ప్రమాదం అంచుల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వలన ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇక్కడినుంచి తొలగించి మరో ప్రదేశానికి మార్చాలని అపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రజలు, కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## మొంథా తుఫాన్‌పై అధికారులతో ఇన్చార్జి ఎరిక్షన్ బాబు సమీక్ష



**యర్రగొండపాలెం, అక్టోబరు 29, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం మండలపరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బందారు శ్రీనివాసులు నేతృత్వంలో బుధవారం యర్రగొండపాలెం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అధికారులతో కలిసి మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజక వర్గంలోని పలు మండలాలలో సుడిగాలి పర్యటన నిర్వహించిన ఎరిక్షన్ బాబు అధికారులతో మొంథా తుఫాన్ ప్రభావం ఉన్న మండలాలలోని పలు గ్రామాలలో జరిగిన నష్టాలపై సమీక్షించారు. వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, చెట్లు పడిపోవడం, విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వంటి సమస్యలపై వెంటనే స్పందించి ఉన్నతాధికారులకు లేదా స్థానిక సిబ్బందికి తెలియజేయాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా తుఫాన్ ఏర్పాట్లపై విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో తహశీల్దార్ మంజునాథరెడ్డి, మొంథా తుఫాన్ ప్రత్యేకాధికారి, మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి, పలువురు కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు... పొంగిపొర్లుతున్న డ్యాములు, వాగులు...



**రాచర్ల, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో నదులు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి 27వ తేదీ సోమవారం రాత్రి నుండి 28వ తేదీ రాత్రి వరకు కురిసిన భారీ వర్షానికి మండలంలోని చెరువులు కుంటలు జలమయమయ్యాయి. 29వ తేదీ బుధవారం పగలు కొద్దిగా వర్షం తగ్గుముఖం పట్టినప్పటికీ తుఫాన్ వాతావరణంలో ఎలాంటి మార్పు కనిపించలేదు. ప్రస్తుతం గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు చిన్నగానిపల్లి సమీపంలోని రామన్న కత్వ డ్యాం నిండి ఉగ్రరూపం దాల్చుతూ అలుగు పారుతుంది. చోళవీడు గ్రామ సమీపంలోని గుండ్లకమ్మ వాగు వరద నీటి ప్రవాహంతో వరదకల్వ తొక్కుతూ రోడ్డుపై ప్రవహిస్తున్నందంతో ఆకవీడు చోళ్లవీడు గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. అనుములవీడు చెరువు నిండి అలుగు పారుతూ వరద నీరు రోడ్డుపై ప్రవహించింది. సోమిదేవిపల్లె సమీపం, రామాపురం మేడంవారిపల్లె గ్రామాల మధ్య పగిడివాగు వరదకల్వ తొక్కుతూ తన ప్రతాపాన్ని చూపించింది. అనుములవీడు - గౌతవరం గ్రామాల మధ్య నల్లవంకా ప్రవాహం మరింత ఉధృతంగా సాగింది. సంగిపేట గ్రామ సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నీటితో నిండి రవాణా సౌకర్యానికి తీవ్ర అంతరాయం కలిగించగా సోమిదేవిపల్లి సచివాలయంలో వర్షం నీరు చేరి సిబ్బంది విధులకు తీవ్ర ఆటంకం ఏర్పడింది.

**వర్షపునీటిలో విధులు నిర్వహించిన సత్యవోలు సచివాలయం సిబ్బంది :**
సత్యవోలు సచివాలయ భవనమంతా లీకులు కావడంతో సిబ్బంది వర్షపు నీటిలోనే తమ విధులు నిర్వహించవలసిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని సోమిదేవిపల్లి రామాపురం, మేడం వారిపల్లి, అనుములవీడు, గౌతవరం, అనుములపల్లి తదితర గ్రామాల్లో పంటలన్నీ నీట మునిగిపోయాయి. ఆకవీడు అనుములపల్లి పాలకవీడు గుడిమెట్ల ఎడవల్లి తదితర గ్రామాల చెరువులు పూర్తిగా వర్షాలతో జలకళను సంతరించుకున్నాయి. మండలంలో ఇప్పటివరకు 28వ తేదీ రాత్రి నుండి ఇప్పటివరకు 129.4మి.మి వర్షపాతం నమోదయిందని మండల ఏఎస్ఓ. షేక్ మున్వర్ తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను మండల ప్రత్యేకాధికారి వరలక్ష్మి అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఆమె వెంట మండల ఎంపీడీవో ఎస్ వెంకటరామిరెడ్డి, తహశీల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు, ఎంఈఓ వి గిరిధర శర్మ, సచివాలయ కార్యదర్శులు జి ప్రతాపరెడ్డి, కే శివరామకృష్ణ, వీఆర్వో డి యోనా, రాష్ట్ర బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కె యోగానంద్, టిడిపి నాయకులు ఎన్ శ్రీనివాసులు, పి సనావుల్లా ఖాన్, బత్తిని రాజశేఖర్ తదితరులు ఉన్నారు

## చెరువులు నిండి అలుగులు పారడం శుభపరిణామం



**రాచర్ల, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలోని అన్ని చెరువులు నిండి అలుగులు పారడం శుభపరిణామమని గిద్దలూరు ఇరిగేషన్‌శాఖ డిఈ చెంచు రామారావు అన్నారు. మండలంలోని అనుములపల్లి చెరువును బుధవారం ఆయన పరిశీలించారు. ఆకవీడు ఎర్రకుడి దిన్నె దొడ్డేటి, చోళ వీడు రంగయ్య నాయుడు చెరువులు పూర్తిస్థాయిలో నిండాయని పాలకవీడు సర్కార్ పెద్ద చెరువు గుడిమెట్ల శంకరుని చెరువు,. ఎడవల్లి పెద్ద చెరువు చిన్న చెరువులకు దాదాపు 90.95శాతం నీరు చేరిందని గంగాపల్లి రాచర్ల చెరువులకు10 శాతం మాత్రమే నీరు వచ్చిందన్నారు. చెరువు కట్టలు తెగకుండా తూముల్లో లీకులు కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని రైతులు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తమకు సహకరించాలని అన్నారు. ఆయన వెంట వర్క్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి శేఖర్ అనుములపల్లి టీడీపీ నాయకులు సిరిగిరి వెంకటపతి తదితరులు ఉన్నారు.

## చీరాలను ముంచెత్తిన మొంథా తుఫాన్

**- నియోజకవర్గంలో నిండా మునిగిపోయిన రైతాంగం**
**- అంధకారంలో అల్లాడిన ప్రజలు**
**- ప్రాణ నష్టం జరగకుండా సహాయక చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగం**








**చీరాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
చీరాల నియోజకవర్గాన్ని మొంథా తుఫాన్ ముంచెత్తింది. రైతాంగం నిండా మునిగిపోయారు. మంగళవారం నుండి బుధవారం ఉదయం వరకు తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్ష పాతానికి ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారింది. అధిక గాలులు వీయడంతో పలు చోట్ల భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. విద్యుత్ సరఫరా లేక ప్రజలు అనేక ఇక్కట్లు పడ్డారు. జిల్లాలోనే అత్యధికంగా చీరాలలో 255.4, వేటపాలెంలో 187.8, చిన్నగంజాం 263.7 మండలాలలో మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వేటపాలెం మండలంలోని పందిళ్ళపల్లి గ్రామంలో వేసిన దాదాపు 2వేల ఎకరాల వరి పొలాలు మొత్తం నీట మునిగిపోయాయి. అలానే లేత మామిడి తోటలలోని మొక్కలు నేలకొరిగాయి. పూరిళ్ల పైన తాటి ఆకులు లేచిపోయాయి.వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. అనేక చోట్ల చెట్లు విరిగిపడ్డాయి. ఆవులు, గొర్రెలు చనిపోయాయి. చేనేతల మగ్గాలలోకి నీరుచేరి తీవ్రనష్టం కలిగింది. తుఫాన్ కారణంగా నియోజకవర్గంలో తీవ్ర ఆస్తి నష్టం జరిగింది. అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

**సమర్థవంతంగా ఎదుర్కొన్న ప్రభుత్వ యంత్రాంగం :**
నియోజకవర్గంలో మొంథా తుఫాన్ ప్రభావాన్ని ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కొంది. పెద్ద ఎత్తున విస్తున్న గాలులను లెక్కచేయకుండా వేటపాలెం ఎస్సై జనార్ధన్ తన సిబ్బందితో రాత్రి వేల పడిపోయిన భారీ చెట్లను తొలగించి సహాయక చర్యలు చేపట్టారు.ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అధికార యంత్రాంగం మొత్తం చేసిన కృషిని ప్రజలు అభినందిస్తున్నారు.

## 5 సంవత్సరాల తర్వాత అలుగు పారుతున్న కంభం చెరువు

**- అలుగు వద్ద గంగమ్మకు పూజలు చేసిన ఎమ్మెల్యే ముత్తుముల**



**కంభం, అక్టోబరు 29, ప్రభాతవార్త**
మొంథా తుఫాను ప్రభావంతో రెండు రోజులుగా నల్లమల్ల అడవుల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గుండ్లకమ్మ, జంపలేరు, నల్ల వాగులు ఉదృతంగా ప్రవహించడంతో ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద కంభం చెరువు పూర్తిగా నిండి బుధవారం ఉదయం నుంచి అలుగు పారుతుండడంతో ఈ ప్రాంత ప్రజలు,రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.సుమారు 5 సంవత్స రాల తర్వాత కంభం చెరువు నిండుకుండలా మారడంతో పర్యాటకులు చెరువు అందాలను తిలకించేందుకు తరలివస్తున్నారు. పశ్చిమ ప్రకాశంలో ప్రత్యేకించి నల్లమల్ల అటవీ సమీప ప్రాంతాల్లో గుండ్లకమ్మ, జంపలేరు, నల్లవాగు అలాగే వంకలు వర్షపు నీటితో పొంగి ప్రవహిస్తూ కంభం చెరువుకు చేరుతున్నాయి.

**రైతులు సుఖసంతోషంగా ఉండాలని గంగమ్మతల్లికి పూజలు :**
చారిత్రాత్మక కంభం చెరువు ఆయకట్టు పరిధిలోని రైతులందరూ సుఖ సంతోషాలతో కళకళలాడేలా దీవించాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కోరారు. కంభం చెరువు నుండి అలుగు పారుతోందన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి బుధవారం అలుగు వద్దకు చేరుకున్నారు. అనంతరం ఆయన అలుగు వద్ద గంగమ్మకు పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది కంభం చెరువు నీటితో కళకళలాడేలా చూడాలని ఈ ప్రాంత రైతులు పైరుపచ్చలతో, సుఖ సంతోషాలతో ఉండేలా జీవించాలని గంగమ్మకు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ కిరణ్, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస నాయక్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు దెబ్బతిన్న పతిపైరు : ఏవో విజయభాస్కర్ రెడ్డి



**గిద్దలూరు రూరల్, ఆక్టోబరు 29 ,ప్రభాతవార్త**
మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన పత్తిపంట దెబ్బతిన్నదని మండల వ్యవసాయశాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి తెలిపారు.మండలంలోని కొమ్ము నూరు, సంజీవరావు పేట, ఓబులాపురం, గడికోట, ఉయ్యాలవాడ, ముండ్లపాడు, కొత్తకోట, వెళ్ళుపల్లి, అంబవరం గ్రామాల్లో రైతులు సాగు చేసిన పత్తిపంటను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు రైతు సేవా కేంద్రాల పరిధిలో పత్తి పంట వివిధ దశలలో పూత దశ నుండి పత్తి తీసే దశ వరకు మొత్తం 617 హెక్టార్లలో ఉన్నదని తెలిపారు. గత నాలుగు ఐదు రోజుల నుండి కురిసినటువంటి వర్షాలకు దెబ్బతినడం జరిగిందన్నారు. రైతులు వెంటనే పొలాలలోని నీరును బయటకు పోయే విధంగా దారులు చేసుకోవాలని సూచించారు. అనంతరం యూరియ లేదా పోటాషియం నైట్రేట్ లేదా 19:19:19, మెగ్నీషియం సల్ఫేట్, 5 గ్రాములు బోరక్స్ లీటర్ నీటికి వారం వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేసుకోవాలని తెలియజేశారు. 33శాతం కన్నా ఎక్కువ నష్టపోయిన వారి జాబితాను సేకరించి ఉన్నతాధికారులకు పంపి నష్ట పరిహారం వచ్చే విధంగా చూస్తామని తెలిపారు.

## సగిలేరు ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, అక్టోబరు 29, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని సగిలేరు వాగు పరివాహక ముంపు ప్రాంతాల్లో గిద్దలూరు శాసనసభ్యుడుఅశోక్‌రెడ్డి బుధవారం పర్యటించారు. మొంథా తుఫాను కారణంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సగిలేరు వాగు ఉధృతంగా ప్రవహించి, తక్కువ ఎత్తులో ఉన్న గ్రామాలకు ముప్పు ఏర్పడిన నేపథ్యంలో ప్రజల పరిస్థితిని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ గతంలో వాగు ఉధృతంగా వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలిగిన విషయం మనందరికీ తెలిసిందేనని అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామన్నారు.వాగు వచ్చే సూచనలు కనిపించిన వెంటనే సమాచారాన్ని అందిస్తామని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరూ భయపడాల్సిన పనిలేదని, ప్రభుత్వం మీ వెంటే ఉందన్నారు. అవసరమైతే మిమ్మల్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. సగిలేరు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వర్షాల కారణంగా ప్రతి వీధి పర్యటిస్తూ వాగు ఉధృతి గురించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. గిద్దలూరులో 3 చోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను కేంద్రాలకు తరలించామని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ కమిషనర్ రమణబాబు, తహసీల్దార్ ఆంజనేయ రెడ్డి, ఏఎంసి ఛైర్మెన్ బైలడుగు బాలయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తుపాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



**మార్కాపురం, అక్టోబరు 29, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని మోంథా తుపాన్ ప్రభావిత ప్రాంతాలను మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పరిశీలించారు. కరెంటు ఆఫీస్ వెనుకభాగం, భగత్‌సింగ్ కాలనీ వంటి నీట మునిగిన ప్రాంతాలను సందర్శించిన ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడి వారికి ప్రజల సమస్యలను దగ్గరగా గమనించిన రాంబాబు , ఆ ప్రాంత వైఎస్సార్సీపీ నాయకులు మరియు కార్యకర్తలకు తగిన సూచనలు,సలహాలు అందజేశారు.ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయసహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దర్శి మండలంలో పొంగిన వాగులు, వంకలు

**- తీవ్రంగా నష్టపోయిన రైతన్నలు - ఆగిన రాకపోకలు**
**- బందోబస్తు ఏర్పాటు చేసిన అధికారులు**



**దర్శి, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
మొంథాన్ తుఫాన్ ప్రభావంతో దర్శి మండలంలోని పలుగ్రామాల దగ్గర వాగులు, వంకలు ఉదృతంగా వహిస్తుండడంతో రాకపోకలు ఆగిపోయాయి. మండలంలోని రాజంపల్లి కొత్తపల్లి పోయే వాగు చందలూఉ దగ్గర ఉన్న వాగు తొమ్మిదలపాడు దగ్గర ఉన్న వాగు వీరాయపాలెం గ్రామం దగ్గర ఉన్న వాగు వీటితో పాటు పలు వాగులు, వంకలు ఉదృతంగా వరద నీరు ప్రవహించాయి. ఈ వరదలకి మండలంలోని రైతులు పత్తి, పొగాకు, దానిమ్మ, వరి, మిరప, వేసిన రైతులు పొలాల్లోకి వరద నీరు రావడంతో పంటలు పూర్తిగా నీట మునగడంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోయారు. వీరితో పాటు తుఫాన్ ప్రభావంతో మండలంలోని రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పూర్తిగా పనిలో ఉన్నారు. వీరితో పాటు కొన్ని గ్రామాల్లోని చేపల చెరువులు, తుఫాన్ ప్రభావంతో వాళ్లద నీరు రావడంతో చేపలు పోయి నష్టపోయారు. మొత్తంగా తుఫాన్ ప్రభావంతో రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం వారు ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

## ఆదమరిస్తే అంతే



**ముండ్లమూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
తుఫాన్‌న ప్రభావంతో మండలంలోని వాగులు, వంకలు వరద నీటితో వాగులు పొంగి పొర్లుతుండడంతో ప్రజలు అత్యవసర నిత్యవసర కోసం పొంగే వాగులలో వరద నీరు వేగంగా ప్రవహిస్తూ ఉండగానే వాగుల్నిదాటుకుంటూ ప్రాణం అంటే భయం లేకుండానే వాగుల్ని దాటుతున్నారు. ఇదిలా ఉండగా గ్రామాల్లో ఉన్న వాగుల దగ్గర అధికారులు కనీసం బందోబస్తు ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రజలకు వాహనదారులకు తెలియకపోవడంతో ప్రాణాల్ని గుప్పెట్లో పెట్టుకొని వాగుల్ని దాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని చింతలపూడి గ్రామం దగ్గర ఉన్న చిలకలూరు వాగు దగ్గర మోటార సైకిల్‌తో వాగుల్ని దాడుతున్న ప్రజలు.

## తుఫాన్ పట్ల అప్రమత్తం - మండల ప్రధాన కార్యదర్శి హాజీ గౌస్



**పామూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
మొంథా తుఫాన్ కారణంగా మండలంలో గత నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పామూరు పట్టణంలోని రెండు చెరువులను ఇరిగేషన్ అధికారులతో హాజీ గౌస్ కలిసి పరిశీలించారు.హాజీగౌస్ మాట్లాడుతూ తుఫాన్ కారణంగా మండలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పురాతన భవనంలో ఉండకుండా విద్యుత్ స్తంభాలకు, వాగులకు, వంకలకు దూరంగా ఉండాలని అత్యవసరమైతేనే ప్రయాణం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారి యాదాల రమేష్, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్, సీనియర్ రాజకీయ విశ్లేషకులు (కోడిగుండపల),షేక్ నాయబ్ రసూల్, మల్లిఖార్జున అధికారులు పాల్గొన్నారు.

## 15 మంది వలస కూలీలను సురక్షిత ప్రాంతానికి తరలించిన సీఐ భీమా నాయక్



**పామూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
తుఫాన్ కారణంగా పామూరు మండలం పడమట కట్టకిందపల్లి గ్రామ సమీపంలోని వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాగుకు మరో వైపు వలస కూలీలు 15 మంది నెల్లూరు జిల్లా చెందిన వారు దిక్కుతోచక అక్కడే ఉన్నారని సమాచారం తెలుసుకున్న పామూరు సిఐ భీమా నాయక్ హుటా హుటీన సిబ్బందితో అక్కడికి చేరుకుని 15 మంది కూలీలను ట్రాక్టర్ సహాయంతో తీసుకెళ్లి పడమటకట్టకిందపల్లి ప్రభుత్వ పాఠశాల పునరావాస కేంద్రానికి సురక్షితంగా తరలించారు. సీఐ భీమా నాయక్ వెంట పామూరు ఎస్సై కిషోర్‌బాబు సిబ్బంది ఉన్నారు.

## తుఫాన్ సహాయక చర్యల్లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**- పలువురు బాధితులకు బాసట**



**దర్శి, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
తుఫాన్ సహాయక చర్యల్లో భాగంగా బుధవారం దర్శి తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ దర్శి నియోజకవర్గంలో దర్శి పట్టణంలో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి బాధితులకు బాసటగా నిలిచారు. ఎక్కడ సమస్య ఉన్న అక్కడికి వెళ్లి నేనున్నానంటూ ఆ సమస్య పరిష్కారం అయ్యే వరకు అక్కడే ఉండి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి పరిష్కరించగలిగారు. బాధిత ప్రజలు డాక్టర్ లక్ష్మీ పనితీరుకు అభినందనలతో ముంచెత్తారు. మంగళవారం అర్ధరాత్రి ప్రతి రెండు గంటలకు అధికారులతో మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగం సమిష్టగా పని చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ సమీక్షలు నిర్వహించారు. ముండ్లమూరు మండలం పులిపాడు వాగు గర్జించడంతో కొందరు అయ్యప్ప భక్తులు గ్రామ శివారులోని ఆలయంలో ఆగిపోయారు. ఈ సమాచంర అందుకున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చగలిగారు. ఇలా డాక్టర్ లక్ష్మీ, లలిత్ సాగర్ తుఫాన్ తాకిడి నుండి దర్శి ప్రాంతాన్ని రక్షించేందుకు ప్రతి నిమిషం నిరంతరాయంగా పని చేశారు. నేడు బుధవారం దర్శి పట్టణంలో అద్దంకి రోడ్డులోని పోలేరమ్మ దేవస్థానం వద్ద రోడ్డుపై నీరు నిలిచిపోగా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. దర్శి పట్టణంలోని రెడ్డికాంప్లెక్స్ వద్ద జోము కాలువ పొంగి పొర్లు రోడ్డు పై నీరు ప్రవాహాన్ని పరిశీలించి శాశ్విత పరిష్కారం చేయాలని ఆర్‌అండ్‌బి మున్సిపల్ శాఖ అధికారులకు సూచనలు చేశారు. పట్టణంలోని పునరావాస కేంద్రాలను పరిశీలించి ఆహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రామారావు, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, మున్సిపల్ కమీషనర్ మహేష్, ఎస్సై మురళి, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, వార్డు కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, కూటమి శ్రేణులు ఉన్నారు.

## బైక్ అదుపు తప్పి సాగర్ కాలువలో పడిన యువకులు

**- ఒకరి మృతి, చికిత్స పొందుతున్న మరొక యువకుడు**



**దర్శి, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
పొదిలి ఎమ్మార్వో ఆఫీస్ సమీపంకు చెందిన నరేంద్ర(25), చరణ్(22) తమ సొంత పని నిమిత్తం దర్శికి వచ్చి సరదాగా సమీపంలోని పొదిలి రోడ్డు నందిలి సాగర్ బ్రాంచ్ కెనాల్‌పై మట్టి రోడ్డుపై బైక్‌పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి ఇద్దరు కాలువలో పడిపోగా గమనించిన రైతులు వారిద్దరిని కాపాడి ఒడ్డుకు చేర్చి 108 కి సమాచారం అందించిన వెంటనే 108 సిబ్బంది వెంకటరెడ్డి, గౌస్ భాషాలు హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకుని వారిద్దరిని దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తలరించిన కొద్దిసేపటికి నరేంద్ర మృతి చెందగా చరణ్ చికిత్స పొందుతున్నారు.

## పునరావాస బాధితులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్



**సంతనూతలపాడు, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని హైస్కూల్, సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు కార్యాలయాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో దాత మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్‌బాబు స్వచ్ఛందంగా అందించిన మధ్యాహ్న భోజన పథకాన్ని బుధవారం నాడు సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఇందులో భాగంగా బాధితులకు ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌స్వయంగా వడ్డించారు.మొదట సంతనూతలపాడు పోలీసు స్టేషన్ సమీపంలో గల పెద్ద చెరువు అలుగు పారి ఒంగోలు- కర్నూలు రహదారికి అత్యధికంగా నీరు వచ్చి ట్రాఫిక్ నిలిచిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే విజయ్ కుమార్ పరిశీలించారు. దీనిపై ఎంపీడీవో సురేష్బఆబు, ఎస్సై అజయ్‌బాబు, తహసీల్దార్ నారాయణరెడ్డిలు ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌కు వివరించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వరరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ మధుసూదన్‌రావు, పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్, వీఆర్వోలు వెంకట స్వామి, శ్రీనివాసులు, మండల టీడీపీ ప్రెసిడెంట్ మద్దినేని హరిబాబు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రావులపల్లి సురేష్‌బాబు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, మార్కెట్ కమిటీ డైరక్టర్ కేవీ శ్రీలత, టీడీపీ గ్రామ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు, టీడీపీ నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, పి.నారాయణస్వామి చౌదరి, నల్లూరి ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.


## గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి లక్షా 13 వేల క్యూసెక్కుల నీరు దిగువకు

**- జిల్లా కలెక్టర్ రాజాబాబు**



**నాగులుప్పలపాడు, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి సుమారు లక్షా 13 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఈ దృష్ట్యా దిగువన పరివాహక ప్రాంతంలో ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్, రాష్ట్రపొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య ఛైర్మన్ జయంత్‌బాబుతో కలిసి బుధవారం గుండ్లకమ్మ ప్రాజెక్టును ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి సామర్థ్యం, నీటిని దిగువకు విడుదల చేస్తున్న తీరు, పరివాహక ప్రాంత ప్రజలను రైతులను అప్రమత్తం చేసిన విధానం, ప్రాజెక్టు వద్ద సందర్శకులను నియంత్రించేందుకు చేపట్టిన భద్రత చర్యలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అప్పటికప్పుడే పరివాహక ప్రాంత మండలాల స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్‌లతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలేకర్లతో మాట్లాడుతూ గత వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల వలన చెరువులు పూర్తి స్థాయిలో నిండాయని, వాగులు కూడా ఉదృతంగా ప్రవహిస్తున్నాయని చెప్పారు. ఈ క్రమంలోనే ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల వలన గుండ్లకమ్మ నదిలో నీటి ప్రవాహం పెరిగిందన్నారు. పై నుంచి వస్తున్న ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. మొంథాతుఫాన్ వలన జిల్లాలో ఒకటి రెండు పశువులు చనిపోయాయి తప్ప ఎలాంటి మానవ నష్టం జరగలేదని కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం నుంచి వచ్చిన హెచ్చరికలు సూచనలను పాటించి ప్రజలు సహకరించినందువలనే ప్రమాదం జరగలేదన్నారు. ప్రస్తుతం గుండ్లకమ్మ నుంచి దిగువ ప్రాంతానికి నీటిని విడుదల చేస్తున్నందున పరివాహక ప్రాంత ప్రజలు కూడా అధికార యంత్రాంగం చేసే సూచనలను, హెచ్చరికలను పాటించాలని ఆయన కోరారు. శాసనసభ్యులు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తున్నందున క్షేత్ర స్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలపై ఉన్నతాధికారులతో చర్చించామన్నారు.గ్రామ స్థాయిలో వీఆర్వోల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేసినట్లు తెలిపారు.మరో రెండు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రాజెక్టు ఎస్‌ఈ అబూత్ అలీమ్, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయజ్యోతి, మండల స్పెషల్ ఆఫీసర్ అయిన మార్కెటింగ్ ఏడీ వరలక్ష్మీ, ఎంపీడీవో జ్యోతి, తహసీల్దార్ ఆదిలక్ష్మీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నీట మునిగిన ఎస్సీ కాలనీలను సందర్శించిన ఎంపీడీవో, తహశీల్దార్లు



**కొనకనమిట్ల, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
మొంథా తుఫాన్ ప్రభావానికి ఎడతెరిపి లేకుండా రెండు రోజులుగా కురిసిన వర్షాలకు ముంపుకు గురైన కొనకనమిట్ల, నాయుడుపేట, ఎదురాళ్ళపాడు ఎస్సీ కాలనీలను తహసీల్దార్ ఏ.సురేష్, ఎంపీడీవో ఈశ్వరమ్మలు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో కలిసి బుధవారం పరిశీలించారు. కాలనీల నుంచి వర్షం నీరు బయటకు పోయే ఏర్పాట్లను చేశారు. నీట మునిగిన గృహాలను పరిశీలించి బాధిత కుటుంబాలతో మాట్లాడి ధైర్యం చెప్పారు. పునరావాస కేంద్రాల్లో ఉండాలని, అక్కడే భోజన ఏర్పాట్లు చేయిస్తామని చెప్పారు. ఎదురాళ్లపాడు ఎస్సీ కాలనీలో వర్షపు నీటిని జేసీబీ ద్వారా కాలువలు తీసి బయటకు పంపే ఏర్పాట్లు అధికారులు చేశారు. కొనకనమిట్ల, నాయుడుపేట, నాగరాజుకుంట గ్రామాలలో బాధిత కుటుంబాలకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. భోజన సౌకర్యాలు కల్పించారు. నాయుడుపేట సర్పంచ్ పెరికే సుఖదేవ్, నాయకులు పరిటాల సుబ్బయ్యలు పునరావాస కేంద్రాలలో సౌకర్యాలు ఏర్పాటులో ప్రత్యేకంగా కృషి చేశారు.

7_7.qxd 10/30/2025 12:03 AM Page 1



# ప్రజలకు అండగా నిలుస్తాం

- భద్రతా రక్షణ చర్యలు పటిష్టంగా తీసుకుంటాం
- రైతులకు అండగా నిలుస్తాం
- దోర్నాల మండలం సుడిగాలి పర్యటనలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు భరోసా




**పెద్దదోర్నాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

మొంథా ఎఫెక్ట్‌తో దోర్నాల మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న బొమ్మలాపురం, చిన్న దోర్నాల, గంటవానిపల్లె, కొత్తూరు, వెలుగొండ ప్రాజెక్టు కాలువలు, వాగులు, వంకలను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు, యర్రగొండపాలెం సీఐ అజయ్‌కుమార్, ఎస్సై వి.మహేష్, తహసీల్దార్ అశోక్ కుమార్‌రెడ్డి, ఎంపీడీవో నాసర్‌రెడ్డి తదితరులు బుధవారం పెద్దదోర్నాల మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. అధికారులను అప్రమత్తం చేశారు. ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రజలను చైతన్యవంతం చేసి భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజలకు అండగా నిలుస్తుందని, భద్రత రక్షణ చర్యలు పటిష్టంగా తీసుకుంటామని ప్రజలకు భరోసా ఇచ్చారు. పర్యటన అనంతరం పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆర్డీటి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి లబ్దిదారుల భోజన సౌకర్యం పరిశీలించారు.

## మొంథా తుఫాన్ పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఈవోపీఆర్డీ

- తాగునీరు భోజన సదుపాయాలు అందుబాటులో ఉంచిన అధికారులు



**పుల్లలచెరువు, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ ప్రభావంతో పుల్లలచెరువు మండలంలోని గారపెంట గూడెం ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఈవోపీఆర్డీ ఆత్మ నాయుడు బుధవారం పరిశీలించారు. తుఫాన్ నేపథ్యంలో ప్రభావిత కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో వసతి, తాగునీరు, భోజనం వైద్య సేవల లభ్యతను ఆయన సమీక్షించారు. కేంద్రంలో తలదాచుకున్న ప్రజలతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానుకూలంగా చేయాలని, ఎవరు ఇబ్బంది పడకుండా చూడాలని ఆత్మ నాయుడు సూచించారు. పునరావాస కేంద్రంలో వంటశాల, విద్యుత్ సరఫరా, వైద్య బృందాల పనితీరును కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది, సెక్రటరీ గ్రామ సచివాలయం సిబ్బంది, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా ఉండడమే మా ప్రధాన కర్తవ్యం

- ఏఎంసీ డైరక్టర్ పసుపులేటి బుజ్జి
- మొంథాతుఫాన్ పునరావాస కేంద్రాన్ని తనిఖీ చేసిన జనసేన నాయకుడు పసుపులేటి బుజ్జి నాయుడు



**పుల్లలచెరువు, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ ప్రభావంతో పుల్లలచెరువు మండలంలోని పలు గ్రామాలు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో గారపెంట గూడెం, ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని యర్రగొండపాలెం మార్కెట్ యార్డు డైరక్టర్, జనసేన మండల నాయకుడు పసుపులేటి బుజ్జి నాయుడు బుధవారం స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తుఫాన్ ప్రభావిత కుటుంబాలు తలదాచుకున్న కేంద్రంలో వసతి, తాగునీరు, భోజనం వైద్య సేవలు, శానిటేషన్ తదితర అంశాలను సమీక్షించారు. ప్రజలతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి అవసరాలు, ఇబ్బందులు తెలుసుకున్నారు. కేంద్రంలో ఉన్న చిన్నారులు, వృద్ధులు, మహిలలు ఎవ్వరు ఇబ్బంది పడకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ ప్రజల భద్రతే మా ప్రధాన కర్తవ్యం. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం సమయానుకూలంగా అందించాలి. తుఫాన్ కారణంగా ఎవరు ఆకలితో ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడకూడదు అని అన్నారు. తదుపరి, పునరావాస కేంద్రంలోని వంటశాల, విద్యుత్ సరఫరా వ్యవస్థ, వైద్య బృందాల పనితీరును ఆయన పరిశీలించారు. అక్కడి అధికారులకు అవసరమైన అన్ని సదుపాయాలు మరింత మెరుగుపరచాలని సూచించారు. తనిఖీల అనంతరం బుజ్జి నాయుడు గూడెంలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను సందర్శించి, గాలిసవాన వల్ల దెబ్బతిన్న గృహాలను పరిశీలించారు. ప్రజల బాధతలను ప్రత్యక్షంగా విని, వారికి ధైర్యం చెప్పారు. అదే సమయంలో అనారోగ్యంతో బాధపడుతున్న జనసేన కార్యకర్తను పరామర్శించి వైద్య సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. తుఫాన్ బాధితుల పట్ల పార్టీ తరుపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని బుజ్జినాయుడు హామీ ఇచ్చారు.

## మొంథా దాటికి వరదలో చిక్కుకున్న ప్రయాణికులను కాపాడిన ఎస్సై సంపత్ కుమార్

- పలువురు ప్రజలు ఎస్సైకు ప్రశంసలు పలికారు



**పుల్లలచెరువుల, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ కారణంగా చిక్కుకున్న బస్సులను సురక్షితంగా బయటకు తీసిన పుల్లలచెరువు పోలీసులు. గత రెండు రోజులుగా మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మంగళవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో యర్రగొండపాలెం నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న బస్సులు, అలాగే అటు వైపు నుండి వస్తున్న బస్సులు రహదారులపై నీరు ఉధృతంగా ప్రవహించడంతో మధ్యలోనే నిలిచిపోయాయి. పుల్లలచెరువు పోలీసు స్టేషన్ పరిధి సరిహద్దు నుండి సుమారు 10 కిలోమీటర్ల దూరంలో పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలోని కుంకుడు చెట్టు పెంట, దావుపల్లి గ్రామాల మధ్య వాగులు పొంగడంతో రహదారి దాటడం అసాధ్యంగా మారింది. దీంతో ఆ ప్రాంతంలో మొత్తం 9 బస్సులు, ప్రభుత్వ బస్సులు, ప్రైవేటు ట్రావెల్స్ చిక్కుకున్నాయి. బస్సుల్లో ఉన్న ప్రయాణికులు రాత్రంతా అక్కడే ఇరుక్కుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమాచారం అందిన వెంటనే పుల్లలచెరువు ఎస్సై సంపత్‌కుమార్ తెల్లవారుజామునే తన సిబ్బందితో అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం హైవే సిబ్బందిని సంప్రదించి జేసీబీలు, టిప్పర్లు సమీకరించి, వాటి సహాయంతో బస్సులను ఒక్కొక్కటిగా సురక్షితంగా యర్రగొండపాలెం వైపుకు తరలించారు. అదే సమయంలో బస్సుల్లో ఇరుక్కున్న ప్రయాణికుల కోసం హైవే సిబ్బంది సహాయంతో టిఫిన్లు, తాగునీరు అందించే ఏర్పాట్లు చేశారు. ఎస్సై తక్షణ స్పందనతో అన్ని ప్రయాణికులు ఎలాంటి ప్రమాదం లేకుండాసురక్షితంగా బయటపడ్డారు. గమనించదగిన విషయం ఏమిటంటే, ఆ వాగులు పల్నాడు జిల్లా పరిధిలో ఉన్నప్పటికి, ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని పుల్లలచెరువు ఎస్సై సంపత్ కుమార్ సరిహద్దులు దాటి అక్కడికి చేరి రక్షణ చర్యలు చేపట్టడం పుల్లలచెరువు పోలీసు సిబ్బందిని ప్రజలు విశేషంగా అభినందించారు.

## తుఫాన్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



**వెలిగండ్ల, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని శాసనసభ్యులు డాక్టర్ ముక్కుఉగ్ర నరసింహారెడ్డి మండల ప్రజలకు భరోసా ఇచ్చారు. బుధవారం ఎమ్మెల్యే మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని పులికుంట్ల రాళ్లపల్లి గ్రామాల్లో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న సజ్జ పైరును పరిశీలించారు. తుఫాన్ కారణంగా జరిగిన నష్టం యొక్క గణాంకాలను ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముంతా తుఫాన్ చేసిన నష్టం నుండి కోలుకునేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు ప్రభుత్వం నుండి ప్రజలకు అందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అర్జున్ నాయక్, తహసీల్దార్ వాసు, సహాయ వ్యవసాయ సంచాలకులు షేక్ జైనులాబ్దిన్, మండల వ్యవసాయాధికారిణి టి.శిల్ప, ఎంపీడీవో షేక్ మహబూబ్ భాషా, మండల రైతు అధ్యక్షులు కేసరి రమణారెడ్డి, సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్‌తో నేలకొరిగిన పంటలు

- నష్టపోయిన పంటను పరిశీలిస్తున్న సహాయ సంచాలకులు వెంకటరమణ
- పంటలు భారీ నష్టం జరగడంతో లబోదిబో మంటున్న రైతులు



**పుల్లలచెరువు, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ పుణ్యమా అని గత మూడు రోజులుగా మండలంలో కురుస్తున్న వర్షాలకు సాగులో ఉన్న పంటలు దెబ్బతిని రైతులు లబోదిబో మంటున్నారు. పంటలకు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేసినా మొంథా తుఫాన్ వల్ల పంటలు నాశనమయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 325 హెక్టార్లలో పత్తి, 485 హెక్టార్లలో మొక్కజొన్న, 27 హెక్టార్లలో మినుములు, 69 హెక్టార్లలో మినుము పంటను రైతులు సాగు చేశారు. వర్షాలకు మండలంలో దెబ్బతిన్న మినుము, వరి, మొక్కజొన్న, పత్తి పంటలను యర్రగొండపాలెం వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటరమణ బుధవారం పరిశీలించారు. మండలంలో దాదాపు 906 హెక్టార్లలో పంటలకు నష్టం జబరిగిందని ఆయన విలేకర్లకు తెలిపారు. పంట నష్టపోయిన రైతులందరికి పంట నష్టం వర్తించదని, భూమి రైతు పేరు మీద ఉంటేనే పంట నష్టం వర్తిస్తుందన్నారు. పంట నష్టపోయిన కౌలు రైతులు సీసీఆర్సీ కార్డులు తీసుకుంటేనే పంటనష్టం వర్తిస్తుందన్నారు. పంటలో 33శాతం నష్టం జరిగితేనే పంటనష్టానికి అర్హులన్నారు. లేత పైర్లకు విత్తనాలు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో 70 శాతం ఈ క్రాప్ నమోదు జరిగిందన్నారు. మండలంలో 37,415 సర్వే నెంబర్లకు గాను 26,101 సర్వే నెంబర్లకు ఈ క్రాప్ నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## మొంథా తుఫాన్లో ప్రజల క్షేమం కోసం పని చేస్తున్న ప్రతి ఉద్యోగికి సెల్యూట్



**పెద్దదోర్నాల, అక్టోబ్ 29 ప్రభాతవార్త**

ముంచుకొచ్చిన మొంథా తుఫాన్‌లో ప్రజల ప్రాణాలను, ఆస్తులను రక్షించేందుకు అహర్నిశలు సేవలందిస్తున్న ప్రభుత్వ అధికారులు సిబ్బంది సేవలకు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ప్రతి విభాగపు అధికారులు, సిబ్బంది తమ కుటుంబాలను పక్కనపెట్టి ప్రజల భద్రతకే ప్రధమ ప్రాధాన్యత ఇచ్చారు. వరద ఉధృతంగా ప్రవహిస్తూ మృత్యు పొంచి ఉన్నప్పటికి విధి నిర్వహణలో అంకిత సేవలు అందించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల భద్రతలో నిమగ్నమయ్యారు. ప్రత్యేకంగా పోలీసు, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీ రాజ్, సచివాలయ వైద్య ఆరోగ్య ఉద్యోగులు రాత్రి, పగలు అనే తేడా లేకుండా ప్రజలకు అవసరమైన సేవలను అందించారు. మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస ప్రసాద్, తహసీల్దార్ సీహెచ్ అశోక్ కుమార్ రెడ్డి, ఎస్సై వి.మహేష్, ఎండీఓ నాసర్‌రెడ్డి, తదితరులు యుద్ధ ప్రాతిపదికన ప్రజలకు సురక్షిత చర్యలు చేపట్టారు. ఎస్సై వి.మహేష్ చొరువతో భద్రత చర్యలు శభాష్ అనిపించారు. విద్యుత్ అంతరాయం కలిగిన ప్రాంతాల్లో సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు. దోర్నాల గ్రామ పంచాయతీ కార్యదర్శి నలగాటి శివ కోటేశ్వరరావు దోర్నాల 1,2,3,4 సచివాలయ సిబ్బందిని సమన్వయపరుచుకుని పారిశుధ్య, రక్షణ చర్యలు తీసుకున్నారు. అంతకుమించి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పెద్దదోర్నాల మండలంలో చిన్న దోర్నాల, గంటవానిపల్లి, వెలుగొండ ప్రాజెక్టు కాలువలు, కొత్తూరు వద్ద బొమ్మలాపురం వంటి గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి అధికారులను ప్రజలను అప్రమత్తం చేశారు. తుఫాను సహాయక చర్యలు చేపట్టారు. పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి భోజనాన్ని స్వయంగా వడ్డించారు. మా కోసం మీరు చేస్తున్న సేవలకు సెల్యూట్ అంటూ ప్రజలు ప్రశంసలతో అభినందించారు. తుఫాన్ నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అండగా నిలవగా బాద్యతలు నిర్వహిస్తున్న ఉద్యోగుల సేవలు ఈ కష్టకాలంలో ప్రజలలో విశ్వాసాన్ని నింపాయి

## తుఫాన్ తీరం దాటడంతో ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం



**సింగరాయకొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

ముంతా తుఫాన్ తీవ్రత తగ్గడంతో మండలంలోని అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. మంగళవారం రాత్రి వీచిన బలమైన గాలులు, కురిసిన భారీ వర్షాల కారణంగా పాకల గ్రామ పరిధిలోని పల్లిపాలెం ప్రాంతంలో నీరు నిలిచిపోయింది. స్థానిక సర్పంచ్ సైకం చంద్రశేఖర్ సహకారంతో జెసిపి సాయంతో చిన్న కాలువ తవ్వించి నిల్వ నీటిని సముద్రంలోకి తరలించారు. పాకల, ఊళ్లపాలెం గ్రామాలలో కొనసాగుతున్న పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న ప్రజలను తహసీల్దార్ రాజేష్ సందర్శించి వారికి ఆహారం, తాగునీరు, వైద్యసేవలు అందజేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో పునరావాస కేంద్రాల్లో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ సహాయంతో పాటు నిత్యావసర సరుకులు అందించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వ్యాధులు వ్యాపించకుండా వైద్యశాఖ అధికారులు గ్రామాల్లో పర్యవేక్షణ చేస్తూ ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని తహసీల్దార్ సూచించారు. ముంతా తుఫాన్ ప్రభావంతో మండలంలోని చెరువులు జలకళతో నిండిపోయి, అలుగులు ఉప్పొంగుతున్నాయి.

## వైస్సార్సీపీ గ్రామ నాయకుడును పరామర్శించిన పిఏసి సభ్యులు సురేష్



**సింగరాయకొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

మండలంలోని పాత సింగరాయకొండ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు చీదేళ్ల నరసింహారావు మోటార్‌సైకిల్ ప్రమాదంలో కాలుకు గాయమై ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, పిఏసి సభ్యుడు ఆదిమూలపు సురేష్ బుధవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. నరసింహారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరు సాయి కోటి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దాసరి శేషయ్య, గ్రామ నాయకులు తాండ్ర రామ్మూర్తి, బోట్టా కోటేశ్వరరావు, చిమట కోటేశ్వరరావు, చీమట సుబ్బారావు, వరుణ్ పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితులకు ఆహారం పంపిణీ



**సింగరాయకొండ, అక్టోబర్ 29,ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా బుధవారం మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీ పరిధిలోని తుఫాన్ బిల్డింగ్, టిపి నగరలోని అప్పాపురం సంగం లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వరద బాధితులకు సోమరాజుపల్లి తెలుగుయువత అధ్యక్షులు షేక్ కరీముల్లా సహకారంతో ఆహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ వేల్పుల సింగయ్య, ఎంఆర్ఓ నున్న రాజేష్, ఎండీఓ జయమణి, ఎస్ఐ మహేంద్ర పాల్గొని బాధితులకు ఆహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్తె ప్రసాద్, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాల్లో ఆహారం పంపిణీ



**సింగరాయకొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ ప్రభావంతో పాకల గ్రామం, హై స్కూల్ లోని పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు బుధవారం ఆహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం వైఎస్సార్‌సీపీ సింగరాయకొండ మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగింది. తుఫాన్ ప్రభావం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు అండగా నిలవడం ప్రతి కార్యకర్త ధర్మమని వెంకట్రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెల్లో చెరువు అండర్ పాస్ బ్రిడ్జిలో నీటిని తక్షణమే తొలగించాలి

- ప్రత్యేక అధికారి రాజన్‌బాబు - తహశీల్దార్ రవిబాబుతో కలసి బ్రిడ్జిని పరిశీలించిన ప్రత్యేక అధికారి



**సంతమాగులూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త**

తుఫాను దాటికి కురిచిన వర్షాలకు గ్రామం నుండి ప్రధాన దారిలో కలిగిన రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలో ఐదు అడుగుల లోతు నీరు చేరిన విషయాన్ని తెలుసుకున్న తహసిల్దార్ రవిబాబు , ప్రత్యేక అధికారి రాజన్ బాబు బుధవారం అండర్ పాస్ బ్రిడ్జిని సందర్శించి తక్షణమే నీటిని తొలగించి గ్రామస్తుల రాకపోకలకు సౌకర్యం ఏర్పాటు చేయ వలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు .

## కస్తూరి బాలికల విద్యాలయాన్ని సందర్శించిన అధికారులు

**సంతమాగులూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త**

తుఫాను తీరం దాటి వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో సంతమాగులూరు మండలం ఏల్చూరులో గల కస్తూరిబా బాలికల విద్యాలయాన్నిఅధికారులు సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. తహసీల్దార్ రవిబాబు మండల విద్యాశాఖ అధికారి వేమవరపు కోటేశ్వరరావు దినేష్ కుమార్ ప్రత్యేక అధికారి రాజన్ బాబు విద్యాలయాన్ని సందర్శించి వస్తువుల గురించి ప్రత్యేక అధికారి విజయలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. గత మూడు రోజులుగా విద్యాలయంలో ఏర్పాటులను గురించి విద్యార్థులు నేరుగా అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తపరిచారు.

# పాత మాగలూరు ఎస్టీ కాలనీ వాసుల

- దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఖిమొంథాఖి తుఫాన్




**సంతమాగులూరు అక్టోబర్ 29,ప్రభాతవార్త**

మరక మంచిదే అనేది అదేదో సబ్బుల కంపెనీ ప్రకటన, ప్రకృతి వైపరీత్యాలు కూడా కొన్ని దీర్ఘకాలికంగా పరిష్కారంగాని సమస్యలకు పరిష్కారం చూపుతాయని నిరూపించింది తుఫాన్. సంతమాగులూరు మండలం పాతమగులూరు గ్రామం ఎస్టి కాలనీలో దీర్ఘకాలంగా అపరిస్కృతంగా ఉన్న మురుగునీటి కాలువల సమస్యకు తుఫానుకు ఇళ్లల్లో చేరిన నీటితో ద్వారా పరిష్కారం లభించింది. పాత మాగులూరు ఎస్టీ కాలనీ 40 సంవత్సరాల క్రితం ఏర్పడింది. అప్పట్లో ఏర్పాటు చేసిన లేఅవుట్లో ఐదు రోడ్లను వినుకొండ నరసరావుపేట రోడ్డుకు కలుపుతూ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కాలక్రమమైన జరిగిన అభివృద్ధిలో భాగంగా రోడ్లన్నీ సిమెంట్ రోడ్లు అయిపోయాయి. రోడ్లు సిమెంట్ రోడ్లు అయినప్పటికీ మురుగునీటి ప్రవాహానికి పెను సమస్య ఏర్పడింది. కాలనీ వాసుల్లో ఐక్యత లోపించడంతో ఒకరికొకరు పోటీలు పెట్టుకుని మురుగునీటి ప్రవాహకాలకు అడ్డుకట్ట వేయడంతో మురుగునీరు ఎక్కడ ఎక్కడ కటాకాలుల తయారై మొత్తం కాలనీవాసుల్ని అనారోగ్యాల పాలు చేస్తుంది. ఈ సమస్య పరిష్కారానికి గ్రామ సర్పంచ్ జిర్రా విజయబాబు సెక్రెటరీ భాష ఎన్నిసార్లు ప్రయత్నం చేసిన వారి వివాదాల పరిష్కారం కాకపోవడంతో చేసేదేమీ లేదనట్లు వెన్ను తిరిగారు.

### తుఫాను చూపిన పరిష్కారం

భారీ తుఫాను నేపథ్యంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడం మురుగునీటి కాలువలు పూడ్చివేసి ఉండడంతో లోతట్టు ప్రాంతంలోని ఇళ్లన్నీ నీట మునిగాయి. విషయం తహసిల్దార్ రవి బాబుకు చేరడంతో తుఫాను పునరావాస చర్యలలో భాగంగా గ్రామ సర్పంచి విజయబాబును సెక్రెటరీ భాషను ఎంపీడీవో జ్యోతిర్మయి ద్వారా అప్రమత్తం చేసి , పంచాయతీరాజ్ పోలీస్ శాఖల సహకారంతో ఆర్ అండ్ బి రోడ్డు వెంబడి మురుగునీటి కాలువను కాలనీలోని ఐదు రోడ్ల మురుగునీరు ప్రవాహానికి అనుకూలంగా కాలువ తీయించడంతో కాలనీలో గత రెండేళ్లుగా ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో పాటు ఇళ్లలో చేరిన వర్షపు నీరు కూడా అధికారులు దగ్గరుండి తీయించిన మురుగునీటి కాలువ ద్వారా కాలనీ బయటకు వెళ్ళిపోయింది. ఎట్టకేలకు తుఫాను తమ దీర్ఘకాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిందని తుఫాను కూడా తమకు మంచే చేసిందని తహసిల్దార్ రవిబాబు చొరవతో అన్ని శాఖలు ఒక తాటిపై నిలబడి మురుగునీటి సమస్య పరిష్కారం చూపినట్లు అయిందని ఆ కాలనీ వాసులు ఆనంద పడుతున్నారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన గ్రామ సర్పంచ్ జిరా విజయబాబు, సెక్రటరీ భాష, గ్రామ నాయకులు దేగల కోటయ్య చల్ల బ్రహ్మ రావు లను, సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్థానికులను దగ్గరుండి సమస్యను పరిష్కరించేంతవరకు ఉన్న తాసిల్దారు రవిబాబును ఏఎస్ఐ వెంకటేశ్వర్లను విఆర్ఓ రాధికను కాలనీవాసులతోపాటు గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## తుఫాను పునరావాస కేంద్రాల్లో సకల సౌకర్యాలు - తహశీల్దార్ రవిబాబు



**సంతమాగులూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త**

ఏల్చూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన వారందరికీ అన్నిసౌకర్యాలు కలగ జేస్తున్నట్లు తహశీల్దార్ రవిబాబు తెలిపారు. గత మూడురోజులుగా నిరంతరం పర్యవేక్షి స్తున్న తహశీల్దార్గురువారం ప్రత్యేక అధికారి రాజన్ బాబు, మండల నాయకులు సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తేలప్రోలు రమేష్, ఏల్చూరు నాయకులు దుద్దేల చిన్నగాలయ్య నక్క గాలయ్య సందర్శించి ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు.

## ఏల్చూరులో వధూవరులను ఆశీర్వదించిన చింతలపూడి వైసీపీ నాయకులు



**సంతమాగులూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

సంతమాగులూరు మండలం, ఏల్చూరు గ్రామం నందు బైరెడ్డి పిచ్చిరెడ్డి గారి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధువు లలితని ఆశీర్వదించిన అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ ఈ కార్యక్రమంలో సంతమాగులూరు మండల వైఎస్ ఆర్సీ పీకన్వీనర్ వూట్ల నాగేశ్వరరావు, సంతమాగులూరు నాయకులు గడ్డం నరసింహారెడ్డి, స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలతో ఉద్యాన పంటల్లో అప్రమత్తంగా ఉండాలి

- ఉద్యానశాఖ అధికారిణి కే.కుసుమ



**సీఎస్‌పురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

ఇటీవల కురుస్తున్న అధిక వర్షాలు ఉద్యాన పంటలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని, రైతులు ఉద్యాన పంటపై అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయశాఖ అధికారిణి కే.కుసుమ అన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపించే ఏర్పాట్లు చేయాలని, ఉరకెత్తి మిరప పొలంలో వెంటనే తేరుకోవడానికి లీటరు నీటికి 10 గ్రాముల యూరియా, 10 గ్రాముల పంచదార కలిపి ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని సూచించారు. ముఖ్యంగా కూరగాయాల పంటలలో అధిక వర్షాల ప్రభావం వలన మొలక శాతం తగ్గడం, విత్తనం, వేర్లు, నీటిలోమునిగిన ఆకుల మొక్కలు కుళ్లిపోవడంతో కలుపు బెడద ఎక్కువ అవ్వడం జరుగుతుందని కూరగాయాల్లో యజమాన్య పద్దతుల్లో పొలంలో నిలిచిన నీటిని సాధ్యమైనంత వరకు త్వరగా బయటకు పంపాలని, కూరగాయాలు సాగు దారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కీటకాలు, తెగుళ్ల విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో పంటలను తరచుగా పరిశీలించి అవసరమైన పంట సంరక్షణ మందులను వ్యవసాయాశాఖ అధికారులు సిఫార్సు మేరకు వాడాలని సూచించారు. ఉద్యాన పంట రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

## ఉప్పలపాడులో రోడ్డుకు ఇరువైపులా చెట్లు తొలగింపు

- పాలుగుళ్ల మల్లిఖార్జునరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి



**సీఎస్‌పురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామంలో పిచ్చిచెట్లు, కంప చెట్లు విపరీతంగా పెరిగి దోమల పెరుగుదలకు తోడ్పడడంతో పాటు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ విషయాన్ని పలువురు గ్రామ ప్రజలు మండల వైసీపీ అధ్యక్షులు పాలుగుళ్ళ మల్లిఖార్జునరెడ్డి, మండల వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గమనించి వారు బుధవారం గ్రామంలో శుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల వైసీపీ అధ్యక్షులు పాలుగుళ్ళ మల్లిఖార్జున్, మండల వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి పర్యవేక్షణలో జేసీబీ యంత్రాన్ని వినియోగించి రోడ్డు వెంబడి పెరిగిన పిచ్చిచెట్లు కంప చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాల తరువాత దోమల ఉధృతి పెరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అవసరం. రహదారికి ఇరువైపులా చెట్లను తొలగించామని, ప్రజల ఆరోగ్య భద్రత కోసం గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, గ్రామ ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడకుండా చూడడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేకల శ్రీనివాస్ యాదవ్, బోయమడుగుల ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, బాలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

8_8.qxd 10/30/2025 12:05 AM Page 1



# అద్దంకిలో మొంథా తుఫాన్ తీవ్ర ప్రభావం

## - ఈదురు గాలులతో విద్యుత్‌కు అంతరాయం

## - పొంగిన వాగులు - జలమయమైన పల్లపు ప్రాంతాలు









**అద్దంకి, అక్టోబరు 28 ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ ప్రభావం అద్దంకిపై తీవ్రంగా చూపింది. గడిచిన 24గంటలలో అద్దంకిలో 18.56 సెంటిమీటర్ల వార్షపాతం నమోదు అయి పల్లపు ప్రాంతాలు జలమయమైయాయి. అదే విధంగా అద్దంకి నలువైపులా వాగులు పొంగిపోర్లి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పండింది. నల్లవాగు ప్రభావంతో అద్దంకి, నాగులపాడు, అద్దంకి, రేణింగవరం, అద్దంకి, బొమ్మనంపాడు, అద్దంకి చెరువుకొమ్ముపాలెం, అద్దంకి, పేరాయపాలెం, గ్రామాలకు రాకపోకలు స్థభించాయి. గుండ్లకమ్మ నది ఉధృతంగా ప్రభావిస్తుంది. గాలి ప్రభావంతో అద్దంకి ప్రభుత్వం వైద్యశాలలోని చెట్లు విరిగిపడటంతో మంగళవారం రాత్రినుండి బుధవారం ఉదయం 11 గంటల వరకు అద్దంకి పట్టణంలోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అన్నీ రూట్లలో వాగుల వద్ద అటు రెవిన్యూ, పోలీస్, అగ్నిమాపక సిబ్బంది, విద్యుత్‌శాఖ, వ్యవసాయశాఖ అధికారులు అప్రమత్తమై పహారా ఏర్పాటు చేశారు. తహశీల్దార్ శ్రీచరణ్ తన సిబ్బందితో ఎప్పటికప్పుడు తుఫాన్ ప్రభావాన్ని అంచనా వేస్తూ సిబ్బందికి సూచనలు ఇస్తూ, అప్రమత్తంగా వున్నారు. ట్రాన్స్‌కో ఈఈ మస్తాన్‌రావు గాలుల ప్రభావ నేపద్యంలో అప్రమత్తంగా వుండి ఎక్కడా ప్రాణ నష్టం వాటిల్లకుండా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడిన చోట యుద్ద ప్రాతిపధికన పునరుద్దరించేందుకు సిబ్బందికి సూచనలు ఇస్తూ చర్యలు తీసుకున్నారు. ఒక పట్టణ సి.ఐ.తోపాటు మేదరమెట్ల, కొరిశపాడు, పోలీస్ సిబ్బంది కూడ అప్రమత్తంగా విధులు నిర్వహించారు. అద్దంకి మున్సిపాలిటీ అధికారులు కూడ అప్రమత్తంగా వుండి ఎన్‌ఎస్‌పి కాలువ వర్షపు నిండిపోవడంతో ఇంజన్లు ఏర్పాటు చేసి పరిసరాలలో నివాస గృహాల వారికి ఇబ్బందులు తలెత్తకుండా చేశారు. ఈ విధంగా మొంథా తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొవడంలో అన్నీ శాఖల అధికారులు అప్రమత్తతో పనిచేశారు.





# మున్సిపల్ కార్మికునికి అశోక్ కుమార్ పరామర్శ

## - ఫైర్ సిబ్బందికి అభినందనలు





**అద్దంకి, అక్టోబరు 28, ప్రభాతవార్త**

అద్దంకి మున్సిపల్ పరిధిలోని రక్షిత మంచినీటి విభాగంలో పనిచేస్తున్న ఇరువురు సిబ్బంది గుండ్లకమ్మ నది ప్రక్కన పారెస్టు సమీపంలోని పంప్ హౌస్‌లో మంగళవారం విధులు నిర్వహించేందుకు వెళ్ళారు. తుఫాన్ ప్రభావంతో గుండ్లకమ్మ నీరు పంప్‌హౌస్‌ను చుట్టుముట్టడంతో ఇరువురు సిబ్బంది అక్కడ ఇరుక్కుపోయారు. ఫైర్ సిబ్బంది, పడవ సహాయంతో చిక్కుకుపోయిన సిబ్బందిని పంప్‌హౌస్ నుండి సురక్షితంగా బయటకు తెచ్చారు. సమాచారం అందుకున్న అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆ ప్రాంతానికి వెళ్ళి పడవలో వచ్చిన సిబ్బందిని పరామర్శించి, చిక్కుకుపోయిన తీరును అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఫైర్ సిబ్బందిని అశోక్ కుమార్ అభినందించారు.

# మొంథా తుఫాన్ పంట నష్టంపై ప్రభుత్వానికి నివేదిక



**కొరిశపాడు, అక్టోబరు 28, ప్రభాతవార్త**

భీకర మొంథా తుఫాన్ గాలులతో వర్షాలతో కొరిశపాడు మండలంలో జరిగిన పంట నష్టం పై ప్రాథమిక నివేదికను ఎం ఏ ఓ ఎస్ రామాంజనేయ రెడ్డి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు మండలంలో పంట నష్టం జరిగిన గ్రామాలలో బుధవారం ఆయన సిబ్బందితో కలిసి తుఫాన్ వలన దెబ్బతిన్న పంటలను పరిశీలించారు ఆయా గ్రామాల్లోని రైతులతో చర్చించి వారు వేసిన పంటలను పరిశీలించి పంట నష్టాలను అంచనా వేశారు వారి పరిశీలనలో మినుము 225 హెక్టార్లు పత్తి 23 హెక్టార్లు మొక్కజొన్న 250 హెక్టార్లు కంది 125 హెక్టార్లు పెసర మూడు హెక్టార్ల విస్తీర్ణంలో పంట నష్టం జరిగినట్లు గుర్తించారు ఈ ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు ఆయన తెలియజేశారు ఈ పంట నష్ట పరిశీలనలో ఆయన వెంట వ్యవసాయ సిబ్బంది ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# లోతట్టు కాలనీల్లో జలప్రళయం... అప్రమత్తతతో ప్రమాదం తప్పింది....

## - మొంథా తుఫాన్ వర్షాలతో మార్కాపురం జలమయం...

### - అధికారుల పహారాతో ఊపిరి పీల్చుకున్న ప్రజలు



**మార్కాపురం, అక్టోబరు 29 ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మార్కాపురం మండలంలోని వాగులు, చెరువులు పొంగి పొర్లుతున్నాయి. ప్రజల భద్రత కోసం రెవెన్యూ, పోలీసు బృందాలు రాత్రింబగళ్లు పహారా కాసి, అప్రమత్త చర్యలు చేపట్టడంతో పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఎగువన నల్లమల అటవీ ప్రాంతాల్లో కురుస్తున్న నిరంతర వర్షపాతం వల్ల సగిలేరు, జంపలేరు, నల్లవాగు వంటి వాగులు ఉధృతంగా ప్రవహిస్తూ కంభం చెరువులో భారీగా నీటిని చేరుస్తున్నాయి. చెరువు నిండిపోయి ఇంకా అలుగుపారడంతో చుట్టుపక్కల ప్రాంతాలకు వరద ముప్పు తాకింది. గత 15 ఏళ్లుగా మార్కాపురం సగిలేరు వాగుకు ఇంత వరద నీరు రాలేదని, 20ఏళ్ల క్రితం వేములకోట చెరువు నిండిందని మళ్లీ ఇప్పుడు నిండటం చూస్తున్నామని ప్రజలు అంటున్నారు. పట్టణంలోని భగత్‌సింగ్, బాపూజీ, సుందరయ్య, ఇందిరమ్మ పేజ్1, పేజ్2 కాలనీలు, కొండేపల్లి రోడ్ పరిసరాలు నీటిలో మునిగిపోయాయి. మార్కాపురం-కంభం రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. సగిలేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో బోడిచర్ల వంతెన మీదుగా నీరు పొంగిపొర్లింది. మార్కాపురం తర్లుపాడు, పెద్దనాగులవరం మార్గాలుమునిగిపోయాయి. మాల్యావంతునిపాడు, కొండేపల్లి ప్రాంతాల్లో చెరువుకు వెళ్లే సప్లయ్ ఛానల్లో నీరు ఉధృతంగా చేరడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు ముందుగానే అప్రమత్తం చేశారు. తహశీల్దార్ కే చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, తుఫాన్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ రాత్రి, పగలు ఫీల్డ్‌లోనే ఉన్నారు. ఎస్టేట్ ప్రాంతంలో ఒక రేకుల షెడ్ గోడ కూలిపోయినప్పటికీ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. దరిమడుగు బ్రిడ్జి దగ్గర అధిక ప్రవాహం కారణంగా ఆర్‌టీసీనగర్ జలమయమైంది. స్థానిక అమ్మవారిపల్లె వద్ద ప్రధాన రహదారిపై ఐదు అడుగుల నీరు ప్రవహించిన సమయంలో తహశీల్దార్ జేసీబీ సహాయంతో నీటిని మళ్లించడం వల్ల అతి పెద్ద ప్రమాదం తప్పింది. కొలభీమునిపాడు వద్ద 12 గేదెలను ప్రవాహం నుంచి సురక్షితంగా కాపాడగా, వేములకోట చెరువు నుంచి నీరు కంభం రహదారిపై చేరడంతో అక్కడ కూడా వేగంగా డైవర్షన్ చేసి పీడను నివారించారు. అధికారులు, పోలీసు సిబ్బంది సమయోచితంగా స్పందించడం వల్ల గ్రామ ప్రజలు అభినందించారు. ప్రజల మాటల్లో, ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల పెద్ద ప్రమాదాలు జరగకుండా తప్పించాయని తెలిపారు.

# మృతులకు అశోక్ కుమార్ నివాళి

## - కుటుంబాలకు ఆర్థిక సహాయం



**అద్దంకి, అక్టోబరు 28, ప్రభాతవార్త**

అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ బుధవారం అద్దంకి పట్టణంలోని ఎన్‌టిఆర్ నగర్ 20వ వార్డులో మృతిచెందిన ఇరువురు వృద్దులు రోకునార్ లక్ష్మి, హనుమంతరావుల మృతదేహాలకు నివాళులర్పించారు. వారి మృతికి సంబంధించి కారణాలను వారి కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇరువుర మృతుల కుటుంబాలకు డాక్టర్ అశోక్ కుమార్ ఆర్థికసహాయాన్ని అందించారు. వీరివెంట పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధకృష్ణమూర్తి, కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావుతోపాటు పలువురు పట్టణ నాయకులు వున్నారు.

# బాధితులకు వైసిపి అండగా వుంటుంది

## - అధికారులు బాధితులను వెంటనే ఆదుకోవాలి - డాక్టర్ అశోక్ కుమార్



**అద్దంకి, అక్టోబరు 28, ప్రభాతవార్త**

తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న ప్రతి ఒక్కరినీ తమకు చేతనైనతంగా వైసిపి పార్టీ ఆదుకుంటుందని, అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. బుధవారం అద్దంకిలో పర్యటించిన అశోక్ కుమార్ బాధితులను, ఇబ్బందులు పడినవారిని పరామర్శించి, వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు వెంటనే స్పందించి బాధితులను ఆదుకోవాలని, తుఫాన్ ప్రభావంతో అన్నీ వర్గాలు, ఇబ్బందులు పడుతున్నారని ప్రధానంగా పేదల నివాస గృహాలు దెబ్బతిన్నాయని, అటువంటి వారిని పునరావాస కేంద్రాలకు తరలించి ఆదుకోవాలని అన్నారు. వృద్దులు, గర్భినీలు, చిన్నపిల్లలకు వెంటనే వైద్యసదుపాయానలు అందజేయాలని, అవసరమైన వారికి నిత్యావసర సరుకులను అందించాలని, ఆయన సూచించారు. ఇక రైతులకు సంబంధించి, పంటలన్నీ నీటమునిగి దెబ్బతిన్నాయని, కనీసం ఈ ప్రభుత్వం ఈపంట కూడ నమోదు చేయలేని స్థితిలో వుందని, క్రాఫ్ ఇన్సురెన్స్ కూడ కల్పించేస్థితిలో లేదని ఆయన అన్నారు. వెంటనే అధికారులు స్పందించి, పంటలు నష్టపోయన ప్రతి రైతును ఆదుకుని, వారికి ఆర్థిక సహాయం అందించి, తిరిగి పంటలు వేసుకునేలా చూడాలన్నారు. త్వరలో పంటలు దెబ్బతిన్న రైతులను కూడ పరామర్శిస్తానని అశోక్ కుమార్ అన్నారు.

# ఎన్‌టిఆర్ నగర్‌లో పాక్షికంగా రెండు గృహాలకు నష్టం

## - ఆర్థిక సహాయం అందించిన అశోక్ కుమార్





**అద్దంకి, అక్టోబరు 28, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ ప్రభావంతో అద్దంకి పట్టణంలోని 20వ వార్డు ఎన్‌టిఆర్ నగర్‌లో రెండు గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. తుఫాన్ ప్రభావం నేపద్యంలో ఎన్‌టిఆర్ నగరలో పర్యటించిన అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ దెబ్బతిన్న రెండు నివాసగృహాలను పరిశీలించారు. దాసమ్మ, కోటయ్య నివాసానికి సంబంధించి, గోడ పడిపోవడం, అదే విధంగా అంజమ్మ నివాసానికి సంబంధించి కూడ పాక్షికంగా దెబ్బతినడంతో ఆ రెండు గృహాల వారికి డాక్టర్ అశోక్ కుమార్ ఆర్థిక సహాయాన్ని అందించి అధికారులతో మాట్లాడారు.

# వృద్దులకు నివాళి

## - ఎన్‌టిఆర్ నగర్ వాసులకు అల్పాహారం





**అద్దంకి, అక్టోబరు 28,ప్రభాతవార్త**

పట్టణంలోని 20వ వార్డులో మృతిచెందిన ఇరువురు వృద్దుల మృతదేహాలకు పట్టణ టిడిపి నాయకులు కోనేటి అనిల్ నివాళులర్పించారు. అదే విధంగా తుఫాన్ ప్రభావం నేపద్యంలో కాలనీ వాసులకు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అదేశాలతో కోనేటి అనిల్ అల్పహారాన్ని ఏర్పాటు చేశారు.

# విరుచుకు పడిన మొంథా తుఫాన్..

## - నీట మునిగిన పంటలు.. 8200 ఎకరాల్లో పంట నష్టం అంచనా..

## - తిప్పాయిపాలెంలో పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే కందుల

## - రైతులను ఆదుకోవాలని వ్యవసాయ శాఖకు ఆదేశాలు



**మార్కాపురం, అక్టోబరు 29, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ ప్రభావంతో మార్కాపురం మండలంలో విస్తారమైన ప్రత్తి పంటలు దెబ్బతిన్నాయి. రాత్రి కురిసిన భారీ వర్షాల వల్ల పంట పొలాల్లో నీరు నిల్వ ఉండడంతో ప్రత్తి కాయలు నల్లబడి గుడ్డి ప్రత్తిగా మారిపోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం తిప్పాయపాలెం గ్రామంలోని దెబ్బతిన్న ప్రత్తి పంటలను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వయంగా సందర్శించారు. పంటల పరిస్థితిని సమీక్షించి రైతులతో మాట్లాడారు. వర్షాల వల్ల పంటలకు తీవ్రమైన నష్టం జరిగినట్లు గుర్తించిన ఆయన వ్యవసాయశాఖ అధికారులను అన్ని దెబ్బతిన్న పంటలను పరిశీలించి పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు కష్టపడి సాగుచేసిన పంటలు నీట మునిగిపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం ద్వారా పూర్తి స్థాయిలో సహాయం అందించేలా కృషి చేస్తామని రైతులకు భరోసా ఇవ్వడమే ఇప్పుడు అత్యంత ముఖ్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి బాయి, ఏఈవో సునీల్ నాయక్, స్థానిక విఏఏలు, ఎంపీఈఓలు పాల్గొన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ పంటపొలాల్లో నిల్వ ఉన్న నీటిని త్వరగా బయటకు పంపించి, నేల ఎండిన వెంటనే యూరియా, పొటాషియం ఎరువులను వేయడం, అలాగే సాఫ్ లాంటి శిలీంద్ర నాశిని మందును పిచికారి చేయడం ద్వారా ప్రత్తి కాయలు కుళ్లిపోకుండా కాపాడవచ్చని సూచించారు. ప్రాథమికంగా మార్కాపురం మండలంలో సుమారు 8200 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నామన్నారు. ఈ కష్టకాలంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు అండగా ఉండాలని అన్నారు.

# పొదలకుంటపల్లెలో సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ



**గిద్దలూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త**

మండలంలోని పొదలకుంట పల్లె గ్రామంలో గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ నాయకులు చేరెడ్డి జయరాం రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం లబ్దిదారులైన రైతులకు సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసే సబ్సిడీ శనగ విత్తనాలను లబ్దిదారులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ రైతు భరోసా అధికారి సురేఖ, గిద్దలూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ భాష, బలరాం రెడ్డి, పంచాయతీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితులకు అండగా కేఎస్‌ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ

## - స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కనిగిరి పట్టణంలోని కాశిరెడ్డి కాలనీలోని బాధిత కుటుంబాలకు కేఎస్‌ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. బియ్యం, కూరగాయలు తదితరవస్తువులను కేఎస్‌ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ తుఫాన్ బాధితుల సహాయక చర్యల్లో స్వచ్ఛంద సంస్థలు చూపుతున్న సేవలు నిజంగా అభినందనీయం, ఇలాంటి సమయాల్లో సమాజం కోసం ముందుకొచ్చి సంస్థలు మరెంతో మందికి ప్రేరణగా నిలుస్తాయి అని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రాణ–ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది షేక్ సుమైర్, కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరక్టర్ రమేష్‌బాబు, జీఎస్‌అండ్‌జీడీకే ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్, మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధి పసుపులేటి అరుణోదర్, మదర్ సేవా సమితి అధ్యక్షులు ఎస్ఎన్ రసూల్, సభ్యులు ఎల్ఐసీ నారాయణ, పాస్టర్ ప్రసాద్, హరిబాబు, సమ్మద్, అంజయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఉగ్ర సుడిగాలి పర్యటన

## - ప్రజల్లో ధైర్యం, అధికారులకు దిశా నిర్ధేశం









**కనిగిరి, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ ప్రభావంతో కనిగిరి నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు, రిజర్వాయర్లు పొంగిపొర్లుతున్న నేపధ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం తుఫాను ప్రభావిత ప్రాంతాలను స్వయంగా పర్యటించి పరిస్థితులను సమీక్షించారు. కనిగిరి మండలంలోని నేలటూరి గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండిపోవడంతో అలుగు నీరు రోడ్డు పై ప్రవహిస్తున్న పరిస్థితిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలుగు ఉద్భృతి తగ్గే వరకు వాహనాల రాకపోకలను నిలిపివేయాలి. ప్రజల భద్రతకు ఎట్టి పరిస్థితుల్లోనూ విఘాతం కలగరాదు అని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తరువాత పునుగోడు చెరువు, తాళ్లూరు, గుడిపాడు గ్రామాల్లో పర్యటించి ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను పరిశీలించారు. వాహనదారులు వాగులు దాటకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. తదుపరి హనుమంతునిపాడు మండలంలోని దాసరిపల్లి గ్రామంలో ఎర్రవాగు ఉధృతిని పరిశీలించి స్వయంగా జేసీబీ యంత్రాలతో జరుగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. నందనవనం పునరావాస కేంద్రాన్ని సందర్శించి అక్కడ తలదాచుకున్న బాధితులను పరామర్శించారు. వెలిగండ్ల మండలంలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న సజ్జ పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అత్యవసర సేవలు నిరంతరంగా కొనసాగించాలి. వైద్య సేవలు తాగునీటి సరఫరా, శానిటేషన్ వంటి కీలక రంగాల్లో అంతరాయం లేకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. తుఫాన్ కారణంగా జరిగిన నష్టంపై ప్రాథమిక అంచనా నివేదికను త్వరితగతిన సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని సూచించారు. ప్రజలకు కష్టాలు వచ్చిన ప్రతి సమయంలో నేనుంటాను. పునరుద్ధరణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు. ప్రతి గ్రామంలో పరిస్థితులను దగ్గరగా పరిశీలించి ప్రజల భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదే విధంగా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన బాధితులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ముందస్తు చర్యలతో ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా సమర్ధవంతంగా చర్యలు తీసుకున్నారు అని తెలిపారు. తుఫాన్ సహాయక చర్యల్లో పాల్గొన్న ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు, సిబ్బందికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో చాలా సంవత్సరాల తర్వాత వాగులు, చెరువులు నిండిపోవడం శుభ పరిణామంఅని అన్నారు. ఈ పర్యటనలో మండల పార్టీ అధ్యక్షులు కొండ కృష్ణారెడ్డి, ఇంద్రభూపాల్‌రెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముచ్చుమూరి చెంచిరెడ్డి, బజాజ్ ఓబుల్‌రెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, అధికారులు, ఇన్‌చార్జ్ ఏంబీఏ జైనులుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల వల్ల ఇబ్బంది పడుతున్న పేదలకు ఆహార సరఫరా

## - 3 వ వార్డులో టీడీపీ నాయకుల సేవా కార్యక్రమం



**కనిగిరి, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు శంఖవరం ప్రాంతంలో వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గుడిసెల నివాసులకు ఆహార సరఫరా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాన్ని 3వ వార్డు అధ్యక్షులు ఏనుగు శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. వర్షపు నీటితో ఇబ్బంది పడుతున్న పేదలకు ఆహారం అందజేసి నాయకులు ఆప్యాయంగా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, బీసీ సెల్ అధ్యక్షులు పెన్నా వెంకటేశ్వర్లు, 5వ వార్డు అధ్యక్షులు రామ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగ పాతూరు, వార్డు నాయకులు మహ్మద్ కాశీం, కొండలు, టెండుల్కర్, కళ్యాణ్, శివరామిరెడ్డి, ముత్తుముళ్ల రమణారెడ్డి, పాచ్చు నవీన్, అలాగే కేఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు. పేదల పట్ల సానుభూతి చూపిస్తూ కష్టకాలంలో అండగా నిలిచిన టీడీపీ నాయకుల సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.

# లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే కందుల

## - ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర సహాయక చర్యలు చేపట్టాలని సూచన





**మార్కాపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

తుఫాను కారణంగా మార్కాపురం పట్టణం, మండల పరిధిలోని లోతట్టు ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఈ నేపథ్యంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి బుధవారం అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. పట్టణంలోని 16వ, 17వ వార్డుల్లో గృహాల మధ్య నిలిచిన వర్షపు నీటిని పరిశీలించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. వెంటనే డ్రైనేజ్ వ్యవస్థ సరిచేయాలని, నీటి తొలగింపునకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బొడిచర్ల వద్ద భారీగా ప్రవహిస్తున్న గుండ్లకమ్మ నదిని కూడా ఎమ్మెల్యే పరిశీలించారు. గుండ్లకమ్మ వాగు సమీప గ్రామాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల భద్రత మనకు అత్యంత ప్రాధాన్యమని, ప్రభుత్వం తరఫున తక్షణ సహాయక చర్యలు చేపడతామని తెలిపారు.

### తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో సహాయక చర్యలు :

శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు, మార్కాపురం పురపాలక సంఘ కమిషనర్ డివిఎస్ నారాయణరావు ఆధ్వర్యంలో పట్టణంలోని మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో అత్యవసర సహాయక చర్యలు చేపట్టారు. కమిషనర్ తెల్లవారుజామున 3 గంటల నుంచే ఫీల్డ్‌లో పర్యటిస్తూ, భగత్‌సింగ్ కాలనీ మరియు తిరుపతమ్మ గుడి వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో తగిన చర్యలు చేపట్టి పరిస్థితిని పర్యవేక్షించారు. కొండేపల్లి రోడ్డులోని కాలువ పొంగి పొర్లకుండా ప్రత్యేక బృందాలను నియమించి నిరంతర పర్యవేక్షణ చేశారు. కార్ స్టాండ్ వద్ద విరిగిపోయిన చెట్టును. జెసిబి సహాయంతో తెల్లవారుజామున 4 గంటలకే తొలగించి, ప్రజలకు మరియు వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. చిన్న బ్రిడ్జి వద్ద పేరుకుపోయిన జమ్ము మొక్కలను ఇంజినీరింగ్ మరియు శానిటేషన్ సిబ్బంది సహాయంతో తొలగించి, వర్షపు నీరు చెరువుకు చేరే విధంగా చర్యలు తీసుకున్నారు. రాజ్యలక్ష్మి కాలనీలో నిలిచిపోయిన వర్షపు నీటిని సచివాలయ సిబ్బంది మరియు శానిటేషన్ వర్కర్ల సహాయంతో తొలగించే పనులు నిరంతర పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. అలాగే మార్కాపురం–నాగులవరం రహదారి బ్రిడ్జిపై నీటి ప్రవాహం ఉన్న నేపథ్యంలో, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ అన్ని పనులను మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారని మార్కాపురం పురపాలక కమిషనర్ డివిఎస్ నారాయణరావు తెలిపారు.

30-10P□g9exHMNWJQE 9 VO_30-10P□g9exHMNWJQE.qxd 30/Oct/25 12:37 AM Page 1



# కార్టూన్లు ద్వారా తెలుగు వికాసం

అమరావతి, అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: సమకాలీన సామాజిక వ్యవస్థ సారమంతా ఒక కార్టున్ ద్వారా చెప్పే వచ్చు. హస్యం, వ్యంగ్యం, నిగ్గదీయడం అన్నింటి ఒక్క సారే కార్టున్ ద్వారా వెల్లడించవచ్చు. అటువంటి కార్టూన్లు ద్వారా తెలుగు భాషా వికాసాన్ని వృద్ధి చేయాలనే కీలక సంకల్పంతో ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో కార్టూన్లు పోటీలు నిర్వహించారు. శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీ, అమరావతి, గుంటూరు హైవేలో 2026 జనవరి 3, 4, 5 తేదీలలో నిర్వహించబడనున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభల సన్నాహాల్లో భాగంగా నిర్వహించిన "కార్టూన్లు ద్వారా తెలుగు వికాసం" పోటీల విజేతలను పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ప్రకటించారు. శ్రీరామ్‌శేషు (నెల్లూరు), సునీల్(అమలాపురం), శ్రీసరస (హైదారాబాద్) ప్రథమ. ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. బొమ్మన్(విజయవాడ). పర్శి నాయుడు (మన్యం జిల్లా). కోరాడ రాంబాబుకు ప్రోత్సాహక బహుతులు లభించాయి. వీరందరికి సభలో వాటిని అందజేస్తారు. ఈ పోటీలు తెలుగు భాషా, సంస్కృతి, భావప్రకటనల అభివృద్ధికి కార్టూన్ కళాకారులు అందిస్తున్న సేవలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నంగా ఉన్నాయని డా. గజల్ శ్రీనివాస్ అన్నారు.





# నష్టపోయిన ప్రతి ఎకరాకు సాయం

## ధాన్యం కొనుగోలు చేస్తాం: మంత్రి నాదెండ్ల మనోహర్

ఏలూరు/ పెదపాడు, అక్టోబరు 29 ప్రభాతవార్త: ఏలూరు జిల్లా పెదపాడు మండలం వట్లూరు గ్రామంలో నేలకొరిగిన వరిచేలను రాష్ట్ర పౌరసరఫరాలు శాఖ మంత్రి మరియు ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, వడ్డీలు కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు లు కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు వరిదుబ్బులను చూపించి, తమ బాధలను వ్యక్తం చేశారు. 1318 వరి రకం వేశామని ఒక ఏకరాకు 42 నుండి 44 బస్తాలు దిగుబడి వస్తాయని, గడ్డి కూడా ఎక్కువ వస్తుందని, పశువులకు పనిచేస్తుందని ఆశించామని తెలిపారు. విపత్తులను తట్టుకునే శక్తి 1318 రకానికి ఉందని అయితే రాత్రి కురిసిన భారీ వర్షాలు, భారీ ఈదురు గాలితో వరి పంటలు నేలకొరిగాయని రైతులను ఆదుకోవాలని కోరారు. స్పందించిన ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి ఎకరాను పారదర్శంగా నష్టం అంచనాలు వేసి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని, ఆందోళన చెందవద్దని రైతులకు భరోసానిచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని, కూటమి ప్రభుత్వం రైతులు ప్రభుత్వం అని మీకు అండగా ఉంటామన్నారు. ధాన్యం సేకరించిన 48 గంటల్లోగా రైతులు ఖాతాలో నగదు జమ చేస్తామని, ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన వరి పంటలకు గిట్టుబాటు ధర అందించటమే మా ప్రధమ కర్తవ్యం అన్నారు. నేలకొరిగిన వరిపంటను దుబ్బులుగా కట్టుకుని వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన మందులను డ్రోన్లు ద్వారా స్ప్రే చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు, సూచనలు పాటించి పంటలను చేతికి వచ్చేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ 1318 వరి రకం ఎటువంటి విపత్తులను తట్టుకునే శక్తి ఉందని ఇక్కడ ఎక్కువ మంది రైతులు 1318 వరి రకం వేసుకున్నారని తెలిపారు. తుపాన్ ప్రభావంతో అధిక వర్షాలు, అధిక గాలులు వీచుటవలన రాత్రికి నేలకొరిగాయని తెలిపారు. ఈ ప్రాంత రైతులను ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ బాషా, ఎడిఇ ఇ.అనిత కుమారి, మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ ఖాసీమ్, గ్రామ సచివాలయ సిబ్బంది, రైతులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా కార్తీకమాస పూజలు

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 29 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో బుధవారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు. దుర్గమ్మవారిని బుధవారం హైకోర్టు నూతన నా  య్యమూర్తి సుభేందు సమేత దంపతులు దర్శించుకున్నారు. వారికి ఇఓ దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులతో చైర్మన్ బొర్రా రాధాకృష్ణ ముచ్చటించారు.



# గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు ధ్వంసం

కాణిపాకం, అక్టోబరు 29 ప్రభాతవార్త: కాణిపాకంలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలడంతో ఇల్లు పూర్తిగా ధ్వంసం కాగా మహిళలకు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి వివరాలిలావున్నాయి. కాణిపాకం ఎస్సీ వాడకు చెందిన చిన పాపమ్మ అనే మహిళ బుధవారం ఉదయం వంటగదిలో టీ తయారు చేసుకోవడానికి వెళ్లి స్టవ్ వెలిగించింది. దీనితో ఉన్నట్టుండి మంటలు చెలరేగి సిలిండర్ పేలడంతో ఆమెకు నిప్పంటుకొని తీవ్ర గాయాలయ్యాయి. సిలండర్ పేలుడు దాటికి ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. గాయపడిన చిన్న పాపమ్మను 108 అంబులెన్స్ ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం రాణిపేట సిఎంసి ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని కాణిపాకం ఎస్ఐ నరసింహులు తమ సిబ్బందితో కలసి సందర్శించి సిలెండర్ పేలుడుకు సంబంధించి కారణాలను పరిశీలించారు.



# నచ్చనేరిలో గిరిజనులతో మమేకమై...

శ్రీకాళహస్తి రూరల్, అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుపానుతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నష్టపోయిన బాధితులను పరామర్శించుకుంటూ, ప్రభుత్వం ప్రకటించిన సహాయాన్ని అందిస్తూ, భారీ వర్షాలతో మత్యువు పాలైన వారి కుటుంబాలను పరామర్శించుకుంటూ బుధవారం శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పర్యటించారు. ఏర్పేడు మండలంలోని నచ్చనేరి గిరిజన కాలనీలో తీవ్ర నష్టం వాటిల్లింది. ఇక్కడ సుమారు 60కుటుంబాలు నివాసముండగా 25 గుడిసెలు నేలకొరిగాయి. మంగళవారం ఉదయం సమాచారం అందటంతో మహిళా అధికారులైన సకాలంలో స్పందించారు. తహశీల్దార్ భార్గవి, ఎంపిడిఓ డాక్టర్ సౌభాగ్యం కాలనీకి చేరుకొని పరిస్థితులను సమీక్షించారు. వెంటనే గుడిసెలు కూలిన వారిని 'పునరావస కేంద్రానికి' చేర్చారు. వారికి భోజన సదుపాయాలు కల్పించారు. శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అధికార, రాజకీయనాయకులతో నచ్చనేరి చేరుకున్నారు. అక్కడ గిరిజనుల సమస్యలను సావధానంగా విన్నారు. ఓ సాదాసీదా వ్యక్తిగా వారితో కలసి నేలపై కూర్చున్నారు. గిరిజనుల గోడును విన్నారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి పక్కాగృహాలు నిర్మాణం చేపడతామన్నారు. మీకు ఆదుకోవటానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్దంగా ఉందన్నారు. అలాగే మీకు సహాయ సహాకారాలు అందించుటకు ఎల్లవేళల్లో నేనున్నానని వివరించారు. నిరాశ్రయులైన వారికి ప్రభుత్వం ప్రకటించిన 25కిలోల బస్తా బియ్యంతో పాటు నిత్యావసర సరకులను శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అందించారు. ఎంఎల్ఏతో పాటు తహశీల్దార్ భార్గవి మండల అధికారులు, గ్రామ కార్యదర్శులు, మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు, మాజీ జడ్‌పిటిసి పేరం ధనంజయులు నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు పొన్నారావు తదితరులున్నారు.

# ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ జాతీయ పరిశీలకురాలిగా అదితా స్వప్న



హైదరాబాద్,అక్టోబరు 29,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ జాతీయ పరిశీల కురాలిగా అదితా స్వప్న నియమితుల య్యారు. ఈమేరకు అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ జాతీయ పరిశీ లకురాలిగా బి.అదితా స్వప్నను నియమిస్తూ బుధవారం ఉత్త ర్వులు అందించారు.గతంలో అదితా స్వప్న బీహార్, పుదుచ్చేరి ,అండమాన్,నికోబార్ దీవులకు జాతీయ పరిశీలకురాలిగా విజయవం తంగా పని చేశారు. ఆమె అంకిత భావం, సామర్థ్యంను కాంగ్రెస్ అగ్రనేతల రాహుల్ గాంధీ గుర్తించి, ఆంధ్రప్రదేశ్ బాధ్యతను ఇప్పుడు ఆమెకు అదనంగా అప్పగిం చాలని సూచించడంతో ఈ నియామకం జరిగింది. అదితా స్వప్న మాట్లాడుతూ నాపై విశ్వాసం ఉంచి నూతన బాధ్యతను అప్పగించినందుకు రాహుల్ గాంధీకి, అల్కా లాంబాకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలి పారు. ఆమె నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్‌లో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి, రాహుల్ గాంధీ దార్శనికత, నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.



లోకోషెడ్ సీనియర్ డిఇగా నియమితులైన సి.వీరయ్య

# రైల్వే విద్యుత్ అధికారులకు స్థానచలనం


గుంతకల్లు రైల్వే, అక్టోబరు 29 ప్రభాతవార్త; దక్షి ణ మధ్య రైల్వే గుంతకల్లులో పనిచేస్తున్న విద్యుత్ విభాగం అధికారులకు స్థానచలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నత అధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు సీనియర్ డిఇ టిఆర్ ఎస్‌ఓగా పనిచేస్తున సి వీరయ్యను స్థానిక విద్యుత్ లోకోషెడ్‌కు సీనియర్ డిఇ టిఆర్‌ఎస్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో గుంతకల్లు విద్యుత్ లోకోషెడ్ టీఆర్‌ఎస్ డిఇగా పనిచేస్తున ఆర్ నాగేశ్వరరావును గుంతకల్లు డివిజనల్ టిఆర్‌ఎస్‌ఓ డిఇగా నియమించారు.

# కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో రాజగోపురముల శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలు

గుంతకల్లు, అక్టోబరు 29 ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో రాజగోపురముల శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారం భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. శిఖర కలశాలకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొన్నారు. ఉదయం వేదపండితులు శ్రీసీతారామ లక్ష్మణ సహిత నెట్టికంటి ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తులకు పూజలు నిర్వహించారు. ప్రాతఃకాల ఆరాధన, పరిషత్ విజ్ఞాపన, రక్షాబంధనం, మృత్సంగ్రహణ, యాగశాల ప్రవేశం, గోపూజ, అగ్ని ప్రతిష్ఠ, రామాయణ, చతుర్వేద పారాయణములు, 18 కలశములకు పంచగవ్య స్వపనం, అర్చన, పూర్ణాహుతి, మంగళా శాసనంతో పాటు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కన్నుల పండువగా సాగిన నగర శోభాయాత్ర

పాత గుంతకల్లు వద్ద వెలసిన ఆంజనేయస్వామి దేవాలయం నుండి నిర్వహించిన హనుమాన్ నగర శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర, రామాయణ, చతుర్వేద పారాయణములు, మహా కుంభ స్థాపన, ద్వారా తోరణ ధ్వజ కుంభారాధన, ఉప కుంభారాధనలు నిర్వహించారు. అగ్నిముఖము దిశగా 18 కలశాలు, ఉత్సవ మూర్తులను అశేష భక్త జనసంద్రం మధ్య ఊరేగించారు. చిన్నారుల వేషధారణ, మహిళల కోలాటం, గొరవయ్యల నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, తహశీల్దార్ రమాదేవి, అనువంశక ధర్మకర్త సుగుణమ్మ, కార్యనిర్వాహక అధికారి మేడేపల్లి విజయరాజు, ఆలయ అధికారులు వెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, మండల కన్వీనర్ రామన్నచౌదరి, నాయకులు బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, బిజెపి నాయకులు శేఖన్న, కొలిమి రామాంజనేయులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.







బైక్‌రైడ్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ డా॥ కంచర్లశ్రీకాంత్

# సామాజిక సేవలో యువత భాగస్వామ్యం

## - ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, అక్టోబరు 29 ప్రభాతవార్త: యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్లశ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం కుప్పంకు చెందిన ముగ్గురు యువకులు కుప్పం నుంచి శ్రీకాకుళం దాకా చేపట్టిన గ్రేట్ ఆంధ్రా రైడ్ కార్యక్రమాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కుప్పం యువకులు తమ పర్యటనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ప్లాస్టిక్ ఫ్రీ లక్ష్యంతో అవగాహన కల్పిస్తారని ఇది మంచి కార్యక్రమం అన్నారు. యువకుల యాత్ర విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం,పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్‌సురేష్‌బాబు, కడ సభ్యులు రాజ్‌కుమార్, సుగుణమ్మ, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, కార్పోరేషన్ డైరెక్టర్లు వేణుగోపాల్,తిరుమగళ్,రెస్కో డైరెక్టర్ ఆర్ముగం,మాజీ ఎంపిపి డా॥ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడులో భారీ జాబ్‌స్కామ్

## దర్యాప్తుచేయాలని చెన్నై పోలీసులకు ఇడి లేఖలు

చెన్నై అక్టోబరు 29: తమిళనాడు భారీ జాబ్ స్కామ్ బయటపడింది. రూ.35 లక్షలు లంచం చొప్పున తీసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు అమ్మేస్తున్న వైనం తాజాగా వెలుగుచూసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేపట్టిన సోదాల్లో ఈ భారీ కుంభకోణం బట్టబయలు అయ్యింది. తమిళనాడు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై విభాగంలో ఉద్యోగాల కోసం రూ.25 లక్షల నుంచి రూ.35 లక్షలు వరకు ముడుపులు తీసుకుంటున్నారు. ఓ మనీలాం డరింగ్ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేపట్టిన సోదాల్లో ఈ జాబ్ స్కామ్ బయటపడింది. తమిళనాడు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై విభాగానికి సంబంధించి 2024లో రిక్రూట్‌మెంట్ చేపట్టారు. ఇందులో అసిస్టెంట్ ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, జూనియర్ ఇంజినీర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితర పోస్టులు ఉన్నాయి. ఈ ఏడాది ఆగస్టులో తమిళనాడు ముఖ్య మంత్రి ఎంకే స్టాలిన్ స్వయంగా వీరికి నియామక పత్రాలు అందజేశారు. దాదాపు 150 మంది అభ్య ర్థులకు అనుకూలంగా పరీక్షల్లో రిగ్గింగ్ జరిగిందని తెలి పింది. ఇందు కోసం ఆయా అభ్యర్థుల నుంచి ఏకంగా రూ.25 లక్షల నుంచి రూ.35 లక్షలు చొప్పున లంచాలు తీసుకున్నట్లు గుర్తించామని చెప్పింది. దీనిపై దర్యాప్తు చేయాలని కోరుతూ తమిళనాడు పోలీస్‌లకు ఈడీ లేఖ రాసింది.

# ఢిల్లీలో స్వేచ్ఛగా జీవిస్తున్నా

## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా

న్యూఢిల్లీ, అక్టోబరు 29: భారత్‌లో స్వేచ్ఛగా ఉండగలుగుతున్నానని, అయితే తన కుటుంబానికి ఎదురయ్యే హింసాత్మక ఘటనల చరిత్రకార ణంగా కొంత అప్రమత్తంగా ఉంటున్నట్లు బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా అన్నారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తన పార్టీని నిషేధిస్తే మిలియన్లకొద్దీ బంగ్లాజనాభా ఎన్నికలను బహిష్కరిస్తారని ఆమె హెచ్చరించారు. అంతర్జాతీయ మీడియా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లా డుతూ తనవల్లనే బంగ్లాదేశ్‌లో అశాంతి పెరిగిందన్న ఆరోపణలను కొట్టిపారేసారు. 2024 జులై, ఆగస్టునెలల్లో ఎగిసిన నిరసనలకు క్షమాపణలు చెప్పాల్సిన పనిలేదని, ఇదంతా జాతివ్యతిరేక కుట్రలని ఆమె ఆరోపించారు. ఢిల్లీలో తాను స్వేచ్ఛగా నివసిస్తున్నానని, కుటుంబగత ఘటనల చరిత్రకారణంగా బయటకు వెళ్లలేకపోతున్నట్లు చెప్పారు. ఆనాటి బంగ్లాదేశ్ ఆర్మీచీఫ్ వకార్‌ఉజ్‌జమాన్ సలహా మేరకు షేక్ హసీనా బంగ్లాను వీడి భారత్‌కు వచ్చేసారు. తాను బంగ్లాదేశ్‌కు వెళ్లబోనని, తన పార్టీని నిషేధించి అధికారంలోకి వచ్చిన ఏపా లనలో అయినా కూడా తాను బంగ్లాదేశ్‌కువెళ్లనని భారత్‌లోనే ఉంటానని ఆమె స్పష్టంచేసారు. అయితే తాను స్వదేశానికి వెళ్లాలని ఎంతగానో తపిస్తున్నట్లు ఆమె చెప్పారు. సహేతుకమైన ప్రభుత్వం అన్ని పార్టీలను గౌరవించేప్రభుత్వం, రాజ్యాంగ నిబద్ధతను కాపాడే ప్రభుత్వం ఉన్నట్లయితే కచ్చితంగా తాను బంగ్లాదేశ్‌కు వెళతానని చెప్పారు.

# తెలుగు వర్సిటీ విస్తృతదిశగా ముందడుగు

## పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎపి ఉపాధ్యక్షుడు ఆచార్య డా. మునిరత్నంనాయుడు

### ఉత్తమ గ్రంథాలకు సాహితీ పురస్కారాల ప్రదానం




హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 29 ప్రభాతవార్త : తెలుగు విశ్వవిద్యాలయం కేవలం ఇరు తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా విశ్వవ్యాప్త విస్తృ తదిశగా అడుగులు వేసేందుకు కృషిచేస్తున్నట్లు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు ఆచార్య డి.మునిరత్నం నాయుడు అన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత విభజన చట్టం ప్రకారం ఉభయ తెలుగురాష్ట్రాల్లో వేర్వేరు పేర్లతో తెలుగు విశ్వవిద్యాలయం పూర్తిస్థాయిలో ఏర్పడడం శుభసూచక ్మన్నారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాల యంలో బుధవారం సాయంత్రం 2023 సంవత్సరానికిగాను తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలకు సాహితీ పుర స్కారాల ప్రదానోత్సవం జరిగింది. విశ్వవిద్యాల యం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆచార్య డి.మునిరత్నం నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేసి విశిష్ట అతిథులు ఎస్. రమేష్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, విస్తరణ సేవావిభాగం అసిస్టెంట్ డైరెక్టర్ రింగు రామమూర్తి తదితరులతో కలిసి 2023 సంవత్సరానికిగాను తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఎంపికైన ఉత్తమ గ్రంథ రచయితలను ఘనంగా సత్కరించి సాహితీ పురస్కారాలు, ఒక్కొక్కరికి రూ.20,116 నగదు పారితోషికం ప్రదానంచేసి అభినందించి ప్రసంగించారు. ముందుగా హను మంతరావు పురస్కార గ్రహీతలను సభకు పరిచయం చేయగా రామమూర్తి సమన్వయకర్తగా వ్యవహరించారు.

చివరిగా ఈ నెల 31న ఉద్యోగ విరమణ పొందుతున్న రింగు రామమూర్తిని ఉపాధ్యక్షుడు ఘనంగా సత్క రించారు.సాహితీ పురస్కార గ్రహీతలలో పద్యకవిత ప్రక్రియలోని ఉత్తమ గ్రంథం ధర్మపురీ వైభవం రచయిత ఒజ్జల నరహరిశర్మ; వచన కవిత నేను యౌగిక కావ్యం విశ్వర్షి వాసిలి; గేయకవిత తెలంగాణ రుబాయిలు డా. ఏనుగు నరసింహారెడ్డి; బాలసాహిత్యం చందమామ చెప్పిన కథలు డా. ఎం.హరికిషన్; కథ నా నుండి మన వరకు డా. టి.సం పత్‌కు మార్; నవల మాదిగ కొలుపు ఆచార్య పులికొండ సుబ్బాంచారి; సాహిత్య విమర్శ ద్విక్చక్రం ఆదెపు లక్ష్మీపతి; నాటకం రచ్చబండ రావుల పుల్లాచారి; అనువాదం మృత్యుంజయుడు డా. టి.సి.వసంత; వచన రచన తిరుపతి కథలు ఆచార్య వేట శ్రీనివాసులురెడ్డి; రచయిత్ర ఉత్తమ గ్రంథం స్వతంత్రత నుండి స్వాతంత్ర్యానికి డా. జంధ్యాల కనకదుర్గలు ఉన్నారు.

30-10pg6exHMNWJQE 10_30-10pg6exHMNWJQE.qxd 29/Oct/25 10:22 PM Page 1



# అన్నదాత... గుండెకోత

## పంటల సాగుపై మొంథా తుపాను ప్రభావం



## అన్నదాతలకు అపారనష్టం

### వేల హెక్టార్లలో దెబ్బతిన్న పంటలు

శ్రీకాకుళం, అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుపాను కారణంగా జిల్లా వ్యాప్తంగా వరి పంటకు భారీ నష్టం వాటిల్లింది. తుపాను వల్ల పొలాల్లో నీరు నిలవడం, ఈదురు గాలుల కారణంగా మొత్తం 2,025 హెక్టార్లలోని పంట దెబ్బతింది. ఈ విపత్తు కారణంగా సుమారు 4,801 మంది రైతులు ప్రభావితమైనట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా నివేదికలో వెల్లడించింది. ఈ మేరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాథ స్వామి వివరాలు వెల్లడించారు. ప్రాథమిక నివేదిక ప్రకారం, జిల్లాలోని 13 మండలాల్లోని 120 గ్రామాల్లో పంట నష్టం సంభవించింది. నీట మునిగిన/దెబ్బతిన్న పంటల్లో ప్రధానంగా వరి పంటకే అధిక నష్టం జరిగింది. మొత్తం దెబ్బతిన్న 2,025 హెక్టార్లలో 2,021 హెక్టార్లు వరి పంట కాగా, కేవలం 5 హెక్టార్లు మాత్రమే ఇతర పంటలు ఉన్నాయి. ఇచ్ఛాపురం మండలంలో 1,118 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. పాతపట్నంలో 168 హెక్టార్లలో పంట నష్టం జరిగి, 320 మంది రైతులు ప్రభావితమయ్యారు. నందిగాంలో 150 హెక్టార్లలో పంట నష్టం జరిగి 302 మంది రైతులు ప్రభావితమయ్యారు. వజ్రపుకొత్తూరులో 213 హెక్టార్లలో పంట దెబ్బతిని, 372 మంది రైతులు నష్టపోయారు. ఎచ్చెర్లలో 6 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. దెబ్బతిన్న పంటల్లో అధిక శాతం గింజ పడుతున్న దశలో ఉండడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ప్రాథమిక నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు, తుది నష్ట అంచనా తర్వాత రైతులను ఆదుకునేందుకు అవసరమైన సహాయక చర్యలు చేపడతామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. అలాగే జిల్లాలో ఉద్యాన పంటలకు స్వల్పంగా నష్టం వాటిల్లింది. జిల్లా ఉద్యానవన శాఖాధికారి రత్నాల వి. వరప్రసాద్ అందించిన నివేదిక ప్రకారం, ప్రధానంగా వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయి. మొత్తం 11.39 హెక్టార్లలోని జీడి మామిడి పంట, 0.40 హెక్టార్లలోని బొప్పాయి, 0.45 హెక్టార్లలోని అరటి తోటలు, 2 హెక్టార్లలోని కూర గాయల సాగుకు నష్టం వాటిల్లింది. ముఖ్యంగా మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లో జీడి మామిడి, పలాసలో కూరగాయల సాగు తీవ్రంగా ప్రభావితమైంది. కవిటి, కంచిలి, వజ్రపుకొత్తూరు మండలాల్లో కలిపి సుమారు 278 కొబ్బరి మొక్కలు నేలకూలి దెబ్బతిన్నాయి. తుపాను ప్రభావం జిల్లాలోని 10 మండలాల్లోని 53 గ్రామాల్లో తీవ్రంగా ఉంది.

## నేలనంటిన వరి పంట

### రూ.90 కోట్ల మేర నష్టం రైతుల్లో కలవరం



తణుకు, అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుపాను తీరం దాటింది... తీరం దాటిన సమయంలో భారీ ఎత్తున గాలులు వీచాయి... ఇదే సమయంలో వరి పంటపై విరుచుకుపడిన తుపాను ఇప్పుడు రైతులను కలవరపాటుకు గురిచేస్తోంది. తణుకు పరిసర ప్రాంతాల్లో ఖరీఫ్ పంట ప్రస్తుతం చివరి దశకు చేరింది. మరో వారం పది రోజుల్లో కోతకు వచ్చే దశలో తుపాను ప్రభావంతో నేలనంటింది. ఎకరాకు రూ.20 నుంచి రూ.25 వేలు వరకు పెట్టుబడి పెట్టిన రైతులు చేతికి అందివచ్చిన పంట వర్షార్పణం కావడంతో అన్నదాత కన్నీటి పర్యంతమవుతున్నాడు. తణుకు నియోజకవర్గ పరిధిలోని ఆయకట్టుపై ఇప్పటికే సుమారు రూ.90 కోట్ల మేర పెట్టుబడి పెట్టారు.

తణుకు నియోజకవర్గ పరిధిలోని ఇరగవరం, అత్తిలి, తణుకు మండలాల్లో 40,100 ఎకరాల విస్తీర్ణంలో 22,500 మంది రైతులు ఖరీఫ్ సాగు చేపట్టారు. సాధారణంగా 145 రోజులకు పంట కోతకు వస్తుంది. ఈదురు గాలులకు తట్టుకుంటుందనే ఉద్దేశంతో ఎక్కువ ఆయకట్టు పరిధిలో స్వర్ణ రకం విత్తనం సాగు చేశారు. ప్రస్తుతం పంట పాలు పోసుకునే దశలో, కొంత మేర గింజ గట్టిపడే దశలో ఉంది. ఇప్పటి వరకు సగటున ఎకరాకు రూ.20 నుంచి రూ.25 వేల వరకు ఖర్చు చేసినట్లు రైతులు చెబుతున్నారు. ఇప్పటికే బలమైన ఈదురు గాలులకు చేలలో కొంత భాగం వరి నేలకొరిగింది. దీంతోపాటు చేలల్లో నీరు వచ్చి చేరింది. 10 సెంట్ల భూమిలో పడిన వరిని నిలబెట్టి కట్టాలంటే నలుగురు కూలీలు అవసరమవుతున్నారని, రూ.3 వేలకు పైగా అదనపు ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. గింజ పాలు పోసుకొనే దశలో పడిన వరిని అంచనా ప్రకారం నిలబెట్టి కట్టలు కట్టినా పెద్దగా ప్రయోజనం ఉండదని పైగా వాపోతున్నారు. గింజ నాణ్యత కోల్పోవడం, తాలు గింజలు వంటి సమస్యల కారణంగా దిగుబడి బాగా తగ్గుతుందని ఈ చెబుతున్నారు. సొంత భూమి కొంత ఉంటే మరో నాలుగైదు ఎకరాలు కౌలుకి తీసుకొని సాగు చేస్తున్న రైతులే 80 శాతం మంది ఉన్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టారు. తుపాను ప్రభావం చూపితే ఇప్పటికే చర్యలతో పెట్టిన పెట్టుబడితో పాటు కౌలు చెల్లింపు మరింత భారమవుతుందని రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

## నీళ్లలో టిడ్కో అపార్ట్మెంట్ ఇళ్లు

కావలి (నెల్లూరు), అక్టోబరు 29 ప్రభాతవార్త: ఇటీవల వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు ముంథా తుఫాను వలన భారీ వర్షాలు కురవడంతో కావలి పట్టణంలో ఉన్న టిట్కో ఇళ్ల చుట్టూ నీళ్ల చేరి నందున అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు బుధవారం సిపిఎం పార్టీ నాయకులు అక్కడ పర్యటించి ప్రజల ఇబ్బందులను తెలుసుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడారు ఇళ్ల చుట్టూ నీళ్ల చేరడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ఇళ్ల నుంచి రోడ్లలో నడవలేని పరిస్థితి ఉన్నదని ఇళ్లలోనే ఉన్నందున జనజీవన పరిస్థితుల్లో కూడా ఇబ్బందిగా ఉన్నదని తెలియజేశారు. ఇప్పటికీ సుమారు వారం రోజుల నుండి వర్షాలు కురుస్తున్నందున తుఫాను వలన పనులు చేసుకునేటువంటి పేదలు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే సహాయాన్ని అందించి ఆదుకోవాలని వర్షపు నీళ్లు బయటకు వెళ్లేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి సంవత్సరం వర్షాలు కురిసినప్పుడు ఇదే పరిస్థితి ప్రజలు ఎదుర్కొంటున్నారని, ఇది చాలా అన్యాయమని ఎంతోమంది పేదలు ఈ నీళ్లల్లో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే టిట్కో ఇళ్ల చుట్టూ రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. అక్కడ నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు వై. కృష్ణమోహన్, భోగిశెట్టి కృష్ణయ్య, కె. చెన్నయ్య, ఎస్ కే ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.



## తాటి-చెట్టు పడి మహిళ మృతి

మామిడికుదురు, అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుపాను ప్రభావంతో వీచిన పెనుగాలుల కారణంగా తాటిచెట్టు మీద పడడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మామిడికుదురు మండలం మాకనపాలెం గ్రామానికి చెందిన గూడపల్లి వీరవేణి (49) అనే మహిళపై తాటిచెట్టు పడి మృత్యువాత పడింది. సమాచారం తెలిసిన వెంటనే పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అప్పటి వరకు కళ్లముందు తిరిగిన వీరవేణి ఆకస్మాతుగా విగతజీవిగా మారడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలేపిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

## ప్రమాదపుటంచున చెరువులు



వింజమూరు (నెల్లూరు), అక్టోబర్ 29, ప్రభాతవార్త: మొంథా తుపాన్ ప్రభావంతో వింజమూరు మండలంలో ఉన్న 31 చెరువులకు గాను 17 చెరువులు పూర్తిగా నిండినట్లు 12 చెరువులకు 75 శాతం నీరు చేరినట్లు, మరో రెండు చెరువులకు 25 శాతం నీరు చేరినట్లు ఇరిగేషన్ డీఈ రమణారావు తెలిపారు. బుధవారం ఇరిగేషన్ డీఈ రమణారావు, ఏఈలు మహేంద్ర, శ్రీనివాసరావు, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డితో కలిసి చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊటుకూరు, జువ్విగుంటపాలెం చెరువులు, ప్రమాదపుటంచున ఉన్నాయని, జువ్విగుంటపాలెం చెరువు అలుగు సమీపంలో బండ్ల బాట వద్ద నీరు బయటకు వస్తుందన్నారు. యుద్ధ ప్రాతిపదికన చెరువు కట్టకు మరమ్మత్తులు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఊటుకూరు చెరువు కట్ట బలహీనంగా ఉందని తొమ్మిది లక్షల రూపాయలతో ప్రతిపాదనలను పంపించడం జరిగిందన్నారు. ప్రస్తుతానికి కట్ట బలహీనంగా ఉన్న ప్రాంతంలో మట్టిని తోలి చదును చేసేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. నల్లగొండ బొడ్డు వాగు చెరువు, చంద్రపడియ చెరువు, బుక్కాపురం చెరువు, మలపరాజు వాగు చెరువు, శంఖవరం చెరువు, ఊటుకూరు ఊర చెరువు, తక్కెళ్ళపాడు చెరువు, రావిపాడు పెద్ద చెరువు, కాటేపల్లి పెద్ద చెరువు, తమీద పాడు వద్ద చెరువు, బాడవ చెరువు, ఇర్ల చెరువు, నల్లగొండ ఊర చెరువు, కాటేపల్లి ఊర చెరువు, రావిపాడు ఊర చెరువు, బత్తిన వారిపల్లి పెద్ద చెరువు, బొమ్మరాజు చెరువులు పూర్తిగా నిండాయన్నారు. ఎర్రబల్లి పాలెం పెద్ద చెరువు, వింజమూరు పాత చెరువు, రామలింగారెడ్డి పెద్ద చెరువు, ఎర్ర చెరువు, అంకాలమ్మ చెరువు, గుండె మడగల, ఏకమ్మ చెరువు, జువ్వుగుంటపాలెం, మిట్ట చెరువు నంది గుంట, ఏకిస్తిపురం పెద్ద చెరువు, ఏకిస్తీపురం గ్రామ చెరువు, నందిగుడి వాగు ఊటుకూరు పెద్ద చెరువు, చింతలపాలెం చెరువు, చాకలి కొండ చెరువులు 75 శాతం నిండాయని తెలిపారు. మోట చింతలపాలెం చెరువు, ఓబులమ్మ చెరువులకు 25శాతం నీరు చేరినట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. వారి వెంట ఏగినేని శ్రీనివాసులు రైతులు ఉన్నారు.

## నష్టం కలిగించిన మొంథా



తిరుపతి (జిల్లా డెస్క్), అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుపాన్ బలహీనపడి తీరం దాటినా తిరుపతి జిల్లాలో భారీ నష్టం కలిగించింది. మొంథా తుఫాన్తో గత మూడురోజులు విడవకుండా భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షాలకు తిరుపతిజిల్లాలో తిరుపతి రూరల్ మండలం, చంద్రగిరి, రామచంద్రాపురం, రేణిగుంట, ఏర్పేడు ,శ్రీకాళహస్తి, వెంకటగిరి, నారాయణవనం, తుంబూరు, సత్యవేడు, బిఎన్ కండ్రిగ, గూడూరు, తడ, సూళ్ళూరుపేట మండలాల్లో పంటలు నీటమునిగాయి. ప్రధాన రహదారులపై వరదనీరు నిలిచి దెబ్బతిన్నాయి. బుధవారం ఉదయం వాన ఆగడంతో అనేక మండలాల్లో వరద పరిస్థితులు, పంట నష్టంపై

### నీటమునిగిన పంటలు... బాధితులకు సహాయం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, డిఆర్ఒ నరసింహులు, ఆర్డిఒ రామ్మోహన్, జిల్లా సిఎస్ఒ శేషాచలంరాజుతో కలసి పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో వరదలకు నిరాశ్రయులైన, పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలతో మాట్లాడారు. వారికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఒక్కో కుటుంబానికి 3వేల రూపాయలు నగదు, 25 కిలోల బియ్యం, కేజీ కందిపప్పు, చక్కెర, నూనెలు, ఉల్లిగడ్డలు, ఉల్లిపాయలు అందజేశారు. పునరావాస కేంద్రాల నుండి వారి నివాసానికి వెళ్ళే వారికి ప్రతికుటుంబానికి నగదు సాయం అందించారు. ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని యుద్ధప్రాతిపదికన అంచనా వేయాలని కలెక్టర్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ వెంకటేశ్వరు నారాయణవనం మండలం తుంబూరు. శ్రీకాళహస్తి, బిఎన్కండ్రిగ, కారనిమిట్టరప్రాంతాల్లో వద్ద కాజ్వేలను తనిఖీ చేశారు. ప్రజలు చెరువులు, నదీకాలువల వద్ద జాగ్రత్తగా ఉండాలని సూచించారు. భారీ వరదలతో పంటపోలాల్లోకి నీరు చేరిందని, నీరు పొలాలకు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులందరికీ సకాలంలో యూరియా సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## ఆర్టిజిఎస్ కేంద్రం నుంచి మంత్రి లోకేష్ సమీక్ష



సచివాలయం, అక్టోబరు 29 ప్రభాతవార్త: వివిధ జిల్లాల్లో మొంథా తుఫాను తీవ్రత, ఇప్పటివరకు జరిగిన నష్టంపై ఉన్నతాధికారులతో ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమీక్షించారు. మొంథా తుఫాన్ వల్ల కలిగిన నష్టంపై ప్రాథమిక అంచనాలు త్వరితగతిన రూపొందించాలని అదికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణపై అధికారులను ఆరా తీశారు. ప్రధానంగా కోనసీమ, కృష్ణా, బాపట్ల, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండి బాధితులకు అవసరమైన సహాయక చర్యలు చేట్టాలని అది పార్టీ కర్తవ్యంగా ప్రతి ఒక్కరూ భావించాలని కోరారు. నష్టపరిహారం అంచనా తర్వాత కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పూర్తిగా పరిహారం అందేలా కృషిచేస్తామన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని గుర్తించేలా అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని కోరారు. త్రాగునీరు వైద్యసేవలు అందరికి సకాలంలో అందాలని అధికారులను ఆదేశించారు.



## ప్రమాదకరంగా కలుజులు

నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబరు 29 ప్రభాతవార్త: పాలకుల అశ్రద్ధ ప్రజలకు శాపంగా మారింది. తుఫాన్లు భారీ వర్షాలు సంభవించిన ప్రతి ఏటా కలుజుల్లో రాకపోకలు సాగించలేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇది ఎక్కడో కాదు నెల్లూరు- తాటిపర్తి మార్గంలో ఉన్న పొట్టేపాలెం కలుజు, ములుమూడి చెరవుఉ కలుజు. ఈ రెండు కలుజుల్లో వర్షాల సీజన్లో రాకపోకలు సాగించే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు, వామపక్ష పార్టీలు ఈ కలుజులపై బ్రిడ్జిలు నిర్మించమని ధర్నాలు కూడా చేపట్టారు. అయినా పాలకులకు కనువిప్పు కలగలేదు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు మరో సారి అవస్థలు ఏర్పడ్డాయి. రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డ సందర్భాల్లో అధికారంలో ఉన్న నేతలు కలుజు వద్దకు వచ్చి మట్టి కట్టను మరో మారు పటిష్టం చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారానికి మార్గం చూపలేకపోతున్నారు. ఈ మార్గంలో రెండు పుణ్య క్షేత్రాలను వేలాదిగా ప్రజలు నిత్యం సందర్శిస్తుంటారు. ఒకటి వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కాగా, రెండోది జొన్నవాడ కామాక్షితాయి ఆలయం ఉన్నాయి. అంతే కాక ఈ మార్గంలో ఉండే అనేక గ్రామాల నుంచి వేలాదిగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అనేక మంది నెల్లూరులో చిరు ఉద్యోగాలు చేసుకునే వారు సైతం ప్రతి రోజు ద్విచక్ర వాహనాల్లో ప్రయాణాలు సాగిస్తుంటారు. వీరందరికి వర్షాకాలం వచ్చిందంటే గుండెల్లో గుబులు పుట్టుకుంటుంది. నీళ్లు దాటే క్రమంలో ఏమవుతుందో ఏమో నన్న బెంగతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు సాగిస్తుంటారు. ఇకనైనా అధికారులు, నేతలు ఈ ప్రాంతాలను మరో మారు పరిశీలించి ఈ రెండు కలుజులపై శాశ్వతంగా బ్రిడ్జిలు నిర్మించి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆ ప్రాంత ప్రజలంతా కోరుతున్నారు.



కోత గురైన రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు, టిడిపి నాయకులు

## ధ్వంసమైన రోడ్లు... రాకపోకలు బంద్

వెంకటగిరి, అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా వెంకటగిరి మండల పరిధిలోని పలు రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు, మండల పార్టీ అధ్యక్షులు పప్పు చంద్రమోళి రెడ్డి ఆధ్వర్యంలో బృందం మంగళవారం పలు ప్రాంతాలను సందర్శించింది. మొదటగా పాలకొండ సత్రం వరవ కాలువ సమీపంలోని టీబీ పల్లి రహదారిని పరిశీలించారు. వరద నీరు ఎక్కువగా రావడంతో రహదారి పూర్తిగా అధ్వానస్థితికి చేరిందని, తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాల్సిన అవసరముందని చంద్రమోళి రెడ్డి తెలిపారు. తదుపరి పాలెంకోట కల్వర్టును పరిశీలించి, డ్యామ్‌లోని వరద నీటి స్థితిగతులను సమీక్షించారు. డ్యామ్ గేట్ల వద్ద వాల్వులు తుప్పు పట్టి పనిచేయకుండా స్టక్ అయినట్లు గుర్తించడంతో, వెంటనే మరమ్మతులు చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో ఏఎంసీ చైర్మన్ పునుగోటి విశ్వనాథం, పట్టణ అధ్యక్షులు అవ్వారు సత్యనారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ సూరి, లాలాపేట సొసైటీ అధ్యక్షులు గొల్లగుంట వెంకటముని, యాతులూరి సొసైటీ అధ్యక్షులు గుత్తికొండ బాబురావు, యూనిట్ ఇంచార్జ్ చాట్ల రాజా, ఆయకట్ట అధ్యక్షులు శ్రీనివాసులు, మండల తెలుగుయువత అధ్యక్షులు పి.ఎం.శివనారాయణ, బూత్ కన్వీనర్ చాట శేఖర్, అక్కుపల్లి వెంకటేశ్వర్లు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల మురళి, పాలెంకోట ఆయకట్ట అధ్యక్షులు ముదిముక్కుల దనయ్య, పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నీట మునిగిన పంట పొలాలను పరిశీలిస్తున్న సత్యవేడు టీడీపీ పార్టీ కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి

## వరద బాధిత రైతులకు పరామర్శ

బుచ్చినాయుడు కండ్రిగ, అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన వరద బాధిత రైతులను సత్యవేడు టీడీపీ పార్టీ కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి పరామర్శించి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వెంటనే మొంథా తుఫాను ప్రభావం వలన మండలంలో వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్న పంట పొలాలను, బొగడలు పడిన చెరువు కట్టలను, కాజ్‌వేలను పరిశీలించారు. కుక్కంబాకం పంచాయతీ బైరవారిగుంట తూముకి బొగడపడి గ్రామంపైకి వస్తున్న నీటి ప్రవాహాన్ని గమనించి గ్రామస్తుల సమక్షంలోనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పునరుద్ధరణ చర్యలు చేపట్టామని ఆదేశించారు. కారణి పంచాయతీలో దెబ్బతిన్న పంట పొలాలను సందర్శించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున తక్షణ సహాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు, మునిచంద్రనాయుడు, మధు నాయుడు, కార్తీక్‌చౌదరి, మనోహర్‌నాయుడు, రవి నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్ యాదవ్, మండల ఐటీడీపీ రమేష్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంప్‌హౌస్‌లో ఇరుక్కుపోయిన ముగ్గురు సిబ్బంది

### సురక్షితంగా బయటకు తెచ్చిన యంత్రాంగం



అద్దంకి, అక్టోబరు 29 ప్రభాతవార్త: గుండ్లకమ్మ నీటిలో చిక్కుకున్న ముగ్గురు రక్షిత మంచినీటి పథక విభాగంలో పనిచేస్తున్న కార్మికులను ఎట్టకేలకు అధికారులు బుధవారం సాయంత్రం బయటకు తీసుకొచ్చారు. అందిన వివరాలు ప్రకారం గుండ్లకమ్మ నది ప్రక్కన ఫారెస్టు సమీపంలో రక్షిత మంచినీటి పథకం పంప్‌హౌస్‌లో మంగళవారం రాత్రి విధులు నిర్వహించేందుకు ఇరువురు సిబ్బంది, నరేంద్ర, బాబురావులను ఊటబావి వద్దకు వెళ్ళారు. కరెంటు లేకపోవడంతో మోటార్ సహాయంతో పంప్‌హౌస్‌ను రన్ చేశారు. ఉదయం డ్యూటీలు మారే సమయంలో వీరి వద్దకు మరొ కార్మికుడు చేరుకున్నారు. అయితే కొద్ది సమాయానికే గుండ్లకమ్మ నదిలోనే వరద ఉధృతి పెరిగి, పంప్‌హౌస్ చుట్టూ వరదనీరు చేరి, వీరు బయటకు రాలేక పోయారు. ఫోన్ ద్వారా వీరు మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది సహాయంతో పడవ తీసుకొని, అక్కడికి చేరుకున్నారు. అయితే పడవలో వీరిని తీసుకొని ప్రయాణించే సమయంలో బరువు ఎక్కువై పడవ ఒరిగిపోవడంతో చెట్లను పట్టుకొని వదరలో వుండిపోయారు. వెంటనే ఫిష్ రీస్ యూనియన్ నాయకుడు కుమార్‌కు సమాచారం ఇవ్వడంతో కొందరు జాలర్లు తీసుకొని పడవతో అక్కడికి చేరుకున్నారు. ఆ పడవ సహాయంతో జాలర్లు వీరిని క్షేమంగా ఒడ్డుకు చేర్చినట్లు చీరాల డిఎస్పి ఎండి మొయిన్ వెల్లడించారు. ఈ రిస్క్ ఆపరేషన్‌లో మున్సిపల్ కమీషనర్ రవీంద్ర, సి.ఐ. సుబ్బరావు, ఫైర్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు, తహశీల్దార్ శ్రీచరణ్, పట్టణ టిడిపి నేతలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్ని సిబ్బందిని క్షేమంగా బయటకు తేవడంపై డిఎస్పి అభినందించారు. జాలర్ల యూనియన్ నాయకుడు కుమార్‌ను జాలర్లను డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ రిస్క్ ఆపరేషన్‌లో సహకరించిన ప్రతి ఒక్కరిని డిఎస్పి అభినందించారు.

30-10P g7exHMNWJQE 11_30-10P g7exHMNWJQE.qxd 29/Oct/25 11:49 PM Page 1





## పొంగిపొర్లుతున్న పాలేరు, మున్నేరు వాగులు

**- నీట మునిగిన వరి, పత్తి, మొక్కజొన్న పొలాలు**

**- ఆంధ్రా-తెలంగాణ రహదారుల్లో రాకపోకలు బంద్**

జగ్గయ్యపేట, అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుపానుతో కురుస్తున్న భారీ వర్షాలతో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోగల పాలేరు, మునేరు, వేపలవాగు, ఎర్రకాల్వ, గిన్నెచెరువు, పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలాల పరిధిలోని చెరువులు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆ రోడ్డుమార్గాలపై ప్రయాణాలను నిలిపివేస్తున్నట్లు బ్యానర్లు ఏర్పాటుచేసి, ప్రత్యేక పోలీస్ పికెట్ నిర్వహిస్తున్నారు. వత్సవాయి మండలం లింగాల వద్ద బుధవారం రాత్రి మునేటి బ్రిడ్జిమీదుగా నీరు ప్రవహిస్తుండటంతో తెలంగాణాకు పోవు ఈరహదారిలో రాకపోకలను నిలిపివేశారు. నందిగామ ఏసిపి తిలక్, స్థానిక సిఐ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ ఎస్ఐ గణేష్‌వర్మ లింగాల మునేటి బ్రిడ్జిని పరిశీలించి లోతట్టు ప్రాంతాల వారిని అప్రమత్తంచేసి సురక్షిత ప్రాంతాలకు చేర్చారు. జగ్గయ్యపేట పట్టణంలో ఇండ్లలోనికి నీరు ప్రవహిస్తుండటంతో నివాశితులు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ కృష్ణారావు, తహసీల్దార్ పెద్ది మనోహర్, నందిగామ ఆర్‌డిఓ బాలకృష్ణ, స్థానిక సిఐ పి.వెంకటేశ్వర్లు, ఎస్ఐలు, కౌన్సిలర్లు కంచేటి గీతారాణి, వట్టెం మనోహర్ తదితరులు వరద ముంపు ప్రాంతాలను సందర్శిస్తూ బాధితులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. సిఐ వెంకటేశ్వర్లు సొంతఖర్చుతో తిరుమలగిరి గ్రామంలో గుడిసెలు ఖాళీచేసిన నిర్వాసితులు దాదాపు 100 మందికి భోజనాలు ఏర్పాటుచేశారు. వారిని ఎంపియుపి పాఠశాలలోని పునరావాస కేంద్రానికి తరలించారు. జగ్గయ్యపేట డివిజన్‌లో మొక్కజొన్న, పెసర, మినుము 1500ల ఎకరాల్లో సాగులో ఉండగా తుపాను కారణంగా 2 వేల ఎకరాల వరి, 2500ల ఎకరాల పత్తి, 150 ఎకరాల మొక్క పంటలకు నష్ట వాటిల్లినట్లు ప్రాథమిక పరిశీలనలో గుర్తించినట్లు వ్యవసాయ శాఖ ఏడి మీడియాకు తెలిపారు. కాగా స్థానిక దివంగత వ్యాపారి పేరూరి బ్రహ్మ ఉపేంద్రరావు- భారతి ట్రస్టు ఆధ్వర్యంలో పోలీ శ్రీనివాసరావు మున్సిపల్ ఎలక్ట్రికల్ సిబ్బందికి ఏర్పాటుచేసిన రెయిన్‌కోట్లను ఎమ్మెల్యే రాజగోపాల్ చేతులమీదుగా పంపిణీచేశారు.

# జలదిగ్బంధంలో ఒంగోలు





**● ప్రకాశం జిల్లాను వణికించిన మొంథా ● జోరువాన, ఈదురు గాలులతో జనం అవస్థలు**

**● నేలకొరిగిన చెట్లు, పొంగిపొర్లుతున్న వాగులు ● నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు**

ఒంగోలు, అక్టోబరు 29 ప్రభాతవార్త: సాగర్ తీరంలోని ఒంగోలు నగరంపై మొంథా తుపాన్ తీవ్ర ప్రభావం చూపింది. బీకర గాలులకు పెద్ద సంఖ్యలో చెట్లు పడిపోయాయి. మంగళవారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై రోజంతా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. జలాశయాలు, నిండుకుండలా మారాయి. దీని ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండగా జనజీవనం స్తంభించిపోయింది. పలు ప్రాంతాల్లో చెట్లు నేలకు వరిగాయి. దూం ప్రాంతాల్లో సముద్రం సుమారు 100 నుండి 150 మీటర్ల మేర ముందుకు వచ్చింది. కెరటాలు ఎగిసిపడడంతో అధికారులు స్థానికులను అప్రమత్తం చేశారు. మంగళవారం అర్ధ రాత్రి వరకు జిల్లాలో వర్షం పడుతూనే ఉంది. జిల్లా యంత్రాంగం ప్రతిష్ట ఏర్పాట్లు చేసింది. జిల్లాలో భారీ, కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు కురిశాయి. అధికారులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరికలు చేశారు. తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న దాంతో బుధవారం కూడా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలకు కలెక్టర్ రాజాబాబు సెలవు ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా చెరువులు అలుగుపారుతుంటే పొంగిన వాగులు, వంకలతో రహదారులు జలమయమై రాకపోకలు నిలిచిపోయాయి. కొన్ని చోట్ల చెట్లు పడిపోయి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా ఒంగోలు నగరం నీటిమయంగా మారింది. ఏటుచూసినా నీరు.. నీటిలోనే ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రవాణా నిలిచిపోయింది. విద్యుత్‌కు అంతరాయం కలిగింది. ఒంగోలు నగరంలోని జవహర్ నవోదయ విద్యాలయం తరగతి గదులు, వంటరూములు నీట మునగడంతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. అదే కొన్ని కార్ల షోరూంలలోకి నీరుచేరింది. వివిధ పనుల నిమిత్తం వాహనాలపై వచ్చిన వారు వరద నీటిలో చిక్కుకుని అవస్థలు పాలయ్యారు. అధికశాతం పొలాల్లోకి వరద నీరు చేరగా పలు చోట్ల పొగాకు, కంది, శనగ పంటలతో ముంపుకు గురవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. ఉద్యాన పంటల్లోకి మోకాలిలోతు నీరు చేరింది పలు చోట్ల మట్టి ఇళ్లలు కూలిపోయాయి. వర్షాల దాటికి జిల్లాలోని వాగులు, వంకలు, పొంగడంతో ఆయా మార్గాల్లో రాకపోకలు నిలిపివేశారు. పలు కాలనీల్లో వరద నీరు చేరడంతో ఇళ్లను ఖాళీ చేయించి వారిని రక్షిత కేంద్రాలకు తరలించారు. జిల్లాలో 700లకు పైగా చెరువులు ఉండగా దాదాపు అన్ని ఇప్పటికే నిండిపోయి అలుగు పారుతున్నాయి. మొంథా తుఫాన్ దాటికి కంభం చెరువు కూడా అలుగు పారుతుంది. ఆసియాలోనే రెండో అతి పెద్ద చెరువు అయిన కంభం చెరువు నిండి అలుగు పారుతుంది. ఒంగోలు- కర్నూలు రోడ్డు మార్గంలో సంతనూతలపాడు చెరువులో వరద నీరు బుధవారం ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో సంతనూతలపాడు- ఒంగోలు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మధ్యలో పేర్నమిట్ట చెరువు నుంచి కూడా వరద ప్రవాహం పెరగడంతో ఈ నీరంతా ఒంగోలు శివారు ప్రాంతాలకు చేరింది. ప్రధానంగా పోతురాజు కాలువకు ఇరువైపులా ఉన్న కాలనీల్లోకి భారీగా వరద వచ్చింది. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, సంతనూతలపాడు ప్రాంతంలో పర్యటించి వరద సహాయక చర్యలు చేపట్టారు. ఒంగోలు నగరంలోని వెంగముక్కల పాలెం, ఎరజర్ల గ్రామాల మధ్య నల్లవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఒంగోలు, కొత్తపట్నం మండలం మధ్య అల్లూరు వద్ద నల్లవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.



## శ్రీశైలం ఘాట్‌రోడ్‌లో విరిగిపడ్డ కొండచరియలు

**- హైదరాబాద్ - శ్రీశైలం - దోర్నాల మధ్య రాకపోకలకు అంతరాయం**

శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుపాన్ ప్రభావంతో శ్రీశైలంకు హైదరబాద్ నుండి, దోర్నాల వైపు నుండి రాకపోకలు అంతరాయం ఏర్పడింది. హైదరబాద్ నుండి శ్రీశైలంకు వచ్చే వాహనాలకు డ్యాం సమీపంలో కొండరాళ్లు విరిగిపడడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వీటిని తోలగించేందుకు స్థానిక టుటౌన్ సిఐ చంద్రబాబు సిబ్బందితో కలసి సంఘటన స్థలికి చేరుకుని జెసిబి సహాయంతో బండరాళ్లను తొలగించడంతో రాకపోకలు ప్రారంభమయ్యాయి. అదే విధంగా ప్రకాశం జిల్లా దోర్నాల వైపు నుండి శ్రీశైలంకు వచ్చే వాహనాలకు చెంచు గిరిజన గూడెం - తుమ్మలబైలు ఘాట్ రోడ్డులో కొండచరియలు విరిగిపడి చెట్లు అడ్డుపడంతో వాటిని తొలగించే క్రమంలో వాహనాలను దోర్నాల్లోనే నిలిపివేయడం జరిగింది. శ్రీశైలం నుండి దోర్నాల వైపు వెళ్లే వాహనాలను శిఖరం అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద నిలిపివేశారు. వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో విషయం తెలుసుకున్న శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు అక్కడికి చేరుకుని భక్తులకు ఇబ్బందలు లేకుండా వారికి ఉదయం పులిహోరాతో పాటు అల్పాహారంగా ఉప్మా, మధ్యాహ్నం బిస్కెట్లును, సాంబారన్నం, పెరుగు అన్నంను పంపిణి చేసారు. శ్రీశైలంలోని పాతళగంగ వద్ద కొండచేరియలు విరిగిపడ్డాయి. సమీపంలో ఎవ్వరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. లింగాలగట్టు చిన్న బ్రిడ్జి వద్ద వర్షం నీరు ఉధృతంగా ప్రవహింస్తుంది. అటవీశాఖకు చెందిన నివాసం గోడ కూలిపోయింది. దోర్నాల నుండి వచ్చే వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా ఎట్టకేలకు పునర్ధరించారు. తుపాన్ ఎడతేరిపి లేకుండా కురుస్తుడడంతో శ్రీశైలం, సుండిపెంట కాలనీల్లో రోడ్లన్ని జలమయంతో పొంగి పోర్లుతున్నాయి.

## ప్రాణాలను కాపాడిన డ్రోన్లు

బాపట్ల జిల్లా బ్యూరో, అక్ప్బరు 29 ప్రభాతవార్త: మొంథా తుఫాను సహాయక చర్యల్లో భాగంగా పరిస్థితి అంచనా వేసేందుకు ప్రభుత్వం డ్రోన్లను వినియోగించింది. బాపట్ల జిల్లా పర్చూరు వాగులో కొట్టుకుపోతున్న వ్యక్తిని డ్రోన్ ద్వారా అధికారులు గుర్తించారు. వెంటనే అలెర్టు కావడంతో వాగులో కొట్టుకుపోతున్న షేక్ మున్నా అనే వ్యక్తిని పోలీసులు కాపాడారు. ఇదే కాకుండా.. లోతట్టు ప్రాంతాలను అధికారులు, పోలీసులు డ్రోన్ల సాయంతో పర్యవేక్షి ంచారు. ఏమైనా ప్రమాదకర పరిస్థితులుంటే అధికార యంత్రాంగం వెంటనే అలెర్ట్ అయి సహాయక చర్యలు చేపడుతున్నారు. కొన్నిచోట్ల కొట్టుకుపోతున్న పశువులను డ్రోన్ల ద్వారా గుర్తించి ఒడ్డుకు చేర్చారు.



# ఆత్మకూరులో జలప్రళయం

**వరదనీటితో లోతట్టు ప్రాంతాల ప్రజలు విలవిల**

**విఆర్ఎస్పీ గేట్లు ఎత్తివేత... స్తంభించిన రాకపోకల బంద్**



ఆత్మకూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుపాన్ దెబ్బతో ఆత్మకూరులో ఒక్కసారిగా జలప్రళయం ప్రజలపై వచ్చిన్నట్లు కనిపించింది. తెల్లవారి చూసే సరికి కాలనీలు, రోడ్లు, చెరువులు, కుంటలు, వాగులు, నదులు, ప్రాజెక్టులు ఉప్పొంగి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఆత్మకూరు - దోర్నాల వెళ్లే ఘాట్ రోడ్డులో నల్లమల అటవీ ప్రాంతంలో గత రాత్రి నుంచి ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, అర్బన్ సిఐ రాము, రూరల్ సిఐ సురేష్‌కుమార్ రెడ్డి, ఎస్ఐ వెంకటనారాయణ రెడ్డి పర్యవేక్షణలో రాకపోకలు బంద్ చేశారు. శ్రీశైలం విజయవాడ, దోర్నాల, అమరావతి, ఒంగోలు, మార్కాపురం వెళ్లే వాహనాలను నంద్యాల మీదుగా పోలీసు అధికార యంత్రాంగం మళ్లించారు. మండల పరిధిలోని శ్రీపతిరావుపేట, ఇందిరేశ్వరం, వడ్లరామాపురం, కురుకుంద, ముష్టపల్లి, పెద్దఅనంతాపురం, సిద్దాపురం అలుగు గ్రామాలలో ఉధృత్తంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగి గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు పంట నష్టం వాటిలింది. జిల్లా ఉన్నాతాధికారుల ఆదేశాలతో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే మున్సిపల్ కార్మికులతో లోతటు ప్రాంతాలలో నిలిచిన వరదనీటిని, డ్రైనేజి కాల్వల ద్వార పంపించే విధంగా తమ సిబ్బందిని అప్రమత్తం చేసుకోని విధి నిర్వహనలో ముందుకు వెళ్లారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల రాకపోకలను డిఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో సిఐ రాము, రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ వెంకటనారాయణ రెడ్డిలతో ఉధృతం ప్రవహించే వాగుల వద్ద ప్రజలను అప్రమత్తం చేశారు. రెవెన్యూశాఖ మండల తహశీల్దార్ రత్నరాధిక పర్యవేక్షణలో విఆర్ఓలు, సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రజలకు కావాల్సిన వసతులు సదుపాయాలు, పునరావాస కేంద్రాలపై ఎప్పటికప్పుడు రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో కొనసాగించారు. ఆర్‌డిఓ నాగజ్యోతి ఆధ్వర్యంలో అన్ని మండలాల ప్రజా సమ్యలపై పర్యవేక్షణ చేశారు. మొంథా తుపాన్‌తో జలప్రళయం తట్టుకునే విధంగా ధైర్యం కల్పించారు. విఆర్ఎస్పీ డ్యామ్ 3గేట్లు ఎత్తడంతో రాకపోకలు నిలిచిపోయాయి.



## కొట్టుకుపోయిన కల్వర్టు

**అనంతగిరిలో 110 గ్రామాలకు రాకపోకలు బంద్**

అనంతగిరి(అల్లూరి జిల్లా), అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుపాన్ బీభత్సానికి అనంతగిరి మండలంలో గెడ్డలు పొంగి పొర్లుతుండడంతో.. దాదాపు 110 గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. తాడిగుడ జలపాతంకు వెళ్లే రహదారిలో కల్వర్టు పూర్తిగా కొట్టుకుపోయింది. మారుమూల గ్రామాల గిరిజనుల జనజీవనం స్తంభించింది. అరకులోయ చోంపికి వెళ్లే మార్గంలో వరద నీటి ఉధృత అధికమవడంతో.. అటువైపు రాకపోకలను రెవెన్యూ, పోలీసు అధికారులు నిషేధించారు. దీంతో.. 45 గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. కాగా, మరోపక్క లుంగుపార్తి పంచాయతీ పులుసు మామిడి దగ్గర రైగండువా ప్రాంతంలో కొండ చరియలు విరిగి పెద్ద పెద్ద బండరాళ్లు రహదారికి అడ్డంగా పడడంతో.. సమీపంలోని 5 పంచాయతీ పరిధిలో వున్న 73 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో గిరిజనులు పడుతున్నారు.

## దంపతులు ఆత్మహత్య



భీమడోలు(ఏలూరు), అక్టోబరు 29 ప్రభాతవార్త: కలుపుమందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసిన భీమడోలు గ్రామానికి చెందిన దంపతులు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. భీమడోలు గ్రామంలోని యువ దంపతులు గుండుమోలు సుధాకర్, భానుపూర్ణిమలు ఐదేళ్ల క్రితం ప్రేమించి పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నారు. వారికి మూడేళ్ళ కుమారుడు ఉన్నాడు. అయితే ఇటీవల భార్య భానుపూర్ణిమను గ్రామానికి చెందిన యువకుడు కఠారి మోహన్ గ్రామాంతరం తీసుకెళ్లడంతో సుధాకర్ కుటుంబ సభ్యులు భీమడోలు పోలీస్ స్టేషన్‌లో ఈనెల 7వ తేదీన కిడ్నాప్ కేసు పెట్టారు. 10రోజులు అనంతరం భానుపూర్ణిమ భర్త సుధాకర్ వద్దకు ఇంటికి తిరిగి రావడంతో భార్య భర్తలు భానుపూర్ణిమ, సుధాకర్‌లను పెద్దలు తాత్కాలికంగా దూరంగా ఉంచారు. ఈనేపథ్యంలో అవమానభారంతో ఉన్న సుధాకర్ దంపతులు భీమడోలు శివారు వ్యవసాయ క్షేత్రంలో శనివారం సాయంత్రం కలుపు మందుత్రాగి వీడియో సందేశం సోషల్ మీడియాలో పెట్టారు. ఈమేరకు భాను పూర్ణిమ మాట్లాడుతూ గ్రామానికి చెందిన కఠారి మోహన్ తనకు కుంకుమలాంటిది పూసి మాయమాటలు చెప్పి గ్రామం నుంచి బలవంతంగా తీసుకెళ్లాడని, మోహన్ అనే వ్యక్తి తమ జీవితంలోకి రావటం వల్ల తాము మానసికంగా కుంగిపోతున్నామని, తమకు పోలీసులు న్యాయం చేయాలన్నారు. సుధాకర్ మాట్లాడుతూ తన బిడ్డను జాగ్రత్తగా చూసుకోవాలని తలిదండ్రులను కోరారు. విషం తాగేముందు రాతపూర్వకంగా లేఖ రాసి, వీడియో తీసి సన్నిహితులకు పంపారు. లేఖపై ఇరువురు సంతకాలు చేశారు. వెంటనే గమనించిన బంధువులు వీరిని గ్రామంలో ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో ఏలూరు అక్కడ నుంచి గుంటూరు అస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ భార్య భానుపూర్ణిమ సోమవారం రాత్రి, భర్త సుధాకర్ మంగళవారం అర్ధరాత్రి 2గంటలకు చికిత్స పొందుతూ విరిద్దరూ మృతిచెందడంతో భీమడోలు గ్రామంలో విషాదఛాయలు అలుకున్నాయి. ఇ ప్పటికీ కేసు నమోదు కావడంతో రెండు రోజుల క్రితమే అరెస్టు చేసి మోహన్‌ను రిమాండ్‌కు పంపారు. భీమడోలు ఎస్ఐ బాషా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ముందస్తు చర్యలతో ప్రాణ, ఆస్తినష్టం తప్పింది



**- ఆర్టీజీఎస్ నుంచి సీఎం ఇచ్చిన సంహాలు, ఆదేశాలతో సత్ఫలితాలు - 99.1శాతం విధుల్లో వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది -రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

విజయవాడ, అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రణాళిక బద్ధంగా ముందస్తు చర్యలు తీసుకుని మొంథా విపత్తు నుంచి రాష్టాన్ని సీఎం చంద్రబాబు కాపాడారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. సుదీర్ఘ పరిపాలనా దక్షత కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ పెద్దగా తీసుకున్న చర్యల కారణంగానే ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని పేర్కొన్నారు. వాతావరణ శాఖ నుంచి తుపాన్ తీవ్రతపై హెచ్చరికలు వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు సచివాలయంలోని "రియల్ టైం గవర్నెన్ సిస్టమ్" (కేంద్ర)లోనే ఉంటూ రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ సచివాలయాల వరకు తీసుకోవాల్సిన చర్యలపై ఇచ్చిన సూచనలు, ఆదేశాలు సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ కొత్తగా జారీచేసిన ఎస్‌ఓపీ (ప్రామాణిక విధివిధానాలు) వల్ల వైద్యులు, సిబ్బంది విధులు నిర్వర్తించారని, 99.1శాతం వరకు విధుల్లో ఉన్నారని తెలిపారు. రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్లో మంత్రి సత్యకుమార్ బుధవారం తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు.

**కేంద్రం నుంచి ప్రధాని మోడీ భరోసా**

రాష్ట్ర సంరక్షకుడిగా ఉన్న చంద్రబాబుతో ప్రధాని మోడీ స్వయంగా మాట్లాడడమే కాకుండా వివరాల సేకరణ కోసం పీఎం కార్యాలయంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటరును ఏర్పాటుచేశారని మంత్రి సత్యకుమార్ తెలిపారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా కూడా తనతో మాట్లాదారని చెప్పారు. రాష్టానికి అవసరమైన సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్రం భరోసా ఇచ్చిందని తెలిపారు. ప్రసవానికి దగ్గర్లో ఉన్న సుమారు 2,500 మంది గర్భిణులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. యాంటీ స్నేక్ వీనం, యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్, ఇతర అత్యవసర మందులను జిల్లాల్లో అందుబాటులో ఉంచామన్నారు. మత్స్యకారులు ఉండే ప్రాంతాల్లో బోటు క్లినిక్‌లను సైతం ఏర్పాటుచేశామని తెలిపారు. అత్యవసర (108), 104 (సంచార వైద్యం) కొన్ని అంబులెన్సులను సహాయక చర్యల నిమిత్తం ప్రత్యేకంగా సిద్ధం చేసినట్లు తెలిపారు. 588 అత్యవసర కాల్స్‌కు తగ్గట్లు చర్యలు తీసుకున్నామన్నారు. వాతావరణ కేంద్రం హెచ్చరికల జారీ నుంచి వైద్య ఆరోగ్య శాఖ పూర్తి స్థాలో అప్రమత్తమై ముందస్తు చర్యలు చేపట్టిందని, కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు అపప్రమత్తంగా వ్యవహరించారన్నారు.

# విద్యుత్ సిబ్బంది సేవలు భేష్!

**ప్రతికూల పరిస్థితులకు ఎదురొడ్డి విధులు నిర్వర్తించారు**

**నూరు శాతం విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు**

**ఏపీ చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ ప్రశంసలు**



విజయవాడ, అక్టోబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి: మొంథా తుపాను సమయంలో విద్యుత్ సరఫరాకు ఎదురైనా ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమించి సమర్ధవంతంగా విద్యుత్‌ను ప్రజలకు అందించేందుకు సిబ్బంది చేసిన సేవలు అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కొనియాడారు. మొంథా తుపాను నేపథ్యంలో గత వారం రోజులుగా ఎప్పటికపుడు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎక్కడైతే తుపాను ప్రభావం ఉందో ఆయా ప్రాంతాలకు దాదాపు 11000 మందికి పైగా వివిధ క్యాడర్ల సిబ్బందిని మోహరించి పకడ్బందీ ప్రణాళికతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ల ఆధ్వర్యంలో ఎప్పటికపుడు వచ్చిన సూచనలు, ఆదేశాలను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నట్లు సీఎస్ తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టడం ద్వారా ప్రజలకు మెరుగైన అత్యవసర సేవలు అందించామని ఆయన పేర్కొన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఎంతో సాహోసోపేతంగా విద్యుత్ పునరుద్ధరణ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎక్కడైతే విద్యుత్ సరఫరా పునరుద్ధరించేందుకు ఆటంకాలు ఉన్నాయో, ఆయా ప్రాంతాల్లో ఇందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ప్రజలకు విద్యుత్ సరఫరా చేశామని, రేపటిలోగా నూరు శాతం విద్యుత్ పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఎపి ట్రాన్స్‌కోకు సంబంధించి 220కెవి సబ్ స్టేషన్‌లు 9, 400 కేవీ సబ్‌స్టేషన్‌లు 4, 132 కేవీ సబ్ స్టేషన్లకు సంబంధించిన 11 సమస్యలు తలెత్తాయని వాటి పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకున్నట్లు సీఎస్ తెలిపారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు అహర్నిశలు కృషి చేసిన డిస్కాముల సీఎండీలు పృథ్వీ తేజ్, ఎల్.శివశంకర్, పి.పుల్లా రెడ్డిలతో పాటు జెన్కో ఎండీ ఎస్.నాగలక్ష్మి, జెఎండీ సూర్యసాయి ప్రవీణ్ చంద్, వారి ఆధ్వర్యంలో పనిచేసిన సిబ్బందిని సిఎస్ ఈ సందర్భంగా అభినందించారు.

**గుంటూరు పగిడిపల్లి- మోటమర్రి విష్ణుపురం సెక్షన్ల మధ్య**

## విద్యుత్ ట్రాక్షన్ ఆధునీకరణ

సచివాలయం, అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: గుంటూరు పగిడిపల్లి- మోటమర్రి -విష్ణుపురం సెక్షన్ల మధ్య విద్యుత్ ట్రాక్షన్ వ్యవస్థను మెరుగు పరచడానికి చేసిన ప్రతిపాదనను ఆమోదించింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం దాదాపు రూ.188.31 కోట్లు. ప్రస్తుతం, 1న 25 కెవి సామర్థంతో విద్యుత్ ట్రాక్షన్ అందుబాటులో నున్న ఈ వ్యవస్థను 2న 25కెవి విద్యుత్ ట్రాక్షన్ వ్యవస్థగా పెంపు చేసే ప్రతిపాదనను ఇప్పుడు రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదించింది. విద్యుత్ ట్రాక్షన్ వ్యవస్థను పునరాభివృద్ధి చేయడంలో ప్రధానంగా సర్క్యూట్ బ్రేకర్ల మార్పు, స్విచ్చింగ్ స్టేషన్లు మరియు ప్రస్తుత వ్యవస్థలో అదనపు కండక్టర్లను వ్యవస్థాపించడం ఉంటాయి. కేంద్ర రైల్వే అశ్విని వైష్ణవ్ ఈ ప్రాజెక్టు మంజూరు సంధర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ విజయవాడ చాలా రద్దీగా ఉండే రైల్వే మార్గమనిపగిడిపల్లిగుంటూరు మరియు విష్ణుపురం మోటుమర్రి సెక్షన్ సికింద్రాబాద్ మరియు విజయవాడ మధ్య ప్రత్యామ్నాయ మార్గంగా పనిచేస్తుందని అన్నారు. ఈ మార్గంలో మరిన్ని రైళ్లను నడపడానికి, పగిడిపల్లిగుంటూరు మరియు విష్ణుపురం - మోటమర్రి సెక్షన్‌లో ఎలక్ట్రిక్ ట్రాక్షన్ సిస్టమ్‌ను 2న25 కెవి ట్రాక్షన్ సిస్టమ్‌ను మెరుగుపరచాలని రైల్వే నిర్ణయించింది.

ఈ సెక్షన్‌ను రాబోయే 3 సంవత్సరాలలో రూ.188 కోట్ల పెట్టుబడితో మెరుగుపరుస్తామని ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పరిధిలోకి వస్తుంది. పగిడిపల్లి గుంటూరు మరియు మోటమర్రి విష్ణుపురం మధ్య మొత్తం ప్రాంతం దాదాపు 337 రూట్ కిలోమీటర్లు మరియు సింగిల్ లైన్ విభాగం. పగిడిపల్లి గుంటూరు మధ్య ఉన్న ఈ విభాగం తెలంగాణ రాజధాని నగర ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధాని నగర ప్రాంతం మరియు దేశంలోని తూర్పు ప్రాంతాలతో అనుసంధానించే కీలకమైన ప్రాంతం. మోటమర్రివిష్ణుపురం మధ్య ఉన్న విభాగం సరుకు రవాణాకు, ముఖ్యంగా బొగ్గు రవాణాకు చాలా ముఖ్యమైనది. మిషన్ విద్యుదీకరణలో భాగంగా ఎలక్ట్రిఫికేషన్ పూర్తయింది మరియు ట్రాక్షన్‌లో మార్పు అవసరం లేకుండా ప్యాసింజర్ , సరుకు రవాణా రైళ్లు సజావుగా నడపడానికి సహాయపడింది. ఎలక్ట్రిక్ ట్రాక్షన్ సిస్టమ్ అధిక వోల్టేజ్‌తో విద్యుత్ సరఫరాను అందిస్తుంది తద్వారా అధిక వేగంతో మరియు ఎక్కువ సామర్థంతో రైళ్లను నడపడానికి సహాయపడుతుందని మంత్రి తెలిపారు. ఈ వ్యవస్థ ప్యాసింజర్ మరియు సరుకు రవాణా రైళ్లు రెండింటినీ మరింత సమర్థవంతంగా సజావుగా నడపడంలో సహాయపడుతుందని రైల్వే మంత్రి వెల్లడించారు.

# మహిళల వన్డే వరల్డ్ కప్‌లో భారత్ ఫైనల్ చేరేనా?

## వర్షం ఎఫెక్ట్: ఆసిస్‌తో నేటి సెమీస్ సందిగ్ధం!





**న్యూఢిల్లీ:** మహిళల వన్డే వరల్డ్ కప్-2025 ఫైనల్‌కు చేరుకునే విషయంలో టీమిండియా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. నేడు ఆస్ట్రేలియాతో సెమీఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉండగా, వర్షం కారణంగా అది జరగడంపై సందిగ్ధత నెలకొంది. మర్నాడు రిజర్వ్ డే రోజున కూడా వర్షం పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. మహిళల వన్డే ప్రపంచ కప్‌లో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య రెండవ సెమీఫైనల్ మ్యాచ్ ఈ నెల 30న జరుగుతుంది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగే ఈ మ్యాచ్ కోసం రెండు జట్లు మైదానంలో తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ఇంతలో, ఈ మ్యాచ్ గురించి వాతావరణ శాఖ కీలక సమాచారం అందించింది. వర్షం మ్యాచ్‌కు అంతరాయం కలిగించే అవకాశాలు ఉన్నట్లు సంకేతాలు ఇచ్చింది. కొంకణ్‌కు దక్షిణంగా ఉన్న అల్పపీడన ప్రాంతం కారణంగా ముంబైలో అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే 48-72 గంటల్లో ముంబైలో బలమైన గాలులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఇది భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరిగే రెండవ సెమీఫైనల్‌ను ప్రభావితం చేసే వీలుంది. ఈ నెల 30న మ్యాచ్ జరిగే సమయంలో నవీ ముంబైలో మధ్యాహ్నం వర్షం పడే అవకాశం 69 శాతం ఉంది. ఈ రోజు మొత్తం 3.8 మి.మీ. వర్షం పడే వీలుంది. అయితే సెమీఫైనల్స్, ఫైనల్స్ కోసం నిర్వహకులు రిజర్వ్ డేలు కేటాయించారు. కానీ, అక్టోబర్ 31న నవీ ముంబైలో కూడా వర్షం పడే అవకాశం ఉంది. దీని వలన మ్యాచ్‌రద్దు అయ్యే అవకాశం ఉంది. రిజర్వ్‌డే రోజున వర్షం కారణంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ జరగకపోతే, అది ఆస్ట్రేలియాకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుస్తుంది. ఎందుకంటే, ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు వారు ఒక్క మ్యాచ్‌కూడా ఓడిపోలేదు. వర్షంకారణంగా మ్యాచ్‌రద్దు అయితే, పాయింట్ల పట్టిక ఆధారంగా ఫైనల్ నిర్ణయించబడుతుంది. అంటే, అత్యధిక పాయింట్లు సాధించిన జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. ఈ విధంగా, ఆస్ట్రేలియా 13 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉండగా, భారతదేశం 6 పాయింట్లతో నాల్గవ స్థానంలో ఉంది. ఈ సందర్భంలో, ఆస్ట్రేలియా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో సెమీఫైనల్ జరిగే రోజున వర్షం రాకుండా ఉండాలని క్రికెట్ అభిమానులు కోరుకుంటున్నారు.

# ఆసియా యూత్ గేమ్స్‌లో ఫైనల్స్‌కు ఆరుగురు బాక్సర్లు

**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్-2025లో భారత యువ బాక్సర్లు సత్తా చాటారు. ఐదుగురు బాలికలు మరియు ఒక బాలుడు సహా ఆరుగురు బాక్సర్లు ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. అలాగే పురుషుల విభాగంలో అనంత్ దేశ్‌ముఖ్ బలమైన సెమీఫైనల్ పరుగు తర్వాత భారత్ ఒక కాంస్య పతకాన్ని కూడా నిర్ధారించింది. బహ్రెయిన్‌లోని మనామాలో జరిగిన బాలికల సెమీఫైనల్స్లో, ఖుషీ చంద్ (46 కిలోలు) మంగోలియాపై 5:0 తేడాతో విజయం సాధించి భారత ఆధిపత్య పరుగును ప్రారంభించింది. ఆ తర్వాత చంద్రిక భోరేషి పూజారి (54 కిలోలు) తన ప్రత్యర్థి కజకిస్తాన్‌పై 5:0 తేడాతో విజయం సాధించగా, హర్నూర్ కౌర్ (66 కిలోలు) అద్భుతమైన సంయమనం, ఎదురుదాడి ప్రదర్శించి చైనీస్ తైపీని (5:0) ఓడించగా, అన్షిక (+80 కిలోలు) మరో క్లీన్ స్వీప్‌లో చైనాను చిత్తు చేసింది. ఇక సెషన్ 2లో, అహానా (50 కిలోలు) ఉజ్బెకిస్తాన్ నుండి వచ్చిన కఠినమైన సవాలును అధిగమించి పట్టుదలను ప్రదర్శించి 3:2 తేడాతో గెలిచింది. అలాగే బాలుర విభాగంలో లాంచెన్‌బా సింగ్ మోయిబుంగ్‌ఖోంగ్‌బామ్ (50 కిలోలు) పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియాపై 5:0 ఏకగ్రీవ విజయంతో తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించి ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు.




అలాగే అనంత్ దేశ్‌ముఖ్ (66 కిలోలు) కజకిస్తాన్‌కు చెందిన బలమైన ప్రత్యర్థిపై పోరాడినా సెమీఫైనల్‌లో ఓడి కాంస్య పతకంతో సరిపెట్టుకోవలసి వచ్చింది. దీంతో ఆరుగురు ఫైనలిస్టులతో పాటు, ఒక కాంస్య పతకంతో భారత్ అత్యంత విజయవంతమైన యూత్ బాక్సింగ్ ప్రచారంలో ఒకటిగా నమోదు చేసింది.



ఆట

# కెనడియన్ మహిళల ఓపెన్
# అనాహత్ సంచలన విక్టరీ

**న్యూఢిల్లీ:** కెనడియన్ మహిళల ఓపెన్-2025లో భారత్‌కు చెందిన టీనేజ్ సంచలనం అనహాత్ సింగ్ సంచలన విజయం సాధించింది. 2025 కెనడియన్ ఉమెన్స్ ఓపెన్‌లో అనాహత్ సింగ్ ప్రపంచ నం.7 బెల్జియంకు చెందిన టిన్నె గిలిస్‌ను ఓడించి మరో భారీ విజయాన్ని నమోదు చేసింది. 17 ఏళ్ల ఆమె డిఫెండింగ్ ఛాంపియన్ మరియు మాజీ ప్రపంచ క్రీడల ఛాంపియన్ బెల్జియన్ సూపర్ స్టార్‌ను వరుస గేమ్‌లలో 12-10, 11-9, 11-9 తేడాతో ఓడించి తన తొలి పిఎస్ఎ సిల్వర్ సెమీఫైనల్‌కు చేరుకుంది. ఇది అనాహత్ కెరీర్‌లో అతిపెద్ద విజయమే కాకుండా మొదటిసారిగా, ఆమె ప్రపంచంలోనే టాప్10 ర్యాంక్‌లో ఉన్న క్రీడాకారిణిని ఓడించింది. 16వ రౌండ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన మెలిస్సా అల్వెస్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో టాప్ 20లో ఉన్న క్రీడాకారిణిపై 3-1 తేడాతో విజయం సాధించిన తర్వాత ఈ టోర్నమెంట్‌లో అనాహత్ సాధించిన రెండవ ప్రధాన విజయం ఇది. ఇప్పుడు సెమీఫైనల్‌లో, అనహాత్ ఇంగ్లాండ్‌కు చెందిన 4వ సీడ్ గినా కెన్నెడీతో తలపడనుంది, ఆమె కెనడియన్ నంబర్ 1 హోలీ నాటన్‌పై విజయం తర్వాత ఇంటి ఆశలను తుడిచిపెట్టుకుంది.

# పారిస్ మాస్టర్స్‌లో అల్కరాజ్ ఘోర ఓటమి



**న్యూఢిల్లీ:** పారిస్ మాస్టర్స్‌లో ప్రపంచ నంబర్ 1 కార్లోస్ అల్కరాజ్ ఓటమిపాలయ్యాడు. కామెరాన్ నోరీ చేతిలో ఘోర పరాజయం చెందాడు. బ్రిటన్‌కు చెందిన కామెరాన్ వరల్డ్ టాప్ సీడ్ కార్లోస్ అల్కరాజ్‌ను 4-6, 6-3, 6-4 తేడాతో ఓడించి మూడో రౌండ్‌కు చేరుకుని ఎటిపి మాస్టర్స్ 1000 స్థాయిలో స్పెయిన్ ఆటగాడు 17 మ్యాచ్‌ల విజయ పరంపరకు ముగింపు పలికాడు. టోక్యోలో సీజన్‌లో తన ఎనిమిదో టైటిల్‌ను గెలుచుకున్న తర్వాత, ఆరుసార్లు గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్ అయిన అల్కరాజ్ తన ఆటకు దూరంగా ఉన్నాడు. తదుపరి పారిస్ మాస్టర్స్‌లో కామెరాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 54 అనవసర తప్పిదాలు చేశాడు. మొదటి సెట్ గెలిచిన తర్వాత, అల్కరాజ్ జోరును కొనసాగించడంలో విఫలమయ్యాడు. అయితే నోరీ క్రమంగా ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నాడు. ప్రపంచ 31వ ర్యాంక్ ఆటగాడైన కామెరాన్ చివరి సెట్‌లోని ఏడవ గేమ్‌లో రెండు బ్రేక్ పాయింట్లను కాపాడుకున్నాడు మరియు రెండు గంటల 22 నిమిషాల తర్వాత మ్యాచ్‌ను కైవసం చేసుకోవడానికి సర్వ్‌ను పట్టుకున్నాడు. మార్చి తర్వాత ఫైనల్‌కు ముందు అల్కరాజ్ ఓటమి మొదటిసారి. మయామి ఓపెన్ వరకు సాగిన అతని ఆధిపత్యం మాస్టర్స్ 1000 టోర్నమెంట్‌తో నిలిపివేసాడు, ఈ సమయంలో అతను మోంటే కార్లో, రోమ్ మరియు సిన్సినాటి టైటిళ్లను గెలుచుకున్నాడు. ఈ వారం ఇటలీకి చెందిన జానిక్ సిన్నర్ పారిస్ టైటిల్‌ను కైవసం చేసుకుంటే అల్కరాజ్ సంవత్సరాంతపు ప్రపంచ నంబర్ వన్ స్థానాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది.

### వరుణుడి ఎఫెక్ట్
# ఆసీస్‌తో తొలి టి20 రద్దు
## భారత్ 9.4 ఓవర్ల 97 రన్స్ వద్ద బ్రేక్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా, భారత్ మధ్య జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తొలి మ్యాచ్ వర్షం కారణంగా అర్థంతరంగా రద్దు అయ్యింది. కాన్‌బెర్రాలోని మనుకా ఓవల్ వేదికగా బుధవారం జరిగిన తొలి టీ20 మ్యాచ్ వరుణుడు అడ్డుతగలడంతో, రెండు పవర్‌హౌస్ జట్ల మధ్య పోరు అర్థంతరంగా నిలిచిపోయింది. ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. భారత జట్టు ఇన్నింగ్స్ ప్రారంభమైన కాసేపటికే వర్షం అంతరాయం కలిగించింది. కొంత విరామం తర్వాత ఆటను ఒక్కో జట్టుకు 18 ఓవర్లకు కుదించారు. భారత ఓపెనర్ అభిషేక్ శర్మ (19 పరుగులు) త్వరగా ఔటైనా, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ అద్భుతమైన బ్యాటింగ్‌తో అలరించారు. వీరిద్దరూ దూకుడుగా ఆడుతూ ఆస్ట్రేలియా బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టారు. ముఖ్యంగా సూర్యకుమార్ యాదవ్ (24 బంతుల్లో 39 పరుగులు) తనదైన శైలిలో సిక్సర్లు, బౌండరీలతో అభిమానులను ఉర్రూతలూగించాడు. గిల్ (20 బంతుల్లో 37 పరుగులు) కూడా అతనికి చక్కటి సహకారం అందించాడు. భారత జట్టు 9.4 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 97 పరుగులు చేసిన తరుణంలో, వర్షం మళ్లీ ప్రారంభమైంది.




ఈసారి వర్షం తీవ్రత ఎక్కువగా ఉండడంతో, ఆట నిలిచిపోయింది. వర్షం తగ్గుముఖం పడుతుందని ఎదురుచూసినప్పటికీ తగ్గకపోవడం అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండవ టీ20 మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో ఈ నెల 31 న జరగనుంది.

# ఐపిఒకు సిద్ధమవుతున్న ఆకాశ ఎయిర్‌లైన్స్

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** దేశీయ విమానయాన సంస్థ ఆకాస ఎయిర్ వచ్చే ఐదేళ్లలో ఐపిఒకు రావాలనినిర్ణయించింది. వచ్చే ఏడాది రెండో అర్థసంవత్సరంనుంచి కూడా పైలట్లను నియమించుకునేందుకు కసరత్తులు ప్రారంభించినట్లు సంస్థ సిఇఒ వెల్లడించారు. నష్టాల్లో నడుస్తున్న ఆకాశ భారత్‌లో మూడో అతిపెద్ద ఎయిర్‌లైన్‌గా నిలుస్తోంది. బోయింగ్‌నుంచి విమానాల డెలివరీలో ఉన్న జాప్యం కారణంగా పైలట్లకు సరిపడా విధుల్లేవు.
అంతేకాకుండా వారానికి ఏడురోజులప నిపై వర్క్‌ఫోర్స్ సమ్మెకూడా సంస్థకు కొంత సమస్యలు తెచ్చిపెట్టింది. బోయింగ్ జాప్యాలే తమకు ప్రధాన సమస్యగా ఉన్నట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్‌లు చెపుతున్నారు. వచ్చే 60 రోజుల్లో పైలట్లు నూరుశాతం పనిగంటలు నిర్వర్తిస్తారని, వారంతా కాక్‌పిట్‌లోకి రాగలరని ఆకాశ సిఇఒ వినయ్‌దూబే వెల్లడించారు. ఐపిఒకు ముందు మూలధన సేకరణ అవసరం లేదని ఇప్పటికే రహస్యమార్గంలో నిధులు కొంతమేర సేకరించినట్లు సిఇఒ వివరించారు. మాకు 30 విమానాలు రావాల్సి ఉందని చెప్పిన సిఇఒ ఈ ఏడాది ఆకాశ ఎన్ని విమానాలు రాబడుతుందన్నది మాత్రం చెప్పలేదు. 2026 అక్టోబరునాటికి ఆకాశకు మొత్తం 54 విమానాలు ఉంటాయని తెలుస్తోంది. 2027 మార్చి నాటికి అయితే మొత్తం 72 విమానాలు తమ సంస్థపేరిట ఉంటాయన్న ధీమాతో ఉంది.




## వాణిజ్యం

# ఈక్విటీ సూచీలకు ఎనర్జీ, మెటల్ స్టాక్స్ మద్దతు
## లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, అక్టోబరు 29:** స్టాక్ మార్కెట్లు మరోసారి లాభాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్‌దోరణులు, ఇన్వెస్టర్ సెంటిమెంట్లు బలపడటంతో కొనుగోళ్లుపెరిగాయి. అంతేకాకుండా అమెరికా ఫెడ్‌రిజర్వు నిర్ణయాలపైనా ఇన్వెస్టర్లు ఆసక్తిచూపించారు. వీటితోపాటుగానే అమెరికా చైనా వాణిజ్య ఒప్పందం వంటివి కీలకం అయ్యాయి. నిఫ్టీ 26,050 స్థాయిని దాటింది. ఇంధనం, మెటల్‌స్టాక్స్ లాభాలకు మద్దతిచ్చాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 368.97 పాయింట్లుపెరిగి 84,997.13 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సూచీ 117.70 పాయింట్లుపెరిగి 26,053.90 పాయింట్లవద్ద నిలిచింది. ఆదాని పోర్ట్స్ అండ్ సెజ్ 2.78శాతం, ఆదాని



ఎ ంటర్‌ప్రైజెస్ 1.65శాతం, రిలయన్స్ 1.14శాతం పెరిగి సూచీలకు మద్దతుగా నిలిచాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 0.68శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.56శాతం పెరిగింది. బిఎస్ఇలో 2446 స్టాక్స్ పెరిగితే 1727 స్టాక్స్ దిగజారాయి. 162 కంపెనీలు యధాతథంగా నిలిచాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతో రూపాయి మారకం విలువలు 88.29గా నడిచింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు 1.55శాతంపెరిగి 1,21,530కి చేరాయి. అలాగే అమెరికా పదేళ్ల బాండ్లు 0.18శాతంపెరిగి 3.990గా నిలిచాయి. కమోడిటీ మార్కెట్లపరంగా బ్రెంట్ ముడిచమురు డిసెంబరు కాంనరటాక్టుల్లో 11 సెంట్లు లాభపడి 17శాతంపెరిగి బ్యారెల్‌కు 63.94 డాలర్లుగా నడిచింది. వరుణ్ బేవరేజెస్ 9.31శాతం పెరిగితే టాటాక్యాపిటల్ 1.37 శాతం క్షీణించింది. శ్రీసిమెంట్ 2.16శాతం, ఆదాని గ్రీన్ ఎనర్జీ 10.80 శాతం, ఆదాని టోటల్ గ్యాస్ 2.15శాతం, గో డిజిటల్‌జనరల్ ఇన్సూరెన్స్ 1.23శాతం, మహీంద్ర ఫైనాన్షియల్ సర్వీసెస్ 6.07శాతం పెరిగాయి. ఫిషర్ మెడికల్ వెంచర్స్ 7.24శాతం దూసుకువెళ్లింది. డిసిఎం శ్రీరామ్ కూడా 2.17శాతం, పిఎన్‌జిఎస్ గార్గి ఫ్యాషన్ జ్యూవలరీ 20శాతం ఒక్కసారిగాపెరిగాయి. ఐపిఒలపరంగా ఓర్క్లా ఇండియా 1,24,14,260 షేర్లకు బిడ్లు సాధించింది. ఆఫర్‌లో 1,59,99,104 షేర్లను ప్రకటించింది. ఇష్యూలో 0.78రెట్లు కొనుగోళ్లు జరిగాయి.

# డిజిటల్ చెల్లింపుల్లో 'యుపిఐ' రికార్డు




**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** భారత డిజిటల్ చెల్లింపుల రంగంలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్‌యూపీఐ తన రికార్డులు సృష్టిస్తోంది. 2025 మొదటి అర్ధభాగంలో యూపీఐ లావాదేవీల సంఖ్య గతేడాదితో పోలిస్తే 35 శాతం పెరిగి 106.36 బిలియన్లకు చేరింది. ఈ లావాదేవీల మొత్తం విలువ రూ. 143.34 లక్షల కోట్లుగా నమోదైంది.
దేశంలో డిజిటల్ చెల్లింపులు ప్రజల దైనందిన జీవితంలో ఎంతగా భాగమయ్యాయో ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ వివరాలను వరల్డ్‌లైన్ సంస్థ తన ఇండియా డిజిటల్ పేమెంట్స్ రిపోర్ట్ (బీ1 2025)ఖిలో బుధవారం వెల్లడించింది. యూపీఐ ద్వారా జరిగే సగటు లావాదేవీ విలువ తగ్గడం గమనార్హం.
2024 ప్రథమార్థంలో సగటున రూ. 1,478గా ఉన్న లావాదేవీ విలువ, 2025 ఇదే కాలంలో రూ. 1,348కి తగ్గింది. టీ కొట్టు, కిరాణా దుకాణం నుంచి ఆన్‌లైన్ షాపింగ్ వరకు చిన్న చిన్న, రోజువారీ కొనుగోళ్లకు ప్రజలు యూపీఐని ఎక్కువగా ఉపయోగిస్తున్నారని ఇది సూచిస్తోంది. ముఖ్యంగా వ్యక్తి నుంచి వ్యాపారికి (పి2బి) చేసే లావాదేవీలు 37 శాతం వృద్ధితో 67.01 బిలియన్లకు చేరాయి. దేశంలోని చిన్న, సూక్ష్మ వ్యాపారాలు డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా మారాయని నివేదిక తెలిపింది. ప్రభుత్వ ప్రోత్సాహకాలతో భారత్‌లో ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద మర్చంట్ నెట్‌వర్క్ ఏర్పడింది. ఈ వృద్ధికి అనుగుణంగా చెల్లింపుల మౌలిక సదుపాయాలు కూడా భారీగా పెరిగాయి. దేశంలో క్యూఆర్ కోడ్‌ల సంఖ్య 2024 జనవరితో పోలిస్తే 111 శాతం పెరిగి 2025 జూన్ నాటికి 678 మిలియన్లకు చేరింది.
అలాగే, పాయింట్‌ఆఫ్‌సేల్ (పీఓఎస్) టెర్మినళ్ల సంఖ్య 29 శాతం వృద్ధితో 11.2 మిలియన్లకు చేరుకుంది. మరోవైపు క్రెడిట్ కార్డుల వాడకం ప్రీమియం ఖర్చులకు సాధనంగా మారుతోంది. యాక్టివ్ క్రెడిట్ కార్డుల సంఖ్య 23 శాతం పెరిగింది.
అయితే, చిన్న చెల్లింపులు యూపీఐ వైపు మళ్లడంతో పీఓఎస్ వద్ద డెబిట్ కార్డుల వాడకం దాదాపు 8 శాతం తగ్గింది. మొత్తం మీద మొబైల్ చెల్లింపులు 30 శాతం వృద్ధితో 98.9 బిలియన్ల లావాదేవీలను నమోదు చేశాయి. వీటి విలువ రూ. 209.7 ట్రిలియన్లుగా ఉంది.

# విదేశీ పసిడినిల్వలను భారత్‌కు తరలిస్తున్న ఆర్బీఐ




**ముంబయి, అక్టోబరు 29:** భారత రిజర్వ్ బ్యాంక్ తన బంగారు నిల్వలను భారీగా స్వదేశానికి తరలిస్తోంది. విదేశీ ఖజానాల్లో దాచిన పసిడిని తిరిగి భారత్‌కు తీసుకు రావడంపై దృష్టి సారించింది. అంతర్జాతీయంగా పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇతర దేశాలు విధిస్తున్న ఆర్థిక ఆంక్షల నుంచి తమ ఆస్తులను కాపాడుకునేందుకే ఆర్‌బీఐ ఈ వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. అధికారిక గణాంకాల ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లోనే ఆర్‌బీఐ సుమారు 64 టన్నుల బంగారాన్ని భారత్‌కు తరలించింది. సెప్టెంబర్ చివరి నాటికి భారత్ వద్ద మొత్తం 880.8 టన్నుల బంగారం నిల్వలు ఉండగా, అందులో 575.8 టన్నులు ఇప్పుడు దేశీయ ఖజానాల్లోనే భద్రంగా ఉన్నాయి. మిగిలిన 290.3 టన్నుల పసిడిని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ వద్ద ఉంచారు. మరో 14 టన్నులు గోల్డ్ డిపాజిట్ స్కీమ్‌లలో ఉన్నాయి. రష్యాఉక్రెయిన్ యుద్ధం, ఆఫ్ఘనిస్థాన్‌ను తాలిబన్లు స్వాధీనం చేసుకున్న తర్వాత జీ7 దేశాలు ఆయా దేశాల విదేశీ మారక నిల్వలను స్తంభింపజసిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల తర్వాత 2023 మార్చి నుంచి ఆర్‌బీఐ విదేశాల నుంచి ఏకంగా 274 టన్నుల బంగారాన్ని స్వదేశానికి తీసుకొచ్చింది. విదేశాల్లోని ఆస్తుల భద్రతపై ఆందోళనల కారణంగానే ఆర్‌బీఐ ఈ చర్యలు చేపట్టింది. బుధవారం భారత మార్కెట్లలో బంగారం ధరలు పెరిగాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై నిర్ణయం వెలువరించనున్న నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లలో పసిడి ధరలు పెరగడం దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో 10 గ్రాముల బంగారం ధర ఫ్లాట్‌గా రూ.1,19,647 వద్ద ప్రారంభమై, ఆ తర్వాత 0.34 శాతం (రూ.401) పెరిగి రూ.1,20,047 వద్ద ట్రేడ్ అయింది. వెండి ధర కూడా కిలోకు 0.69 శాతం (రూ.989) పెరిగి రూ.1,45,331కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సుపై 0.2 శాతం పెరిగి 3,957.42 డాలర్ల వద్ద ఉంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు బంగారం ధరలు దాదాపు 52 శాతం పెరిగాయి. అక్టోబర్ 20న ఔన్సుకు 4,381.21 డాలర్ల ఆల్‌టైమ్ గరిష్ఠాన్ని తాకింది. ప్రపంచవ్యాప్త అనిశ్చితి, వడ్డీ రేట్ల కోతపై అంచనాలు, ఆర్‌బీఐ వంటి కేంద్ర బ్యాంకులు కొనుగోళ్లు కొనసాగించడమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి.

# రూ.1500 కోట్ల ఐపిఒకు బోట్ సిద్ధం!

**ముంబయి, అక్టోబరు 29:** దేశీయ ఎలక్ట్రానిక్స్ కంపెనీ బోట్ రూ.1500 కోట్ల పబ్లిక్ ఆఫరింగ్‌కు సెబీ ఆమోదం సాధించింది. ఐపిఒ తాజా ఇష్యూగారూ.500 కోట్లు సమీకరించేందుకు నిర్ణయించింది. అలాగే ఆఫర్ ఫర్‌సేల్ ద్వారా రూ.1000 కోట్లు ప్రస్తుత ఇన్వెస్టర్లనుంచి సమీకరించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఒఎఫ్ఎస్ విభాగంలో సమీర్ అశోక్ మెహతా రూ.75 కోట్లవిలువైన షేర్లను విక్రయిస్తారు.



అలాగే అమన్ గుప్తా రూ.225 కోట్లు, సౌత్‌లేక్ ఇన్వెస్ట్‌మెంట్ రూ.500 కోట్లు షేర్లను విక్రయిస్తుండగా రూ.150 కోట్లు ఫైర్‌సైడ్ వెంచర్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఫండ్-1, మరో 50 కోట్లు క్వాల్‌కామ్ వెంచర్స్ ఐపిఒలో విక్రయించనున్నాయి. 2013లో గురుగ్రామ్‌లో స్థాపించిన బోట్ ఆడియోగేర్లు, స్మార్ట్ వేరబుల్స్, వ్యక్తిగత గ్రూమింగ్ ఉత్పత్తులతోపాటు మొబైల్ యాక్సెసరీస్‌ను కూడా తయారీ విక్రయాలుచేపట్టింది. గతంలో రూ.2వేల కోట్ల ఐపిఒకు దరఖాస్తుఉచేసింది. ఇందులో 900 కోట్లు తాజా ఇష్యూగాను, ఒఎఫ్ఎస్ 1100 కోట్లుగాను ప్రకటించింది. అయితే బోట్ 2025లో లాభదాయకత సంస్థగా మారింది. నష్టాలను తగ్గించుకుంటూ వస్తోంది. రూ.60 కోట్లనుంచి తగ్గూత వస్తోంది. రాబడులు 3098 కోట్లకు పెరిగాయి. ఆడియోవిభాగంలోనే అమ్మకాలు పెరగడంతో విపరీతమైన రాబడులు సాధించగలిగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps